జి.వి.రెడ్డి అండ్ కో (రిజి)
H.O. గోపాలపురం.. తూ.గో. జిల్లా.
బొంది వగైరా దీర్ఘకాలవ్యాధులకు ★ ప్రత్యేక చికిత్స ★
250 శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును
కేటలాగు - సలహాలకు నేడే వ్రాయండి
బ్రాంచ్: మెయిన్ రోడ్. హనుమకొండ.

ఆంధ్రపత్రిక

Reg. No. M 5745
FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO
సంపుటం 50 : సంచిక 177

కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ.

ఆదివారం 29-9-1963 ★★★ THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS 10 పుటలు 13 నయాపైసలు

పెన్నానదిలో కడపవద్ద పెద్ద పడవ ప్రమాదం: 13 మంది మునక

నది మధ్యలో వున్న టెలిగ్రాఫ్ స్తంభానికి కొట్టుకొని బోటు బోల్తా

హైదరాబాదు, సెప్టెంబరు 28:

45 మంది మనుష్యులను ఎక్కించుకొని కడప సమీపంలో పెన్నానదిని దాటుతున్న ఒక పడవ తల్లక్రిందులు కావడంవల్ల అందులోని ప్రయాణికులలో 13 మంది నదీగర్భంలో గల్లంతైనట్లు ఇక్కడకు నేడు అందిన అధికార వర్తమానాన్నిబట్టి తెలియవస్తున్నది.

ఈ ప్రమాదం నిన్న జరిగింది. భాకరాపేటకు ఈ పడవ పోతూవుండగా, ప్రవాహవేగంలో సుడి తిరిగి నది మధ్యలో వున్న ఒక టెలిగ్రాఫ్ స్తంభానికి గ్రుద్దుకుంది. అందులోని ప్రయాణికులందరు భయభ్రాంతులై పడవలో ఒకవైపుకు ఒక్కుమ్మడిగా పరుగుపెట్టుకు వచ్చారు. దానితో అది తల్లక్రిందులైంది.

పడవలో ప్రయాణం చేస్తున్నవారిలో 20 మంది—అంతా మగవారు—ఈదుకుని ఒడ్డు చేరుకున్నారు. 12 మంది స్త్రీలు, పిల్లలు, ఇరులు నదిమధ్యలో ఆ టెలిగ్రాఫ్ స్తంభాన్ని పట్టుకొని ప్రాణాలు రక్షించుకున్నారు. ఆ తర్వాత గ్రామస్థులువచ్చి వారిని అక్కడినుంచి రక్షించి ఒడ్డు చేరారు.

తక్కిన 13 మంది సంతి ఏమైందీ తేలలేదు. వారు నదీ గర్భంలో మునిగిపోయి వుండవచ్చునని ఇక్కడకు అందిన అధికార నివేదికవల్ల తెలుస్తున్నది.

శ్రీ చవాన్ హర్షం

హైదరాబాద్, సెప్టెంబరు 28 : మహారాష్ట్రులు. ఆంధ్రులు చాలా విధాలుగా ఏకస్వభావులనీ, ఉభయ రాష్ట్రాలవారు కృష్ణా—గోదావరి నీళ్లు త్రాగుతున్నారని కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ఇక్కడ చెప్పారు.

రాజీనామాకు బ్రహ్మయ్య సంసిద్ధత

అయితే ముఖ్యమంత్రి చెప్పినవ్యక్తి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కావాలని పరతు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్ సెప్టెంబర్ 28 :

తమ ఉనికికనుక రాజీకి ప్రతిబంధకము అయితే తాము అధ్యక్షుపదవినుంచి తప్పుకోవడానికి సదా సిద్ధముగా వున్నామనీ, తాము తప్పుకోవలసివచ్చే పక్షములో ముఖ్యమంత్రికి నచ్చిన మరొక వ్యక్తిని అధ్యక్షులుగా పెట్టుకోవడానికి ప్రత్యర్థివర్గమువారు సిద్ధపడాలనీ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య మొన్న ప్రత్యర్థివర్గ నాయకులతో చేసిన సమాలోచనల్లో సవాలు చేశారని తెలుస్తోంది.

వ్యక్తిగతముగా బ్రహ్మయ్యగారిపై తల్లకెట్టి పారుపులేవని, వారు అధ్యక్షపదవిని ఏడాదిపైగానే నిర్వహించారు గనుక ఇక మంత్రిపదవి నలంకరించాలనీ, యువకులైన మరొకరికి గట్టిగా పనిచేయడానికి కలలు లేకుండా కలసిమెలసి పనిచేయడానికి ప్రత్యర్థి వర్గానికి అది యివ్వాలని తమకోరిక అనీ ప్రత్యర్థి వర్గనాయకులు చెప్పారట.

అనుభవములో, వయస్సులో, త్యాగములో అధ్యక్షపదవిని నిర్వహించడానికి శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యనుమించి తమకింకొకరు ప్రస్తుతము కనిపించడములేదని, ఉంటే ఎవరినైనా చెప్పమని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారనీ, లేదు గనుకనే శ్రీ బ్రహ్మయ్య ఈ పదవి నిర్వహణకు అన్నివిధాల ఉత్తమోత్తములని తమ భావన అని ముఖ్యమంత్రి, శ్రీ చవాన్‌కుకూడా చెప్పారని అధికార వర్గనాయకులొకరు చెప్పారు.

ఉపాధ్యక్షపదవి, కార్యదర్శిపదవి చెరిసగము తీసుకొని మిగతాస్థానాల్లో వివర్గమువారైనా అనుభవజ్ఞులు, త్యాగశీలురనే తీసుకోవాలనీ, అదే రాజీకి ప్రాతిపదికఅనీ తాము ప్రతిపాదించామనీ, అందుకు ప్రత్యర్థివర్గము అంగీకరించక ప్రతిబంధకాలు కల్పిస్తోందని ముఖ్యమంత్రి శ్రీ నంజీవరెడ్డి శ్రీ చవాన్‌కు ఎరుక పరచినట్లు అధికారవర్గాలవారు చెబుతున్నారు.

శ్రీ చవాన్‌తో సమాలోచనలు ముగిశాక ఉభయ వర్గాల నాయకులు ప్రస్తుత పరిస్థితిని గూర్చి సమాలోచనలు చేసుకుంటున్నారు. శ్రీ చవాన్‌తో సమాలోచనలు ముగిశాక ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి బసలో పి. సి. సి. అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, విద్యాశిక్షణమంత్రి డా. మర్రిచెన్నారెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సమాలోచనలు చేసుకున్నారు. ఈ ఉదయము ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య ముఖ్యమంత్రిని శ్రీ చవాన్‌ను పానగంపాక వారితోకూడావెళ్లి కొంత ముచ్చటించారు.

ప్రత్యర్థివర్గమువారు ఇవ్వాళశ్రీచవాన్‌ను సాగనంపాక మాజీమంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ ఇంట్లో సమావేశమైనారు. శ్రీ వి. బి. రాజు అధ్యక్షతనహించారు. శ్రీ చవాన్ ఆగమనము, వారికి ఉభయవర్గాలు చేసిన విన్నపములు, సమీక్షించి లయన అధిష్ఠానవర్గానికి సమర్పించే నివేదికపై భవిష్యత్ కర్తవ్యము నిర్ణయము కాగలదని అభిప్రాయాన్ని వ్యక్తము చేశారు.

ఇప్పుడు ఉభయవర్గాలు ప్రదర్శిస్తున్న బింకములో అడ్‌హాక్ కమిటీ నియామకపు ఉభయులకు గౌరవప్రదమైన పరిష్కార మార్గమని, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో ముఖ్యా తగాదాలకు, బూటకపు సభ్యత్వాలకు యిదే విరుగుడు అనీ కొందరు కాంగ్రెసు కార్యకర్తలు గట్టిగా వాదించినట్లు తెలుస్తోంది.

బ్రహ్మయ్య

హైదరాబాద్, సెప్టెంబరు 28: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఇవాళ ఘంటసాల ప్రయాణాన్ని విరమించుకున్నారు.



ఆంధ్రలో కాంగ్రెస్ పటిష్టం కావాలంటే అడ్‌హాక్ సంఘాన్ని వెయ్యాలి

చవాన్‌కు ప్రత్యర్థివర్గ కార్యకర్తల విన్నపం: వారికి నిజంగా బలంలేదని అధికారవర్గంవాదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 28 :

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుపదవిని ఇవ్వడానికిగాని, స్వేచ్ఛాపూరితమైన వాతావరణములో ఎన్నికలు జరపడానికిగాని అధికారవర్గము సిద్ధముగా లేదు గనుక ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసును పటిష్టంచేయడానికి అడ్‌హాక్ సంఘస్థానానికే గట్టిగా తీర్మానమని ప్రత్యర్థివర్గ కాంగ్రెస్ కార్యకర్తలు దాదాపు 50 మంది కేంద్రమంత్రి శ్రీ వై. బి. చవాన్‌నుచూసి విన్నవించారని తెలుస్తోంది.

అడ్‌హాక్ సంఘాన్ని ఏర్పరచి, సభ్యత్వాన్ని సంస్కరించి నిష్పాక్షికమైన పద్ధతిన ఎన్నికలు జరిపించవచ్చునని అఖిలభారతకాంగ్రెస్ నియమించిన ఎన్నికోద్యోగి శ్రీ తులసీదాస్ జాదవ్‌తో ఎట్టి విషమముగాను అధికారవర్గం సహకరించే ధోరణిలో లేదు గనుక అడ్‌హాక్ కమిటీని వేయమని కోరారు.

శ్రీ చవన్‌ను కలుసుకున్నవారిలో ఈ క్రిందివారు వున్నారు: శ్రీయుతులు నిర్మి వెంకటసుబ్బయ్య, టి. బి. తిమ్మయ్యచెట్టి, మాదాని నాగప్ప, సత్యనారాయణ, ఎల్లూరు సుబ్బారావు, చిట్టా వెంకటస్వామి, గొట్టిపాటి సుబ్బారాయుడు, నాగిరెడ్డి సుబ్బారెడ్డి, జి. సి. కొండయ్య, వెనిగళ్ళ సత్యనారాయణ, నన్నపనేని వెంకటరావు, కాకాని వెంకటరత్నం, మండలి కృష్ణారావు, బ్రహ్మానందరావు, చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద మూర్తిరాజు, పరకాల శేషావతారం, రుద్రరాజు రామలింగరాజు, తుమ్మలపల్లి వీరభద్రరావు, పింగళి తిరుమలరావు, డాక్టరు టి.ఎస్ యస్. మూర్తి, ఆరేళ్ళ బుచ్చయ్య, కాంతమర్లి వెంకటరామారావు, కె. జనార్దనరెడ్డి, కె. రంగదాసు, రామచంద్రయ్య, ప్రతాపరెడ్డి, శేషప్రసాద్ మిశ్రా, శ్యామారావు, బి.లింగయ్య, కె. రాజమల్లు ప్రభృతులు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత ముఖ్యమంత్రితో వున్నవారిలో విశాలాంధ్ర ఏర్పడిన తరువాతనుండి మంత్రులలో ఒక్క బ్రహ్మానందరెడ్డి తప్ప మరెవరునేరని, వారితో కలిసి మెలిసి పనిచేసినవారందరిని లయన దూరము చేసుకున్నారని, రాష్ట్రమంతటా గాయపరిచిందని ఆరోపణగానీ, సంస్థ ఆరాధనగానీ, కాంగ్రెసును బలపరచడానికి తాము సంస్థలోపుండి పనిచేస్తామంటున్నామునాని ఏకవర్గ మంత్రివర్గమునాయనుగా అందులో స్థానాలు అర్థించడములేదని, కామరాజ ప్రణాళికలను నిర్దేశించే వాతావరణపరిస్థితిలోనే కలసిరాలేదని ప్రత్యర్థివర్గనాయకుడు శ్రీ చవాన్‌కు విన్నవించారు.

ఆంధ్రప్రదేశ్ నిర్మాణాభివృద్ధి కార్యక్రమాలలో తమ ముఖాలు చేరలేదనీ, ఎక్కడో ఉన్నవారు ఆలోచించి ఏదో ఒకటి చేయాలనీ ఆలోచించినవారనీ ఏదో విధముగా నొప్పించే పాత్రధారులుచేయాలని చూస్తున్నారనీ, లభికారవర్గ బెదిరింపులకు, సామదాన భేద దండోపాయాలకు దాసులుగాక కాంగ్రెసు సిద్ధాంతాలకోసము, శ్రేయస్సుకోసం నిలబడగలవారి సంఖ్య తక్కువగా వుంటోందని తెలపబడింది.

మీకు బలము ఇస్తామంటున్నా అధ్యక్షపదవి ఇవ్వడానికిగాని, స్వేచ్ఛగా ఎన్నికల్లో పాల్గొనడము అంతేగాని ముఖ్యమంత్రిగాని, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగాని, అధికారవర్గముగాని సిద్ధముగా వున్నట్లులేదు. అందువల్ల అడ్‌హాక్ సంఘస్థానానికే కాంగ్రెసు మరమ్మతుకు ఆంధ్రప్రదేశ్‌లోతగిన చికిత్సకాగలదనిప్రత్యర్థివర్గమువారు సూచించారని తెలుస్తున్నది.

అధికారవర్గం వాదన

సహేతుకమైన రాజీప్రతిపాదనలకుగాని, నిష్పాక్షికమైన వాతావరణములో ఎన్నికల నెదుర్కొనడానికిగాని ప్రత్యర్థివర్గము సిద్ధంగా లేదని పదేపదే రుజువు అయిందని అధిష్ఠానవర్గము ప్రతిపాదించే గౌరవప్రదమైన రాజీకి తాము ఎప్పుడూ సిద్ధమేనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య శ్రీ చవాన్‌ను విడివిడిగా కలుసుకొని మాట్లాడినప్పుడు తెలియజేశారని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తోంది.

ప్రత్యర్థివర్గమువారిది పట్టగోంతప్పబములేదని, అది సమయం వచ్చినప్పుడల్లా తాము రుజువుచేశామని, అధ్యక్షపదవినే మాకు ఇమ్మనడం అల్లా అయితేనే రాజీ అనడము సమంజసమైన మనస్తత్వ అనిపించుకోదని అధికారవర్గము తరపున రక్షణమంత్రికి తెలియబడినది. శ్రీ తులసీదాసుజాదవ్ ఎన్నికోద్యోగిగా వచ్చినప్పటినుంచీ ప్రత్యర్థివర్గము చెప్పుచేతల్లోనే వుంటూ వారికి ఇష్టమైన వారినే సమాయ ఎన్నికోద్యోగులుగా చేస్తూ పాక్షికముగా వ్యవహరిస్తూ వచ్చారని, లయనను తొలగించడానికి తమకు బలమున్నా అధిష్ఠానవర్గమువారు అడ్డుపడి ఎన్నికలు జరుగకుండా జాదవ్‌ను కాపాడారని శ్రీ జాదవ్ ఎన్నికోద్యోగిగా వున్నంతవరకు నిష్పాక్షికమైన ఎన్నికలు జరుగలయని తాము నమ్మడములేదని అధికారవర్గ ప్రతినిధులు తెలిపారట.

శ్రీ బ్రహ్మయ్య, శ్రీ సంజీవరెడ్డి నిన్న, మొన్న చవన్‌తో మాట్లాడారు. శ్రీ బ్రహ్మయ్యలోబాటు మంత్రి డాక్టరు చెన్నారెడ్డి గూడా వున్నారు. ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ చవన్‌ను విడివిడిగా కలుసుకున్నారు. మొన్న విందుకు ముఖ్యమంత్రి మాజీమంత్రులను గూడా పిలిచారు. నిన్నవిందుకు ఒక్క డాక్టరు మర్రి చెన్నారెడ్డిగారినే పిలిచినట్లు తెలుస్తోంది. అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుల అందచూపునాని ప్రత్యర్థివర్గము ఇక్కడ పట్టి పాడాడి చేస్తోంది తప్ప నిజంగా బలంలేదని సమయం వచ్చినప్పుడు అది రుజువు అగాగలదని అధికారవర్గములు చెప్పారుట.

ముఖ్యమంత్రి, మంత్రులు తమకుగల అధికారముతో సంస్థపై పెత్తనము సాధించాడానికి కొత్తవారిని రాకుండా అధికారాన్ని వినియోగిస్తున్నారని, తమకు గిట్టనివారిని ముఖ్యమంత్రి అణచివేయ కుట్రలు కట్టుకున్నారని తమకు రక్షణమంత్రి పదవి రాలేదని కాంగ్రెసు అధిష్ఠానవర్గముపై వేశాసనవర్గంలోనే శ్రీ చవన్‌కు ఒక మాజీమంత్రి విన్నవించారని శ్రీ చవన్‌కు ఒక మాజీమంత్రి విన్నవించగా ముఖ్యమంత్రిపై ఆరోపణచేశారట.

ఈ తగాదాలు ఏదైనా సిద్ధాంతాలపై వుండివుంటే తాము సంతోషించేవారమని, సిద్ధాంతాలపై తగాదాలున్నట్లులేదని రక్షణ మంత్రి కొందరితో అన్నట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షపదవి అధిష్ఠించిన రెండోతరము నాయకులలో పెద్దవారుగా పేరుపొందారని: రాష్ట్రంలోవున్న ప్రత్యర్థివర్గంలో పరుచుబాటుచేసుకోవడము ఆయన అలవరుకుంటే కష్టముగా దక్కదని శ్రీ చవన్ మరికొందరితో అన్నట్లు తెలుస్తోంది.

తాము కేవలం ఆంధ్ర తగాదాలను విన డానికే వచ్చినట్లు పత్రికలు వ్రాసినవని, రక్షణవర్గాల తరఫునుంచి ఆవలోకించిన పమ రాజ్య వ్యవహారముగూడా చూడాలని వచ్చామని నిన్న మహారాష్ట్రీయులతో మహారాష్ట్రీయుల సందర్భమున మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తెలిపించిన మహారాష్ట్రీయుల ఆదుర్కరణ వుల్లాసములో రక్షణ మంత్రి శ్రీ చవన్ చెప్పారు.

దాదాపు పాతికమంది కాంగ్రెసువాదులు రక్షణమంత్రి ఒక విజ్ఞప్తిని సమర్పించారు "పార్టీలోని అభ్యుదయ శక్తులను అణచివేయ దానికి అధికారవర్గము పూనుకున్నట్లు" అందులో అధికారవర్గముపై ఆరోపించారు.

అల్పసంఖ్యాకుల అభిప్రాయానికి పార్టీలో ఎన్నడూ ఆదరములేదని కూడా విజ్ఞప్తిలో తెలియజేశారు.

మేయరు ఎన్నికలు గూర్చి ప్రస్తావించి పారిజన అభ్యర్థి అర్హతలు విన్నరించబడినట్లు, ఉన్నతపదవులలో వున్నవారు సంఘ విద్రోహశక్తులలో కలుస్తున్నందున శాంతి భద్రతలు క్షీణిస్తున్నట్లు, మేయరు ఎన్నికను రద్దు చేయించి మరల ఎన్నిక జరిపించాలని కోరారు.

హైదరాబాద్ నగరకాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ కేశవప్రసాద్ మిశ్రా యాయుక్తముగా వెళ్లిన రాయదారవర్గంలో శ్రీయుతులు ఎర్రం రంగనాయకులు యం. వెంకటేశ్, కె ఎస్. నారాయణ, కె. వి. సుందరనాథ్ యం. ఆర్. శ్యామారావు, బాబూరావు వున్నారు.

అల్లూరి స్థానే పరిషత్‌కు ఎన్నిక

హైదరాబాద్, సెప్టెంబర్ 28 : కీర్తిశేషులు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు స్థానే శాసనపరిషత్‌కు శాసనసభ్యులు సమాజకవర్గమునుంచి సభ్యుని ఎన్నుకొనడానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం అక్టోబర్ 6 వ గాంధీభవన్‌లో సమావేశమవుతుంది.

శ్రీ చవాన్‌కు వీడ్కోలు

హైదరాబాద్, సెప్టెంబర్ 28: కేంద్ర రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ ఇవ్వాళ ఉదయము 8-30 గంటలకు బేగంపేట విమానాశ్రయంనుంచి రక్షణశాఖ విమానములో బయలుదేరి వెళ్లినప్పుడు వారికి ఘనమైన వీడ్కోలు యివ్వబడినది.

మలేసియా పట్ల ఇండోనేసియా వైఖరి

డాక్టర్ సుబాంద్రియో పునరుద్ఘాటన

సింగపూర్, సెప్టెంబర్ 28 : మలేసియా, మలాయా లో అగ్రనాయకులు ఆంగీకరించినదానికి అనుగుణంగా ఏర్పడినప్పటి దానిని ఇండోనేసియా గుర్తించగలదనీ, అది తమ దృఢమైన వైఖరి అనీ ఇండోనేసియా విదేశాంతంత్రి డాక్టర్ సుబాంద్రియో ఉద్ఘాటించారు.

సమితి నర్వప్రతినిధిసభ సమావేశానికి వెళ్ళి నిన్నటి తిరిగి జకర్తాచేరిన డాక్టర్ సుబాంద్రియో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ ఇంకా ఇట్లా అన్నారు: మలేసియాను ప్రతిఘటించేదుకు పూనుకోవటంవల్ల ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనటంలో ప్రజలు మరింత వాస్తవదృష్టిని ప్రదర్శించారని. అమెరికానుంచివచ్చే సహాయం ఆగిపోనచ్చు. అందుచేత మనం పూర్తిగా పరయివారి సహాయంపై ఆధారపడరాదు.

డాక్టర్ సుబాంద్రియో ఈ విధంగా అన్నట్లు జకర్తా రేడియో ప్రసారచేసింది.

ఇండోనేసియా సమావేశానికి తెచ్చిన రెండు 'కంపెనీ' నైనికులను పడమటికి పరిమంటన్ (బోర్నియో) కు పంపారని, పొరవాటు రిపోర్టు కు సంబంధించిన ప్రాంతాలలో సమాచారం దిగేదుకూ, ఎగిరేందుకూ వలసిన ఏర్పాట్లను చేయటం, ఉన్నవాటినిత్యానికి పోమి ఇచ్చింది.

అభివృద్ధిచేయటం ఆ సైనికులని అనీ అంతా వార్తాసంస్థ ప్రకటించింది.

విమానదళం పోరాటానికి ఆయత్తమై వున్నదనీ, ఉత్తరువుకోసం వేచివున్నదనీ ఆ దళం సమాచారాధికారి తెలిపారు.

ఇండోనేసియా సమరాగ్నికి నన్నద్ధం అవుతూవుంటే శాంతిని గురించి మాట్లాడి ఏమి ప్రయోజనం ? అని మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్‌రహ్మాన్ నిన్న సింగపూర్‌లో అన్నారు.

అందరమూ కలిసి చేసే నిర్ణయాలకు ఇండోనేసియా, ఫిలిప్పీన్స్ కట్టుబడి వుండే వుండేటట్లయితే; ఆ దేశాల నాయకులతో కలిసి మాట్లాడేందుకు తాము సిద్ధమేనని నసికూడా లయన అన్నారు.

ఇండోనేసియా మలేసియాలో కర్తకనంబంధాలు తెంచివేసినందున, ఉభయదేశాలకూ ఇబ్బంది కలుగుతోందనీ, అయితే ఇంత మాత్రాన మలేసియాను పాదాక్రాంతం కాబోదనీ, శ్రీ టు కూ అన్నారు.

ఇండోనేసియాలోని ఆస్ట్రేలియన్లు అన్ని ప్రాణాలకు ఎటువంటి అపాయం వుండదని జకర్తాప్రభుత్వం ఆస్ట్రేలియా ప్రభుత్వానికి తెలియజేసింది.

కృష్ణవంతెన దాటుతున్న రైలుకు ప్రమాదం

విజయవాడ-హుబ్లీ ప్యాసెంజర్ ఇంజన్ కొన్ని బోగీలు పట్టాలు తప్పిన వైనం

హౌరా-మద్రాసు మార్గంలో రాకపోకలు బంద్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, సెప్టెంబర్ 28 :

విజయవాడ-హుబ్లీ ప్యాసెంజరు రైలుఇంజను, రెండు బోగీలు నేటి ఉదయం కృష్ణానదిపై వంతెనను దాటగానే పట్టాలు తప్పాయి. మద్రాసు-హౌరాసెక్షన్‌లో విజయవాడనుండి పోయే రైళ్ళు, విజయవాడకు వచ్చే రైళ్ళూ అన్నీ ఆగిపోయాయి.

కృష్ణవంతెనపైనే వుండిపోయిన ప్యాసింజర్ రైలు బోగీలను వెనక్కు విజయవాడకు తీసుకరావడమైనది. ఈ ప్రమాదము సీతానగరంవద్ద సంభవించినది. ఇంజను డ్రైవరుకు స్వల్పంగా గాయాలుతగిలాయని తెలుస్తున్నది.

పట్టాలుతప్పిన ఇంజన్‌ను, బోగీలకు రెయిలుమార్గానికి ఆటంకంగా లేకుండా తొలగించేనిమిత్తము విజయవాడనుండి ఇంజనీరింగ్ సిబ్బంది వెళ్లారు. ఇంజన్‌ను, బోగీలను రైలు మార్గానికి అడ్డంలేకుండా తొలగించేందుకు 5 గంటలు పట్టవచ్చునని తెలుస్తున్నది. విజయవాడ-పిల్లి ప్యాసింజర్ నేటిఉదయం 2-30 గంటలకు ఇక్కడినుండి వెళ్లింది.

మద్రాసు-హౌరా మెయిల్ తెనాలిలో ఆపివేయబడినది. రేపటింటు-విజయవాడ ప్యాసింజర్ పెదవద్ద పూడివద్ద ఆపివేయబడినది ఢిల్లీనుండి మద్రాసువెళ్లే జి. టి. ఎక్స్‌ప్రెస్ రాయనపాడు స్టేషన్‌లో ఆపివేయబడినది.

పట్టాలుతప్పిన రైలునుండి వెనక్కు తీసుకరాబడిన ప్రయాణీకులు వాల్టేరువెళ్లే రైళ్లలోను, మద్రాసువెళ్లే రైళ్లలోను పోతున్నారు. విజయవాడ స్టేషన్ ప్రయాణీకులతో క్రిక్కిరిసి వున్నది. ప్లాట్‌ఫారముమీద నిల్చుకోవడానికికూడా స్థలంలేదు.

పి. టి. ఐ. వార్తాసంస్థ ఇలా తెలియజేస్తున్నది: విజయవాడకు మూడుమైళ్ళలోని సీతానగరంవద్ద ప్యాసింజరు రైలు ఇంజన్, మరో మూడు బోగీలు పట్టాలు తప్పాయి. విజయవాడ-మద్రాసు విజయవాడ-గుంటకల్‌మధ్య రైళ్ళ రాకపోకలు బంద్ అయ్యాయి.

ప్రాణనష్టమేమీ జరుగలేదని రైల్వే అధికారులు తెలియజేశారు. డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ పి. ఆర్. చోప్రా. తదితర అధికారులు వెంటనే ప్రమాదస్థలానికి వెళ్లారు పట్టాలుతప్పిన 3 బోగీలను తిరిగి పట్టాలపైకిచేర్చి విజయవాడకు తీసుకవచ్చారు. ఇంజనును పట్టాలపైకిచేర్చడం జరుగుతున్నది. రైళ్లు సరాసరి రాకపోకలు సాగించేదుకు 15 గంటలు పట్టుతుందని తెలుస్తున్నది.

దగ్గర ప్రయాణీకులను కృష్ణాకెనాల్, లాడేపల్లిస్టేషన్‌లనుండి విజయవాడకురోడ్డు రవాణా బస్సులలో రైల్వే అధికారులు చేరవేస్తున్నారు. ఇందుకుగాను 6 బస్సులను ప్రత్యేకంగా ఏర్పాటుచేశారు. కలకత్తా మెయిల్, తదితర ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణీకులకు ఆహారము, పగ్గేరాలను సప్లయ్‌చేసే ఏర్పాట్లు జరుగుతున్నవని, స్వల్పంగా గాయపడిన ఒక ప్రయాణికుడికి, రైలు ఇంజన్‌సిబ్బందికి డివిజనల్ మెడికల్ ఆఫీసరు చికిత్సచేశారని, వైద్యాధికారి అంబులెన్సుతో ప్రమాదస్థలానికి వెళ్ళారని ఇక్కడి దక్షిణరైల్వే ప్రధాన కార్యాలయము వారు ప్రకటించారు.

వైద్యకళాశాలల్లో స్థానాల కోటాయింపు ఉత్తర్వు చెల్లదు

హైకోర్టు తీర్పు: స్త్రీలకు, క్రీడాకారులకు, ఎస్. సి. సి. కి మాత్రం చెల్లుతుంది

హైదరాబాదు, సెప్టెంబరు 28 : వైద్య కళాశాలలో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు మరికొందరికి స్థానాలు కేటాయింపు చేస్తూ ప్రభుత్వం జారీచేసిన 1963 జూన్ 21 ఉత్తర్వు చెల్లదని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జగన్మోహన రెడ్డి నిన్న తీర్పునిచ్చారు.

అదే ఉత్తర్వులో సకలార్థ సాధక, సీనియరు కేంద్రిష్ట విద్యార్థులకు, స్త్రీలకు, క్రీడాకారులకు, ఎస్. సి. సి. అభ్యర్థులకు కేటాయింపు చేయడం చెల్లుతుందని తీర్పులో పేర్కొన్నారు. వెనుకబడిన తరగతుల విద్యార్థులకు కేటాయింపు రాజ్యాంగం 15(1) 29 (2) సూత్రానికి భంగకరమని తీర్పులో తెలిపారు.

ప్రభుత్వ ఉత్తర్వును సవాలు చేస్తూ అనేకమంది విద్యార్థులు వైద్య కళాశాలలో ప్రవేశానికై దాఖలు చేసిన రిట్ దరఖాస్తులపై న్యాయమూర్తి తమ తీర్పులో వెనుకబడిన తరగతులూ సమస్తం అర్థిక స్థితిగతులను, విద్యాసౌకర్యాలను, వృత్తులను సాంఘికాచారాలను ఆధారం చేసుకుని రూపొందించబడినట్లుగా తోచడంలేదని, కనుక మొత్తం 25 శాతం కేటాయింపు రద్దు పరుస్తున్నామని, తెలిపారు కొన్ని కులాలను మినహాయించడమంటే కేటాయింపు శాతం తగ్గించడమే అవుతుందని, అది సాధ్యంకాదని ప్రభుత్వమే అవని చేయవచ్చి వుంటుందని వివరించారు ఇందువల్ల సాంఘికంగాను, విద్యారంగంలోను, వెనుకబడివున్న తరగతులకు ఇబ్బంది కలుగవచ్చునని సూచించారు.

దరఖాస్తుదారుల తరఫున ప్రియుతులు పి. ఎ. చౌదురి, పి. పాబులురెడ్డి జి. వి. ఆర్, మోహనరావు, వి. వెంకటరమణరెడ్డి, ఎస్. వి. కొండప్పి, మాధవరెడ్డి, వాదించారు.

స్వాతంత్ర్యానికి ఆపద వాటిల్లినది,
మీ సర్వశక్తులా దానిని కాపాడండి.
— జవహర్‌లాల్ నెహ్రూ

దేశ సంపదలను సమీకరించండి

భారతదేశ సంపదలు అమూల్యమైనవి. దేశమును శక్తివంతముగా చేయడానికి వీటిని పూర్తిగా వినియోగించుకోవాలి. మన స్వాతంత్ర్యానికి సంభవించిన ఉపద్రవాన్ని ఎదుర్కొనడానికి ఇది ఒక్కటే మార్గం. అమితవ్యయము, దుబారా దేశానికి హానిచేస్తాయి. స్వాతంత్ర్యం విలువైనది, దాని మూల్యాన్ని పూర్తిగా చెల్లించవలసినది మనమే.



మీ సర్వశక్తులా స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోండి

DA 63/F7

రైల్వే సర్వీస్ కమిషన్, మద్రాసు

ఎంప్లాయిమెంటు నోటీసు నెం. 11/63/10/28

ఈ క్రింద తెలిపిన దక్షిణరైల్వే మీది వివిధ డివిజనులలో గల ఉద్యోగములకు 28-10-1963 వ తేదీ సాయంత్రము 5-30 గంటలవరకు (అండమాన్ మరియు నికోబార్ ద్వీపములలో నివసించు వారినుండి 11-11-63 తేదీవరకు) నిర్ణీత ఫారములలో దరఖాస్తులు కోరబడుచున్నవి.

కేటగిరీ నెం.	కేటగిరీ & జీతము స్కేలు		ఖాళీల సంఖ్య: డివిజనులు: మొత్తము	మద్రాసు	తిరువనంతపురం	మధురై	పాలక్కాడు	మైసూరు	హుబ్లీ	విజయవాడ	గుంటకల్లు	నైపుణ్యతలేని
i.	ట్రెయినీ అసిస్టెంటు స్టేషన్ మాస్టర్ రు. 130-225.	150	SC	7	1	7	14	4	2	8	14	
			ST	–	1	–	1	1	–	–	1	12
			0	3	3	18	30	5	8	7	15	
ii.	ట్రెయినీ సిగ్నలర్ రు. 110-200	36	SC	–	1	–	1	–	4	–	–	
			ST	–	–	–	–	–	–	–	–	9
			0	2	2	–	6	–	20	–	–	
iii.	ట్రెయినీ ట్రెయిన్స్ క్లర్క్ రు. 110-180	35	SC	1	2	–	–	–	–	–	3	
			ST	–	–	–	–	–	–	–	–	3
			0	2	9	4	–	–	–	–	14	
iv.	ట్రెయినీ టిక్కెట్ కలెక్టరు రు. 110-180	26	SC	1	–	2	–	–	2	–	–	
			ST	1	–	1	–	–	–	–	–	3
			0	4	–	8	–	–	7	–	–	
v.	ట్రెయినీ కమర్షియల్ క్లర్కు (కోచింగ్/గూడ్సు) రు. 110-200	71	SC	–	–	–	–	3	4	8	–	
			ST	–	–	–	–	–	–	1	–	4
			0	–	–	–	–	15	21	19	–	
vi.	ట్రెయినీ క్లర్క్ (ఆఫీస్ క్లర్క్) రు. 110-180	200	SC	12	3	1	3	2	5	2	2	
			ST	1	–	–	–	–	1	–	–	2
			0	62	17	9	17	8	29	13	13	
vii.	అసిస్టెంటు వార్డు కీపర్ రు. 110-200	32	0	1	2	–	–	12	17	–	–	–

షరా : S.C.=షెడ్యూల్డు కులములు ; S.T.=షెడ్యూల్డు తెగలు ; O.=ఇతరజాతులు.

పై ఖాళీల సంఖ్య తాత్కాలికము. కానీ అవసరమునుబట్టి మారుచుండవచ్చును.

2. **ముఖ్యనిబంధనలు, షరతులు :**

కేటగిరి I-విధులు : రైళ్ళను అందుకొనుట, సాగనంపుట, టిక్కెట్లు జారీచేయుట పరిశీలన, లగేజి బుకింగుచేయుట; మోర్స్ టెలిగ్రాఫ్‌మీద వార్తలు పంపుట, అందుకొనుట, రోజుకు చెల్లించుట, జమలు వగైరాలకు సరియైన లెఖలు వ్రాసియుంచుట, వగైరా **షరతులు:** అభ్యర్థులు (i) ప్రభుత్వము ఆమోదించిన సంస్థలో టెలిగ్రాములు అందుకొనుటకు, పంపుటకు శిక్షణపొందినట్టి సర్టిఫికేటు వుండవలెను. (ii) హిందీమోర్ లో అర్హతపొందుటకై హిందీలో తగుమేర ప్రవేశముకలవారికి ప్రత్యేకత చూపబడును. అభ్యర్థులు శిక్షణ విజయవంతముగా పూర్తి చేయునాటికి ఎ. ఎస్. ఎం.ల ఖాళీలు లేకున్నచో, వారిని సిగ్నలర్స్‌గా రు. 110-200 స్కేలులో ఖాళీసంఖ్యనుబట్టి చేర్చుకొనెదరు. **కంటిచూపు : అద్దాలు లేకుండా సాధారణముగా** వుండవలెను.

కేటగిరి-II విధులు : మోర్స్ టెలిగ్రాఫ్‌మీద నిమిషమునకు ఇంగ్లీషులో 18 పదములు, హిందీలో 16 పదములు వేగములో వార్తలు పంపుట, అందుకొనుట. **షరతులు:** ప్రభుత్వముచే ఆమోదింపబడిన సంస్థలనుండి టెలిగ్రఫీ పంపుటకు, అందుకొనుటకు శిక్షణ పొందినట్టి సర్టిఫికేటు వున్నవారికి ప్రాధాన్యత చూపబడును. వీరికి హిందీమోర్స్ నేర్పబడును కాన హిందీలో ప్రాథమికస్థాయి ప్రవేశము వుండవలెను. హిందీలో విజయవంతముగా పొందే శిక్షణపై ఉద్యోగమునందుభాగయము, ప్రమోషన్ వగైరా ఆధారపడి యుండును.

కేటగిరి-III విధులు : స్టేషనుల యార్డులందు వగైరాలలో వాగనుల నెంబర్లు తీసికొనుట, వాగనుల లెఖ, రైళ్ళ రాకపోకలు వగైరాల లెఖలు తీసికొనుటకై ఆఫీసునందు, వెలుపలను గుమాస్తాపనులు చేయుట. **షరతులు :** అభ్యర్థులు వేర్పుగలవారుగను, ఆకర్షవంతముగాను, నిజాయితీపరులుగాను వుండవలెను. (కీడలు/ఆటలు/వ్యాయామమునందు నేర్పరులకు ప్రత్యేక గమనిక లభించును.

కేటగిరి-VI స్త్రీలుకూడా అర్హులుకాబట్టి దరఖాస్తుచేయగోరుచున్నారు.

కేటగిరి-VII విధులు : స్టోర్సు వగైరా వుంచుకొని జారీచేయుట, భర్తీచేయుట, లెఖలు వ్రాసియుంచుట.

3. **పై కేటగిరీల కన్నింటికి అర్హతలు :** మెట్రిక్యులేషన్ లేక దానికి సమాన విద్యనుండి అర్హతయందు ఉత్తీర్ణత (కాలేజీ చదువుకు/లేక పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌కు అర్హత.)

4. **వయస్సు :** (ఎ) **కేటగిరి I, II, VII లకు** 1-10-1963 తేదీనాటికి పద్దెనిమిది యేండ్ల వయస్సుమధ్య వుండవలెను (అనగా అభ్యర్థులు 2-10-38 తేదీకి ముందుగాను, 1-10-1945 తేదీకి దరిమిలాను జన్మించియుండరాదు) (బి) III, IV, V, VI కేటగిరీలకు, 1-10-1963 తేదీనాటికి 18 మరియు 22 యేండ్ల మధ్య వుండవలెను (అనగా అభ్యర్థులు 2-10-1941 తేదీకి ముందుగాను, 1-10-45 తేదీకి దరిమిలాను జన్మించియుండరాదు.)

వయోపరిమితులలో సడలింపులు : గరిష్ట వయోపరిమితులు (ఎ) 5 యేండ్ల వరకు (i) షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగల అభ్యర్థులకున్ను మరియు (ii) ట్రెంచిభాషలో ఇండియాలోని లోగడ ఫ్రెంచిస్థావరముల యందు విద్య నభ్యసించిన వారికిన్ను తగ్గింపబడును. (బి) 40 యేండ్లవరకు సినిలైన రిజర్విస్టులకు, పాకిస్తాను మరియు అనిముక్త జమ్మూ, కాశ్మీర్ ప్రాంతములందలి నిర్వాసితులకున్నూ తగ్గింపబడును. (సి) యుద్ధములో పనిచేసినవారికి ఆ సర్వీసునున్ను తరువాతచేసిన సర్వీసునున్ను, మేజస్ట్రేటుగాని లేక గజిటెడ్ ఆఫీసర్లుగాని జారీచేసిన సర్టిఫికేట్లు జతపరిచియెడల లెఖలోకి తీసికొనబడును. (డి) భారతీయులుగా వుంటూ ఇండియాకు పంపివేయబడినవారికి, సిలోనునందలి హైకమిషన్‌వారిచే సర్టిఫికేటుపొంది జతపర్చిన 3 యేండ్లవరకున్నూ (ii) ఇండియాలోని మాజీ పోర్చుగీసు స్థావరములైన గోవా, దయ్యూ, డామన్ ప్రాంతాలవారికి 3 యేండ్ల వరకున్నూ (ఇ) రైల్వేలో పనిచేసే క్లాస్-III, IV తరగతి ఉద్యోగులకు ప్రస్తుతము అమలునందున్న ఉత్తర్వుల ప్రకారమున్ను, (అనగా **తాత్కాలికమైన కూలీలుగా** పనిచేయువారు మినహాయింపబడెదరు). పై విధముగాగాని మరేవిధముగాగాని వయస్సునందు సడలింపులు కోరువారు దరఖాస్తు ఫారములో వయస్సునకు యెదురుగా **తప్పక** అవిషయం సూచించవలెను.

5. **శిక్షణకాలము, స్థయిపండు :** శిక్షణకు యెంచుకొనబడిన అభ్యర్థులకు, శిక్షణకాలములో వారి కేటగిరీలకు చూపబడిన జీతము స్కేలులో కనీసపుస్కేలు స్థయిపండుగా యివ్వబడును. నిర్ణయించబడిన డిపార్టుమెంటల్ టెస్ట్/పరీక్షయందు శిక్షణానంతరము ఉత్తీర్ణులగుటపై అభ్యర్థిని సర్వీసులో ఉంచుకొనుట ఆధారపడియున్నది.

6. **సెక్యూరిటీ డిపాజిట్టు :** (ఎ) (i) ట్రెయినీ అసిస్టెంటు స్టేషన్‌మాస్టర్ & (ii) ట్రెయినీ కమర్షియల్ క్లర్క్ (కోచింగ్/గూడ్సు) కేటగిరీల అభ్యర్థులకు రు. 300/- వంతునను (vii) అసిస్టెంటు వార్డుకీపర్, రైల్వే ఆస్తులను స్వతంత్రంగా స్టాకుచేయునప్పుడు రు. 500/- వంతునను చెల్లించవలెను.

7. శిక్షణకు ఎన్నుకొనబడిన అభ్యర్థులు శిక్షణనుంచి విరమించరాదు. తమకుమించి పవిత్రమైన స్థితి యేర్పడినచో ఆట్టుచేయుటకు వీలగును. మరియు శిక్షణ పూర్తి అయిన తరువాత ఉద్యోగములలో నియమింపబడుటకు యెంచుకొన్నచో, అడ్మినిస్ట్రేషన్‌వారు కోరినట్లయిన కనీసము 5 యేండ్లవరకు రైల్వే అడ్మినిస్ట్రేషన్‌నందు పనిచేయవలెను. ఈ షరతులు సంతృప్తిపరచడమైనదా, అభ్యర్థి రైల్వే అడ్మినిస్ట్రేషన్‌కు శిక్షణ ఖర్చులు చెల్లించుకొనవలెను. కాబట్టి అభ్యర్థి శిక్షణలో చేరుటకుముందుగా ఇండెమ్నిటీ బాండు నొకదానిని, ఒక సెక్యూరిటీని దాఖలుపర్చవలెను.

8. (i) **దరఖాస్తు ఫారము :** నిర్ణయించిన ఫారము (యే రైల్వే సర్వీసు కమిషన్ దైనా) స్వరమునూ ముఖ్యమైన రైల్వేస్టేషనులందు రెండు రూపాయలు (ఎస్. సి. లు ఎస్. టి.లు, కాండిడేటులు యాభై **నయాపైసలు** మాత్రమే) చెల్లించి పొందవలెను. ప్రస్తుతపు స్టాకుమీద వేసివుండే ధరలు (రు. 1 లేక 25 న.పైసలు)గలవానిని అభ్యర్థులు తీసికొన్నపక్షమున వాని ఖరీదులు సరిచేసి, ఫారం కొన్న స్టేషనులో సంతకములు ముద్రలు వేయించవలెను. పాలిటేటుల దరఖాస్తు ఫారములో పంపే అభ్యర్థులు, **తమ ఉపఖాస్తు ఫారములతో తనక** పార కొత్తదేట్టుకు రేటు (అనగా రు. 1/- లేక 25 న. పైసలు చదువుము) క్రాస్‌చేసిన **పోస్టల్ ఆర్డర్‌ద్వారా** చెల్లించవలెను. ఈ పోస్టల్ ఆర్డర్ శక్రటరీ, రైల్వే సర్వీస్ కమిషన్, మద్రాసు వారిపేర తీసికొనవలెను. అండమాన్సు, నికోబార్ దీవులలో వుండేవారు సాదాకాగితముపై దరఖాస్తు చేసున్నూ, ఫారముధరను, శక్రటరీకి మనియార్డరుద్వారా పంపుకొనవలెను.

దరఖాస్తు ఫారములు మద్రాసులో కమిషను ఆఫీసులో స్టాకుచేయబడవు. అమ్మబడవు.

(ii) **కేటగిరీల యెంచుకొనుట :** (స్త్రీ/పురుష అభ్యర్థులు తాము అర్హత పొందియుండే కేటగిరీల కన్నింటికీ దరఖాస్తు చేయవచ్చును అలాచేసేటప్పుడైతే తమ యెంచుకొనుటక్రమములో తెలుపవలెను. అభ్యర్థి తాము ఎన్నుకొన్న ప్రతికేటగిరికి తాము ఉద్యోగము పొందదలచిన రెండు డివిజనులకంటే హెచ్చుగా యెంచుకొనరాదు. ఈ విధముగా వ్రాసినందువలన అభ్యర్థి స్త్రీ/పురుషుడు సరిత/ఇంటర్వ్యూ ఫలితములనుబట్టి యితర డివిజనులందు ఉద్యోగములకు అర్హుడైనా. యెంచుకొన్నవానిలో తప్ప యితర డివిజనులందు ఉద్యోగమును పొందుటకు అర్హుడు కాడని తెలియజేయబడును. (కానీ డివిజనులవారి చూపబడిన ఉద్యోగముల సంఖ్య మారుచుండు అవకాశము లున్నందున, అభ్యర్థులుకూడా తాము యెంచుకొన్న డివిజనులలో ఉద్యోగములు పొందే అవకాశములు గలవు). దరఖాస్తు ఫారముయొక్క మొదటిపుట పైభాగమున, అభ్యర్థి యెంచుకొన్న కేటగిరీలు, డివిజనులు వరుసక్రమమున తెలుపవలెను. ఫారములో తగినంత స్థలము లేకున్నచో, యీ వివరములు చేరేకాకితముపై వ్రాసి, సంతకము చేసి, తేదీవేసి, ఫారముయొక్క పైభాగమున **అంటించవలెను ఎన్ని డివిజనులు కేటగిరీలు యెంచుకొనినను ఒక అభ్యర్థి ఒక దరఖాస్తుమాత్రమే దాఖలు చేయవలెను.**

(iii) **ఫొటోగ్రాఫులు :** అభ్యర్థులు తమ యిటీవలి పాస్‌పోర్టు సైజు ఫోటోలు రెంటిని చదివిగు చేయకుండా వుండేటాట్టిపై సంతకము చేసి, వదిలముగా ఒకదానిని, ఫారములోని 3 వ పేజీలో తమ సంతకమునకు యెదమవైపున గల నిర్ణయించిన స్థలమునందును, రెండవదానిని III వ అవెర్టర్‌నందు నిర్ణయించిన స్థలమునందును అతికించవలెను. ఫారములో యిట్టి అవెర్టరు లేకున్నయెడల, ఈ ఫోటోగ్రాఫును ఖాళీ పావుభాగపు పరిమాణపు పేపరులో కుడివైపున అంటించి, అభ్యర్థి, పేరు, పుట్టిన తేదీ తెలిపి పూర్తి సంతకము చేయవలెను.

(iv) **సర్టిఫికేట్లు :** దరఖాస్తు ఫారములో కోరిన సర్టిఫికేట్ల కన్నింటికి కాపీలు అటెస్టు చేయించి పంపవలెను. అటెస్టు చేయువారు (ఎ) కేంద్ర ప్రభుత్వము/రాష్ట్ర ప్రభుత్వము యొక్క గజిటెడ్ ఆఫీసర్లుగా నైననూ (బి) ఎం. పి. లు/ఎం. ఎల్. ఏ. లుగా నైననూ వుండవలెను. (సి) సబ్ డివిజనల్ మేజస్ట్రేటు/అఫీసర్లు (డి) తహసీల్దార్లు లేక నెయిబ్/మేజస్ట్రేటు అధికారులు గం డిప్యూటీ తహశీలుదార్లు (ఇ) బి డి ఓ. లు, (ఎఫ్) గుర్తింపబడిన విద్యాసంస్థల ప్రిన్సిపాల్సు/హెడ్‌మాస్టర్లు (జి) పోస్టుమాస్టర్లు (హెచ్) పంచాయతీ ఇన్‌స్పెక్టర్లు లేక (i) రైల్వే డిపార్టుమెంటులోని సీనియర్ సబార్డినేటుగా నయినా వుండవచ్చును. నిర్ణీత దరఖాస్తు ఫారములోని "అటెస్టేషన్ ఫారము"నందున్న "బడెంటిటీ సర్టిఫికేటు" కూడా పై అధికారులలో యెవరిచేతనైనా సంతకము చేయించవలెను.

(v) **కవర్లు :** తమ అభ్యర్థిత్వము యొక్క ఫలితములను తెలుపుటకు అభ్యర్థులు 15 న. పై. స్టాంపులు అంటించి స్వంత అడ్రసు వ్రాసిన కవరు ఒకటిన్ని, లంగీకరించబడిన సర్టిఫికేట్లను వాపసు చేయుటకు **స్టాంపు వేయకుండా** స్వంత అడ్రసు వ్రాసిన నిడుపాటి కవరు నొకదానిని జతపర్చి పంపవలెను. దరఖాస్తు ఫారములో జతపర్చియున్న ప్రింటెడ్ కార్డు/సీటును భర్తీ చేయ నవసరం లేదు. **స్టాంపు వేయనక్కరలేదు.**

(vi) **దరఖాస్తు పైన వ్రాయవలసిన వివరములు :** దరఖాస్తులు వుంచి వున్న కవరుపైన "మాస్ ఎప్లాయిమెంటు/ఎస్. రైల్వే/63" అని వ్రాసి, శక్రటరీ, రైల్వే సర్వీస్ కమిషన్, తెఫ్రదల్ రోడ్, మద్రాసు-6, అని వ్రాసి పంపవలెను.

(vii) **పోటీపరీక్షలు, ఆఖరు యెన్నికలు :** అన్ని షరతులను పూర్తిచేయు అభ్యర్థులను, కొన్ని వెంటలోగా, వ్రాతపరీక్షకు పిలిచెదరు. ఈ పరీక్ష ఒకేదఫా అనుకూలమైన కేంద్రములలో జరుగును. వ్రాతపరీక్ష మెట్రిక్యులేషన్ స్థాయిలో జరుపబడును. అందు నాలుగుపేపర్లు అనగా ఇంగ్లీషు, లెఖలు, జాగ్రఫీ, జనరల్ నాలెడ్జి (జనరల్ సైన్సు మినహాయింపబడును) ఒక్కొక్కటి 45 నిమిషముల కాలవ్యవధిలో ఇంగ్లీషులోనే వ్రాయవలసి యుండును. అభ్యర్థులు ఇంగ్లీషులో పాస్‌మార్కులు పొందవలెను. ఇతర పేపర్లలో తగుమైన మార్కులు పొంది, ఇంటర్వ్యూ పిలుపునకు అర్హతపొందవగిన మార్కులను పొందవలెను. (వ్రాతపరీక్షలోని మెరిట్‌ను గుర్తించి, ఖాళీల సంఖ్యననుసరించి తగుమైన అభ్యర్థులను ఇంటర్వ్యూకు పిలిచెదరు. ఆఖరు యెన్నిక వ్రాతపరీక్ష మరియు ఇంటర్వ్యూ ఫలితముల ననుసరించి జరుగును. అభ్యర్థులు వారి మెరిట్ వరుసక్రమముననే ఆయా కేటగిరీలలోను, డివిజనులలోను వారు యెన్నుకొనిన వరుసక్రమము ననుసరించి, వారు యితరవిధముల తగిన వారుగా నున్నచోటన, ఉద్యోగములకు తీసికొనబడుదురు.

9. దరఖాస్తు ఫారములోగల క్రమమైన ప్రింటెడ్ నలపాలను రద్దుపరుచునూ, ప్రభుత్వమునందు (రైల్వేతోసహా) యిదివరకే పర్మనెంటు లేక **శాశ్వతమైన** ఉద్యోగములలో నుండువారు తమ అధికార్లద్వారా తమ దరఖాస్తులను **తప్పక** పంపవలెను. నిర్ణీత తేదీలోగా తమ దరఖాస్తులు సర్వీసు కమిషన్‌వారి ఆఫీసునకు చేరక ఆలస్యమగునను అనుమానము వారికి కలిగినయెడల, భర్తీచేసిన నిర్ణీతఫారమును కమిషన్‌వారికి సరాసరి ముగింపుతేదీలోగా చేరునట్లు పంపుదురా, అదేసమయములో యీ విషయమును తమ అధికార్లకు యెరుక పరచవలెను. ఒప్పరు యిట్టివారి దరఖాస్తులు **శాశ్వతమైనవిగా** ఆలోచించబడును. **కానీ వారు పెన్షను/ఇంటర్వ్యూకు ప్రవేశము పొందుటకు తమ అధికార్ల నుండి "నిరాక్షేపణ సర్టిఫికేటు" దాఖలు చేయవలెను.**

10. అభ్యర్థులు దరఖాస్తులను భర్తీచేయుటకు ముందుగా యీ నోటీసునందలి షరతులను, నిర్ణీతఫారమునందలి షరతులను జాగ్రత్తగా చదివి అటుపిమ్మట భర్తీచేయగోరదమైనది. దరఖాస్తులు (ఎ) అవసరమైన సర్టిఫికేట్లకు అటెస్టుచేయబడిన కాపీలుగాని/ఫోటోలుగాని పంపకయు (బి) సక్రమముగా భర్తీచేయనట్టియు (సి) తుడుపులు, దిద్దులు, కొట్టివేతలు వగైరాలు నున్నను (డి) వేరు వేరు సిరాలతో భర్తీచేసినను (ఇ) సలహాల ననుసరించి పంపకున్నను నిరాకరింపబడును.

11. పైన తెలిపిన 8 (v) ననుసరించి స్వంత అడ్రసు వ్రాసి, తగిన స్టాంపు వేసి కవరు పంపిన అభ్యర్థులకు తగుమైనవ్యవధిలో ఆఖరు యెన్నిక ఫలితములు తెలియబడుదు. అభ్యర్థులలో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు. **కాన్వాసింగ్ ఏ రూపములో చేసికొన్నా అభ్యర్థి అనర్హుడు కాగలడు.**

కేంద్ర సహకారబ్యాంకుల్లో ఓ. డి. సౌకర్యాలు

పరిశీలకసంఘం సిఫార్సు : ఎక్కువ డిపాజిట్లు ఆకర్షణకు పథకం

కుమారి పద్మనులోచన.

వ్యవసాయ జీవరసాయన శాస్త్రిలలో పరిశోధనకై అమెరికాలోని వైమింగ్ విశ్వవిద్యాలయంలో చేరడానికి వెళ్లారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 : **కేంద్ర సహకార బ్యాంకులలో డిపాజిట్లు బాగా ఎక్కడానికి, ఆ బ్యాంకుల ఆర్థికస్తోమతు అభివృద్ధి చెందడానికి వాటికి ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యాలను కల్పించాలని తక్కావీ ఋణాల, సహకార పరపతి సౌకర్యాల పరిశీలనసంఘం సూచించింది.**

ఈ ఓ. డి. సౌకర్యాలను చాలాకాలంనుంచి ఈ బ్యాంకులలో డబ్బు దాచుకుంటున్న డిపాజిటర్లకు మాత్రమే సమకూరుస్తూ వుండాలని గూడా ఈసంఘం సూచించింది.

ఈ వ్యవహారానికి సంబంధించి ఈసంఘం చేసిన సిఫార్సు ఇంకా ఈవిధంగా వుంది : "అత్యవసరమైన అవసరాలు ఏర్పడ్డప్పుడు మాత్రమే ఈ సౌకర్యాన్ని కల్పించాలి. అంటే గాక ఓ. డి. మొత్తం డిపాజిట్లలో పరిమితమైనభాగంగా మాత్రమే వుండాలి."

ఈ ఓ. డి. అనుమతికూర్చవలసిన పద్ధతి యొక్క వివరాలను కేంద్రసమాజవికాస, సహకారశాఖవారు రాష్ట్రాలకు ఆదేశరూపంలో తెలియజేసివున్నారు.

కామరాజు జీవిత చరిత్ర

మద్రాసు, సెప్టెంబర్ 27 : స్థానిక జర్నలిస్టు ఒకరు శ్రీ కామరాజ నాడార్ జీవిత చరిత్రను రచించారు.

అందులో మొదటిభాగం అక్టోబరు రెండున శ్రీ భక్తవత్సలం విడుదల చేస్తారు.

శ్రీ భక్తవత్సలం మద్రాసు రాష్ట్రంలో మాతన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేస్తున్న శుభ సందర్భంలో ఆ గ్రంథం విడుదల అవుతోంది.

పాకిస్తాన్‌లో ఇరాక్ అధ్యక్షుని పర్యటన

కరాచీ, సెప్టెంబరు 26 : ఇరాక్ అధ్యక్షుడు జనరల్ ఆరెఫ్ పాకిస్తాన్‌లో అధికార పర్యటన జరపడానికి అంగీకరించారు. అయితే ఆయన ఎప్పుడు ఈ పర్యటనకు వచ్చేది ఇంకా ప్రకటింపబడలేదు. పాక్ అధ్యక్షుని ఆహ్వానాన్ని ఆయన అంగీకరించినట్లుమాత్రం ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

మంగళగిరిలో చేనేతవారి హర్తాళ్

వేతనాలు పెంచాలని ఆందోళన

మంగళగిరి, సెప్టెంబర్ 25 : మంగళగిరి పట్టణ చేనేత సంఘంవారి ఆధ్వర్యాన మొన్న ఇక్కడ 2 వేలమంది చేనేత కార్మికులు హర్తాళ్ జరిపారు. చేనేత కార్మికులు పనులు చేయకుండా ఊరేగింపులో పాల్గొని-చేనేత సంఘాలు వర్ధిల్లాలి; చేనేతవారికి మాస్టరు వీవర్సు తగ్గించిన వేతనములు పెంచాలి; భవనాలలో చేనేతవారివద్ద పనులు చేయనున్న మగ్గం అద్దెను రద్దు చేయాలి; అని నినాదాలు చేశారు.

చేనేతవారి వేతనములు పెంచుటకు మాస్టరు వీవర్సు సుముఖంగా వున్నట్లు కనుపించుటలేదు. (స్వ. వి.)

క్రీడారంగం

బొంబాయిలో భారత్, అమెరికా టెన్నిస్ పోటీ

బ్రిటన్‌పై అమెరికా గెలుపు ఫలితం

బోర్న్‌మౌత్, సెప్టెంబర్ 28 : డేవిస్‌కప్ (టెన్నిస్) మొదటి అంతరమండలం ఫైనలులో అమెరికా బ్రిటన్‌పై 3-0 మ్యాచీల ఆధిక్యత సంపాదించి ఇక రెండవ అంతరమండలం ఫైనలులో భారత్‌తో పోటీచేసే అర్హత సంపాదించింది. ఈ ఫైనల్సు బొంబాయి హార్డ్ కోర్టులపై నవంబర్ ఒకటవ తేదీనుంచికాని-రెండవ తేదీనుంచికాని రోజులపాటు జరుగుతుంది.

నిన్న ఇక్కడ జరిగిన మొదటి ఫైనలులో అంతకుముందు రెండు సింగిల్స్ మ్యాచీలను గెలుచుకొని వున్న అమెరికా మూడవ మ్యాచీని (డబుల్స్) కూడా సాధించింది.

వింబుల్డన్ ఛాంపియన్ సి. ఆర్. మెకెన్జీ శ్రీ డి. రాల్‌స్టన్ పార్ట్నర్‌గా తీసుకొని బ్రిటిష్ ఆటగాళ్ళు మైక్ సేంగ్‌స్టర్, బాబీ విల్సన్‌లను 6-4, 6-8, 9-7, 6-2 మ్యాచీలలో ఓడించారు.

ఇంకా రెండు ఎదురుసింగిల్స్ మ్యాచీలు జరుగవలసి వున్నవి. వాటి ఫలితం ఏదైనా ఐదు మ్యాచీలలో మూడింటిని అమెరికా ఇప్పటికే గెలుచుకొన్నందున ఈ అంతర మండలం ఫైనలులో అమెరికా గెలుచుకొన్నట్లే.

అమెరికాతో పోటీచేసే భారత ఆటగాళ్లకు బొంబాయిలో అక్టోబర్ ఏడవ తేదీనుంచి ఆస్ట్రేలియా శిక్షకుడు స్టాన్లీ ఎడ్వర్డ్స్ ఉన్నత శిక్షణ నివ్వబోతున్నారు.

శ్రీ లర్. కృష్ణన్ కూడా సకాలంలోనే శిక్షణ కేంద్రానికి పోజరుకగలరు. నరేష్ కుమార్ కనుక రామ్‌కపోలే భారత్ జూనియర్ లలో అద్వితీయుడు శ్యామ్ మినోట్రా శిక్షణ పొందవచ్చు, ముఖర్జీ, లాల్‌లు భారత టీములో వుండగలరు,

రాజధానిలో వాలీబాల్ రిఫరీల పరీక్షలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 27 : హైదరాబాద్ సెంట్రల్ వాలీబాల్ అసోసియేషన్ అక్టోబర్ ఆరవతేదీ ఉదయం 11 గంటలకు చందర్‌ఘాట్‌లోని విక్టరీ ప్లే గ్రౌండ్స్‌లో రాష్ట్ర రిఫరీల పరీక్షలు నిర్వహించలోతున్నది.

పరీక్షకు హాజరు కాగోరువారు తమ క్లబ్బుద్వారా శ్రీ ఎల్. వెంకటరామ్‌రెడ్డి, (గంయుక్త కార్యదర్శి-కోశాధికారి)కి ఐదు రూపాయల పరీక్ష రుసుములోసహా అర్జీలు పంపవచ్చునని, క్లబ్బులకు చెందనివారుకూడా పరీక్షలకు హాజరుకావచ్చునని కేంద్ర సంఘం తెలియజేస్తున్నది.

నెల్లూరులో క్రికెట్ పోటీ రాజేంద్రకుమార్ జట్టు గెలుపు

నెల్లూరు, సెప్టెంబర్ 23 : నేడు యిక్కడజరిగిన క్రికెట్‌పోటీలో రాజేంద్ర కుమార్స్ ఎలెవన్ (బుచిరెడ్డిపాళెం) రవిశంకర్స్ ఎలెవన్‌ను 10 వికెట్లతేడాతో ఓడించింది.

స్కోరు : రవిశంకర్స్ 142 పరుగులు. [నాలి 13. చంద్రశేఖర్ 32, రవిశంకర్ 28, బాలు 11 రాజేంద్రకుమార్ 4 వికెట్లు: అనంతం 3; క్రిష్ణారెడ్డి 2; సాయినాథ్ 1 వికెట్టు నష్టపరిచారు.]

రాజేంద్రకుమార్స్ : వికెట్టు నష్టం లేకుండా 145 రనేస్ 78 (అవుట్‌కాలేదు) టి. సాయినాథ్ 53 (అవుట్‌కాలేదు.) ఎక్స్ట్రాలు-14.

ఆదివారంనాడు వి. ఆర్. కాలేజి మైదానంలో వి. ఆర్. కాలేజిబట్టుకు, యన్. యు. సి. సి. జట్టుకు జరిగిన క్రికెట్‌పోటీ టైడ్ "డ్రా" అయినది.

స్కోరు వివరములు : యన్. యు. సి. సి. 7 వికెట్లకు 216 'డిక్లేర్.'

కుమార్ 34, శంకర్ 56, ప్రభాకర్ రెడ్డి 70, రమణ 23, భాస్కర్‌రెడ్డి 18, కె. యస్. సత్యనారాయణ 8, పాయినాథ్ 0 (అవుట్‌కాలేదు.) వి. ఆర్. కాలేజి 8 వికెట్లకు 82.

ఉమాపతి 16, అజ్మతుల్లా 12, అబ్దుల్‌రహీం 14, వెంకటరామిరెడ్డి 12, డుంబు నరసింహం 4, నాగరాజ 13 (నాకుఔట్) రమణ 3 వికెట్లు, శంకర్ 3, ప్రభాకర్‌రెడ్డి 2 వికెట్లు తీసుకొన్నారు.

వి. ఆర్. కాలేజి బౌలింగ్‌లో వెంకటప్పాడు. యన్. యు. సి. సి. ఆటగాళ్లు ప్రభాకర్ రెడ్డి (70) భాస్కర్‌రెడ్డి (18) అవుట్ కాకుండా రిటైర్ అయ్యారు

అక్టోబరునెలలో జరగబోయే యింటర్ కాలేజి పోటీలలో పైకాలేజి, టీము పాల్గొంటుంది. నాగరాజ, శివరాయి ప్రస్తుతం డిఫెన్సింగేం ఆడి టైప్ డ్రాన్ చేసుకొన్నారు. (స్వ. వి.)

మద్రాసు, మైసూర్, నాగపూర్‌ల గెలుపు

రాజధానిలో ఫుట్‌బాల్ పోటీలు

హైదరాబాద్, సెప్టెంబర్ 27 : ఇక్కడి నిజాం కాలేజి గ్రౌండ్స్‌లో దక్షిణమండలం అంతర్విశ్వ విద్యాలయ ఫుట్‌బాల్ టోర్నమెంటులో మద్రాసు పూనాను 5-3 గోలులతో ఓడించింది. ఇక క్వార్టరు ఫైనలులో మద్రాసు ఆంధ్రతో పోటీ చెయ్యవలసివున్నది.

నేడే జరిగిన మరి రెండు మ్యాచీలలో మైసూర్ మరాట్వాడాను 7-0 గోలులతోను నాగపూర్ ఉత్కళను 2-1 గోలులతోను ఓడించినవి. రెండవమ్యాచి ఉస్మానియా యూనివర్శిటీ గ్రౌండ్స్‌లో జరిగింది.

గగనయానంలో గుర్రం కాల్చివేత

బొంబాయి, సెప్టెంబర్ 27 : సింగపూర్ గుర్రం పందెములకొరకు లండన్‌నుంచి గ్లోబ్‌మాస్టర్ విమానంలో తీసుకొని వెడుతున్న 26 గుర్రాలలో ఒకటి మదించి వ్యవహరించినందున విమానానికి ప్రమాదం సంభవించే స్థితిలోగా గగనయాన సమయంలోనే దానిని రివాల్వర్‌తో పేల్చివేసివేశారు. ఆ సంఘటన జరిగిన రెండుగంటలకు విమానం శాంతాక్రజ్ విమానాశ్రయం చేరింది.

చనిపోయిన గుర్రాన్ని ముక్కలు ముక్కలుగాకోసికొని బైటకు తీసుకొని రావడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. అందుకు కసియినారు చాలా హెచ్చుడబ్బు కోరినందున వైమానికుడు, సహాయకులు చచ్చిన గుర్రాన్ని స్వయంగా ముక్కలు ముక్కలుగాకోసి బైట పడేశారు.

నడ్కర్ణి నాయకత్వం

బొంబాయి, సెప్టెంబర్ 26 : వచ్చే సీజన్‌లో బొంబాయి క్రికెట్ అసోసియేషన్ టీములకు నాయకుడుగా నడ్కర్ణి ఎన్నికైనారు. ఈయన బొంబాయి టీములో ఆడకముందు మహారాష్ట్ర టీములకు నాయకత్వం వహించారు.

కర్నూలు జిల్లాలో వర్షాభావం

రైతుల ఆందోళన

కర్నూలు, సెప్టెంబర్ 26 : కర్నూలు జిల్లాలోని కొన్నితాలూకాలలో గత 23 రోజుల నుండి బొత్తిగా వర్షాలుపడలేదు. చాలా గ్రామాలలో ప్రజలు వర్షాలకై పరులాడేపునికి ప్రార్థనలు చేస్తున్నారు.

ఆళ్లగడ్డ సమితి అధ్యక్షుడు శ్రీ పి. పుల్లారెడ్డి, మాజీ శాసనసభ్యుడు శ్రీ సి. పి. తిమ్మారెడ్డి, జిల్లా కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్. వి. శేషద్రి

రాష్ట్రమంత్రివర్గాలలో ప్రత్యర్థులకు స్థానం

అధిష్ఠానవర్గం ఆదేశం: మంత్రుల సంఖ్య 20 కి మించరాదని ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28: ఆయా రాష్ట్రాలలో ఏర్పడనున్న కొత్తమంత్రివర్గాలలో ప్రత్యర్థివర్గాలకుకూడా స్థానం ఇవ్వాలని, ఏసందర్భంలోనూ మంత్రిమండలిలో సిమంత్రుల సంఖ్య 20-కి మించరాదని కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఉత్తరప్రదేశ్, 'మధ్యప్రదేశ్'లో మంత్రివర్గాల నిర్మాణం విషయంలో శ్రీమతి సుచేతా కృపలానీ, శ్రీ డి. పి. మిశ్రాలను సైనికంగా వ్యవహరించవలసిందని అధిష్ఠానవర్గం కోరిందంటున్నారు. వారి అభిప్రాయము, నిర్ణయము ఈ విధంగా వున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

అయితే ఈ విషయంలో ఇంకా తుదినిర్ణయం ఏమీ జరగలేదు. కాని మంత్రివర్గాలలో మంత్రులసంఖ్య 20 కి మించరాదని, శాసనసభా కాంగ్రెస్ పక్షాలలోని వివిధవర్గాలకు మంత్రివర్గంలో తగు ప్రాతినిధ్యం వుండాలని అధిష్ఠానవర్గం ఈ ఇద్దరినీ ఆదేశించినట్లు తెలుస్తున్నది.

శ్రీమతి కృపలానీ, శ్రీ మిశ్రా — ఈ ఇద్దరు మంత్రివర్గాలలో సంత్రుల సంఖ్య కొంత ఎక్కువగా వుండటం బాగుంటుందని అధిష్ఠానవర్గంతో వాదించినట్లు తెలుస్తున్నది. శ్రీ మిశ్రా 22 మందిమంత్రులతో మంత్రివర్గం జాబితానుగూడా తయారు చేసుకొని వచ్చారట. శ్రీమతి కృపలానీ మాత్రం అట్లా రాలేదు.

ఇప్పుడు శ్రీమతి మిశ్రా, కృపలానీలు తమతమ రాష్ట్రాలకు పోతున్నారు. అక్కడ వారు తమ అనుయాయులతో అన్ని విషయాలను చర్చించి తిరిగి ఢిల్లీకి వస్తారు. ఈ సందర్భంలో వీరు ప్రత్యర్థివర్గాల నాయకులనుగూడా కలుసుకోవచ్చునని, వారి అభిప్రాయాలనుగూడా తెలుసుకోవచ్చునని తెలుస్తున్నది.

ఈ వ్యవహారాన్నిగూర్చి తెలుస్తున్న కొన్ని వార్తలనుబట్టి అధిష్ఠానవర్గం మధ్యప్రదేశ్ మంత్రిమండలి జాబితాను నికరం చేసిందని, ఒకటి రెండు రోజులలో ఆ జాబితా ప్రకటించబడవచ్చునని తెలుస్తున్నది.

పార్లమెంటరీబోర్డు తిరిగి సెప్టెంబరు 30 న సమావేశమౌతుంది. ఆ రోజుకు ఈ ఇద్దరు తిరిగి ఢిల్లీ చేరుకుంటారని అనుకుంటున్నారు.

ఆ రోజుకు మద్రాసునుంచి శ్రీ భక్తవత్సలం, ఒరిస్సానుంచి శ్రీ మిత్రా, బీహార్ నుంచి శ్రీ సహాయ్‌లు గూడా ఢిల్లీకి చేరుకుంటారు.

అప్పుడు ఈ అన్ని రాష్ట్రాల మంత్రివర్గాల జాబితాలు నికరం చేయబడతాయి.



మద్రాసు అడయార్‌లోని కళాక్షేత్రంలో కొత్తగా నిర్మించిన హాలుకు డాక్టరు రాధాకృష్ణన్ గురువారం ప్రారంభోత్సవం చేశారు. కళాక్షేత్రం స్థాపకురాలు శ్రీమతి రుక్మిణీదేవిగారిని కూడా ఈ ఫోటోలో చూడవచ్చు.

భారత్ పై చైనాదాడి విచారకరం

శ్రీమతి కృష్ణాచ్ వ్యాఖ్య

మాస్కో, సెప్టెంబరు 27: భారతదేశంలో చైనా నరపిశాచత్వంతో పెట్టుకొనటం "విచారకరమైన" విషయమని సోవియట్ ప్రధాని భార్య శ్రీమతి నీనాక్రుశ్చేవ్ నేడు ఇక్కడ అన్నారు.

భారత్-సోవియట్ సాంస్కృతిక సంఘం ప్రతినిధివర్గం ఈ ఉదయం పైత్రి మందిరంలో తమను కలుసుకున్నప్పుడు ఆమె ఈ వ్యాఖ్యచేశారు.

భారతీయ మహిళా ప్రతినిధులు ఇకమీదట ఇతోధికంగా సోవియట్ యూనియన్‌ను సందర్శించగలరన్న ఆశాభావం శ్రీమతి క్రుశ్చేవ్ వెల్లడించారని పై ప్రతినిధివర్గం నాయకురాలు శ్రీ ఎం. ఎస్. శ్రీనివాసులు (మైసూరు) పి. టి. ఐ. విలేఖరికి తెల్పారు. "పలువురు మగవారు మాదేశానికి ప్రతినిధులుగా రావటం ఎరుగుదుము. భారతదేశంనుంచి మహిళలు కూడా ఇతోధికంగా రావాలని కోరుతున్నాం" అని ఆమె అన్నారట.

రష్యాతో పాశ్చాత్య రాజ్యాల సంబంధాలు

మూడు అగ్రరాజ్యాల విదేశీమంత్రుల చర్చ

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 27: రష్యాలో ఉద్రిక్తతను నడలించే విషయం చర్చించేందుకు బ్రిటన్, అమెరికన్, పశ్చిమ జర్మనీ, విదేశాంగ మంత్రులు నేడు సమావేశమయారు. రేపు రష్యా విదేశమంత్రి శ్రీ గ్రోమికోతో, శ్రీ రస్క్, శ్రీ హోం, విందారగిస్తారు.

వాటో-వార్సాలమధ్య దురాక్రమణ నిరోధ వ్యూహం, ఇనుపతెరకురెండువైపుల పరిశీలకులను వుంచడం, ప్రాక్పశ్చిమ వాణిజ్యవిస్తరణ చర్చకురావచ్చు.

లావోస్‌లో తిరిగి యుద్ధ ప్రజ్వలనం

చైనా ప్రమేయం లేదని పారిస్‌లో ఫామా వెల్లడి

వియంటియేన్, సెప్టెంబరు 26. జాస్మిమ్ దాడితో తిరిగి పథేట్‌లావో బలాలకు, తటస్థవర్గం సైన్యాలకు పోరు నిన్నటి నుంచి ప్రారంభమైంది.

ఈ సంఘర్షణలో రాము 7 గురు ప్రతిపక్ష సైనికులను చంపామని, 77 మందిని గాయపరిచామని పథేట్‌లావోవారు అంటున్నారు.

పథేట్‌లావో దాడులను లెక్కచేయట్లేదని తటస్థవర్గం సైన్యంవారు అంటున్నారు.

గృహవసతులకు రాష్ట్రాలకు అదనపు నిధులు కేటాయింపు

తృతీయ ప్రణాళికలోని 10 కోట్లు తరలించే యత్నం: మండలి నిర్మాణంలో విలంబన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27: కేంద్ర గృహనిర్మాణ మండలి ఏర్పాటు జరిగేలోగా తృతీయ ప్రణాళికలో అందు నిమిత్తం కేటాయించిన 10 కోట్ల రూపాయలను రాష్ట్రాలలో గృహనిర్మాణ పథకాలకు పెట్టుబడిగా నరానరి వినియోగించేందుకు ప్రణాళికా రచనాసంఘం అంగీకరించినట్లు తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వంలో నిర్మాణ కార్యక్రమం గృహనిర్మాణం, పునరావాసశాఖ మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా ప్రణాళికా సంఘంతో నేడు చర్చించినట్లు తెలుస్తున్నది.

గృహ నిర్మాణమండలిని వెంకొల్పేందుకు ఒకవేళ అంతిమనిర్ణయం జరిగినా పార్లమెంటు చట్టంచేయడానికి యంత్రాంగం ఏర్పాటు చేయడానికి రెండేళ్లు పట్టవచ్చునని (శ్రీఖన్నా) ప్రణాళికాసంఘంతో చెప్పినట్లు కూడా తెలియవచ్చింది. అంటే తృతీయ ప్రణాళికా కాలం ముగిసేలోగా కేటాయించిన మొత్తాన్ని వినియోగించడం అవసరమని ఆయన గట్టిగా చెప్పారట.

దేశంలో జత్యవసరపరిస్థితి ఏర్పడిన మీదట గృహ నిర్మాణానికి కేటాయింపులు చాలా తగ్గిపోయినందువల్ల అదనపునిధులు ఎంతో ఉపయోగకరం కాగలవని చెప్పారు కూడా.

ఈలోగా గృహ నిర్మాణమండలి బాధ్యతలు గురించి, పాత్రగురించి ప్రణాళికాసంఘం ఆఫీసర్లు, ప్రభుత్వశాఖ అధికారులు చర్చించాలని ఈ సమావేశంలో నిర్ణయించారట. మండలి నిధులకు ఒక స్థిరస్వరూపం ఏర్పడితే అన్ని ప్రతిపాదనలపైనా రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించ వచ్చునని భావించారు.

గృహ నిర్మాణ కార్యక్రమాన్ని త్వరితగతిని సాగించడానికి, ప్రజలలో మరికొన్ని వర్గాలు స్వయంగా ఇళ్లు సంపాదించుకోడానికి సాధన విధానాలు ఆలోచించేందుకై ప్రణాళికా సంఘం ప్రభుత్వశాఖ ప్రతినిధులతో ఇతర ప్రదేశాలలో ఒక సమితిని ఏర్పాటు చెయ్యాలి కూడా ఆ సమావేశంలో అనుకొన్నారు.

గృహ నిర్మాణానికి సంబంధించిన అన్ని అంశాలు—ఆదర్శ పట్టణ నిర్మాణం, బృహత్ ప్రణాళికల తయారీ ముస్తగుసని ఒక్క సంస్థ ఆధ్వర్యంలో వుండాలని, అట్టిది జరిగినప్పుడే సమగ్ర పథకాల సక్రమ నిర్వహణకు వీలుంటుందని భావించారు.

క్రమగృహ నిర్మాణానికి హామీనంగా విని యోగపడగలదు కాబట్టి కేంద్రగృహనిర్మాణ మండలి అవసరమని ప్రణాళికాసంఘం భావిస్తున్నట్లు తోస్తున్నది.

పట్టణప్రాంతాలలో మట్టుకే వచ్చే ఏడేళ్లలో 76 లక్షలకుపైగా గృహాలు నిర్మించవలసిన అవసరం కలదు. ప్రభుత్వం ఒక్కటే ఇంతటి బృహత్పరిణామికకు ఆర్థిక వనరులమకూర్చజాలదు. సంస్థలద్వారా సహాయం అవసరమౌతుంది.

గృహనిర్మాణమండలి వంటిది ఒకటివుంటే గృహనిర్మాణానికి ఉద్దేశించిన నిధులకు కాలదోషం పట్టదని, ఇందుకార్యక్రమాలకు వాటిని తరలించే వరిస్థితికూడా ఏర్పడదని భావిస్తున్నారు. ప్రభుత్వం సమకూర్చేనిధులు, ఇతరచోట్లనుంచి సంపాదించే నిధులు గృహ నిర్మాణానికి శ్రేష్ఠమైన పద్ధతిలో వినియోగింపబడుతుంది.

ఆంధ్రకాంగ్రెస్‌లో తగాదా పరిష్కారం

చవన్ ఆశాభావం: ఉభయ వర్గాలతోను రక్షణమంత్రి చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 27: కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేటి సాయంత్రం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులోని వివిధ వర్గాలతో చర్చల అనంతరము కాంగ్రెసు వర్గాలలో ఐకమత్యము సాధ్యమనే ఆశాభావము పత్రికా ప్రతినిధులతో వెల్లడించారు.

ఒకరినొకరు అర్థము చేసుకొని సమాధానమునకు వచ్చే విషయంలో మిత్రులకు లోటుజేసే ఉద్దేశము లాము ఇక్కడికివచ్చినప్పుడు, నేడు సమాలోచనలు సాగించినట్లు శ్రీ చవన్ తెలియజేశారు. ఇక్కడి చర్చలను పురస్కరించుకొని ఢిల్లీలోని పెద్దలతో సంప్రదిస్తామని, వరసగా ఇద్దరు కాంగ్రెసు అధ్యక్షులైన కీర్తి ఆంధ్రకు లభించిందని శ్రీ చవన్ అన్నారు

ఆంధ్రలో కాంగ్రెసువాదులు ఎదుర్కొంటున్న సమస్యలను అవగాహన చేసుకొనుటకు ప్రయత్నించినట్లు చెప్పారు.

ఆంధ్ర కాంగ్రెసులోని ఇరువర్గాలధోరణి పరోక్షకారిగావుండా అని అడుగగా 'నా ఎదుట ఉభయులు స్నేహంగానే వున్నారని' చెప్పగలను అన్నారు. అంటే వారిలో పరస్పరము సుహృద్భావము లేదట్టేగా అనగా శ్రీ చవన్ నవ్వారు.

మరికొన్ని ప్రశ్నలకు సమాధానముగా శ్రీ చవన్ ఇలా చెప్పారు: "వివరించి తీర్పు చెప్పడానికి ఇక్కడికి నేను రాలేదు. ఆంధ్ర కాంగ్రెసు వ్యవహారాలగురించే రాలేదు. హైదరాబాద్‌లో అనేక సైనిక శిక్షణ కేంద్రాలు, సైనిక పరిశోధనా కేంద్రాలు వున్నాయి. హైదరాబాద్ రావాలని చాలకాలంనుండి అనుకుంటున్నాను. ఢిల్లీలో పని తొందరలవల్ల రాలేకపోయాను. రక్షణ స్థావరాలను చూడటానికి ఎక్కువకాలం గడిచింది. కాంగ్రెసువారిని కలుసుకున్నది కొద్దిసేపు మాత్రమే" నన్నారు.

అణుశక్తి సంస

వియన్నా, సెప్టెంబరు 26: అంతర్జాతీయ అణుశక్తిసంస్థ సమావేశంలో దక్షిణాఫ్రికా పాల్గొనడంవల్ల ఆసియా-ఆఫ్రికా దేశాలు నేడు తీవ్రనిరసనతెలిపాయి. ఆదేశంలో జాత్యాంధ్యాన్ని సమావేశాలు నిర్వహించేస్తే రాము పాల్గొనడం జరగదని ముద్రాసరిధి శ్రీ రాజర్జు పాట్రిక్ డాన్ఫర్డ్ ఒక ప్రకటనలో తెలిపారు.

కలకత్తా కమ్యూనిస్టులలో మునలం:

పార్టీని ధిక్కరించి సభ: పెకింగ్ అనుచరుల చర్య

అహమ్మద్, గోపాలన్ వేరే పార్టీ పెట్టే సూచన

కలకత్తా, సెప్టెంబర్ 27:

పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టుపార్టీలోని డాంగేవర్గానికి, పెకింగ్ భక్తులకు మధ్య అభిప్రాయభేదం తీవ్రరూపం దాల్చిందని, బలాబలాలు తేల్చుకొనేవరకు పరిస్థితి ముదిరిందని తెలియవచ్చింది.

డాంగేదారుగా భావించబడుతున్న ముజఫర్ అహమ్మద్ విడుదలలో ఉభయవర్గాల మధ్య చీలికలు తొండముదిరి ఊసరవిల్లి అయినట్లయింది.

రష్యాకమ్యూనిస్టుపార్టీ ఉత్తరువును పెకింగ్ భజనపరులు ఉల్లంఘించి రాజకీయ ఖైదీల విడుదలకై రేపు (సెప్టెంబర్ 28వ తేదీ) కలకత్తామైదానంలో పెద్ద సభ జరుపబోతున్నారు రష్యాసంఘంలో డాంగేవర్గ నిధిపై చేయగావున్న విషయం పాఠకులకు విదితమే. పార్లమెంటులో కమ్యూనిస్టువర్గ నాయకుడు శ్రీ ఏ. కె. గోపాలన్, పార్టీకేంద్ర కార్యవర్గం అభీష్టాన్ని ధిక్కరించి రేపటి సభకు పోజరుకాబోతున్నారు.

నిరసన సమావేశం జరపడానికి సెప్టెంబర్ ఒకటవతేదీన జరిగిన ఒక సమావేశంలో నిర్ణయించారు. పార్టీ కార్యవర్గి అభీష్టానికి పిడుక్కంగా ఆ సమావేశం జరిగింది. అనంతరం 22 మంది ఎస్. ఎస్. సీపైన, ఎస్. ఎస్. సీపైన, బెంగాల్ ప్రదేశ్ కమిటీ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గి పైన నేరారోపణలు జరిగినవి.

వారికి అంధ్రజేసిన నేరారోపణ పత్రాలలో సెప్టెంబర్ ఒకటవతేదీ సమావేశం ఉద్దేశం సశాస్త్రమవెనార్‌లో పార్టీని విభజించుమని, రష్యాలో పోటీపరులు ఏర్పాటు చెయ్యడమని పేర్కొన్నారు.

శ్రీ ముజఫర్ అహమ్మద్ విడుదలకాగానే సెప్టెంబర్ ఒకటవతేదీ సమావేశం ఉద్దేశాన్ని ఆమోదించారు. ఇప్పుడు ఒక ప్రకటన చేస్తూ కలకత్తా మైదానంలో రేపు జరుగనున్న గొప్ప బహిరంగసభకు వేలసంఖ్యలో పోజరు కావలసిందని అన్నివర్గాల ప్రజలను అభ్యర్థించారు.

శ్రీ గోపాలన్, శ్రీ అహమ్మద్ యిక్కడ సమావేశమై భవిష్యత్ కార్యక్రమం నిర్ణయిస్తారు. జాతీయసమితి రష్యాసమితి పునరుద్ధరణకు అంగీకరించకపోతే వారు రుభయులు కొత్తగా ఒకపార్టీని నెలకొల్పినా నెలకొల్పవచ్చునని అనుకొంటున్నారు.

వాల్కాట్ పలాయనం

విచారణకు ఉత్తర్వు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27: నిన్న సఫ్దర్‌జంగ్ విమానాశ్రయంనుంచి డానియల్ వాల్కాట్ తన సైవర్ విమానాన్ని తీసుకుని ఎలా పారిపోగలిగాడు అన్న విషయం తెలుసుకునేందుకు వివరణ జరుపవలసిందిగా అధికారులకు ఉత్తర్వు జారీచేయటం జరిగిందని పౌర విమానాశ్రయ ఉపమంత్రి శ్రీ లాల్ మహ్మద్ మొహియుద్దీన్ నేడు పి. టి. ఐ. విలేఖరికి తెల్పారు.

ఇది చాలా "తీవ్రమైన" సంఘటన అనీ, కూలంకషంగా దర్యాప్తుజరపటం అవసరమనీ కూడా ఆయన అన్నారు,

ఆధిష్ఠానవర్గ సభ్యులతో సుచేతా, మిశ్రా చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: యు. పి. లో నూతన మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి శ్రీమతి సుచేతా కృపలానీ. మధ్యప్రదేశ్‌లో మంత్రివర్గపునర్నిర్మాణాన్ని గురించి శ్రీ డి. పి. మిశ్రాలు నేడు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం సభ్యులతో చర్చలు సాగించారు.

ఒక్కవమ్ము—కాశ్మీర్‌రాష్ట్రం విషయంలో మినహా కామరాజప్రతిపాదనల్లో సూచించిన ఆచరణ అమలుకు ఆక్టోబరు 2. గాంధీజయంతినాడు కొత్త మంత్రివర్గాలు ప్రమాణస్వీకారం చేస్తాయి.

పి. ఎస్. పి. కార్యవర్గం అసమ్మతి తీర్మానం

వ్యాఖ్యానించడానికి అశోక్ మెహతా వైముఖ్యం

ఏక్యరాజ్య సమితి సెప్టెంబరు 27: భారత ప్రణాళికా సంఘంలో తాము ఉపాధ్యక్షుడుగా చేరుతున్నందుకు అసమ్మతి సూచిస్తూ ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం చేసిన తీర్మానం పై వ్యాఖ్యానించడానికి ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ అశోక్ మెహతా నేడు నిరాకరించారు.

అయితే శ్రీ మెహతా పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ, తమ ఉద్దేశ్యాలు మారవనీ, భారతదేశానికి తిరిగి వెళ్లిన వెంటనే ప్రణాళికా సంఘంలో చేరగలమనీ చెప్పారు.

సమితి సర్వ ప్రతినిధిసభ సమావేశంలో భారత ప్రతినిధిగా పాల్గొనేందుకు శ్రీ మెహతా ఇక్కడకు వచ్చారు. ఆర్థిక, సమస్త రాజ్యాల సమస్యల పరిశీలనకు ఏర్పాటైన సమితి ఉప సంఘాలలో ఆయన భారతదేశం ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు. నవంబరు మాసాంతానికి గాని, డిసెంబరు ప్రారంభంలోగాని తమ పని పూర్తి చేసుకుని స్వదేశానికి తిరిగి వెళ్లగలమని ఆయన ఆశిస్తున్నారు.

పి. ఎస్. పి. కార్యదర్శి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27: సమితి ప్రతినిధివర్గం సభ్యత్వాన్ని, ప్రణాళికాసంఘం ఉపాధ్యక్ష పదవిని ఆమోదించడానికి శ్రీ అశోక్ మెహతాను ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం అభిశంసించిం దంటూ కొన్ని పత్రికలలో పడినవార్తలు "యథార్థం" కాదని ఆపార్టీ కార్యదర్శి శ్రీ ప్రేమ్ భాషీన్ నేడు అభివర్ణించారు.

"ఈ పదవులను ఆమోదించటం, భోపాల్‌లో పార్టీ ఆమోదించిన తీర్మానానికి విరుద్ధంగా ఉన్నప్పటి మాత్రమే జాతీయ కార్యవర్గం అభిప్రాయపడింది." ఆ విలేఖరి నేడు ఇక్కడ విడుదలచేసిన ప్రకటన తెల్పుతోంది.

శ్రీ మెహతా ఆ పదవులను ఆమోదించినందుకు అసమ్మతి సూచిస్తూ ప్రవేశపెట్టబడిన తీర్మానానికి వచ్చిన ఓట్ల విషయంలో పత్రికలలో రకరకాల అంకెలు కనిపించాయన్నారు. ఈ సందర్భంలో అవసరమైన గంద్రగోళాన్ని నివారించేందుకు ఓట్ల వివరాలు తెల్పటం వాంఛనీయంగా తోచింది. తీర్మానానికి అనుకూలంగా 14 ఓట్లు, ప్రతికూలంగా 5 ఓట్లు వచ్చాయి." అని ఆయన వివరించారు.

బెంగుళూరులో కలరా

బెంగుళూరు, సెప్టెంబరు 28: బెంగుళూరులో కలరాసోకి నిన్నొక్కరోజునే 10మంది మరణించారు. నగరంలో నిన్న మొన్న 18 మందికి కలరాసోకిందని కార్పొరేషన్ అధికారులు తెలియజేశారు.

కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక' సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు,	జిల్లా
తాండూరు	హైదరాబాద్
అత్మకూరు	అనంతపురం

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

దక్షిణ రైల్వే

డిపాజిట్ లేకుండా ఈ రైల్వేమీద సీజన్ టిక్కెట్లు జారీ చేయు విషయమై

1963 అక్టోబరు 1 వ తేదీనుండి, డిపాజిట్టు తీసికొనకుండా రైలు ప్రయాణంచేయుటకు సీజన్ టిక్కెట్టు జారీ చేయబడును.

1963 అక్టోబరు 1 వ తేదీకి ముందుగా జారీ చేయబడిన సీజన్ టిక్కెట్టు రిన్యూచేసికొనవలసి వున్నయెడల, కాలదోషము లేదికి దరిమిలా మూడు దినములోగానవేసికోవలెను. కొత్త సీజన్ టిక్కెట్టు జారీ చేసేటప్పుడు, పాత సీజన్ టిక్కెట్టుకై కట్టబడియున్న డిపాజిట్టును, కొత్తటిక్కెట్లయొక్క వార్షిక క్రింద జమ కట్టుకొందురు. కొత్త సీజన్ టిక్కెట్టు,పాత సీజను టిక్కెట్టు కాలదోషం పట్టిన మరుదినమే దీనుండి పనికి వచ్చునట్లు చేయగోరువెడల, ఈ సీజను టిక్కెట్లు కాలదోషము పట్టుదినమున లేక పట్టిన మరుదినమున రైల్వే వారికి అప్పగించవలెను. అటుపైన ప్రస్తుతపు సీజను టిక్కెట్లు డిపాజిట్టు వారను యివ్వబడవు.

1963 అక్టోబరు 1 వ తేదీన లేక అటు తరువాత డిపాజిట్టు లేకుండా జారీ చేసే సీజను టిక్కెట్టు, వెలవారి టిక్కెట్లయిచో ఒక వెల కాలమున్నూ, మూడు మాసముల టిక్కెట్లయిన, మూడు వెలల కాలమున్నూ అమలులో వుండగలవు. ఈ టిక్కెట్టుకు కాలదోషమయిన తరువాత మూడు రోజుల రాయితీ కాలము వుండదు. కాబట్టి కాలదోషమైన తరువాత ఈ సీజన్ టిక్కెట్టుతో ప్రయాణము చేయుచూ ట్టు యెవరైనా కనుగొనబడినచో, వారు టిక్కెట్టు లేని ప్రయాణీకులుగా భావించబడి, నిబంధనప్రకారము శిక్షింపబడుదురు.

1963 అక్టోబరు 1 వ తేదీన, అటుపైన జారీ చేయబడు సీజన్ టిక్కెట్టు, కాలదోషము పట్టువాడు, సాధారణ టిక్కెట్లవలె, గేటువద్ద వుండు టిక్కెట్టు కలెక్టర్ల వద్ద యివ్వవలెను.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,
25-9-'63 | మద్రాసు-3.

* వర్గ ప్రకటనలు *

మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపతి డాక్టర్ల రిజిస్ట్రేషనుకు హామీరోగాని ఇంగ్లీషులోగాని వ్రాయండి: Board of Homoeopathic Practitioners, Punjab, FAZILKA (Punjab).

యంత్రములు, విడి భాగములు

మోర్సు వెల్డింగ్ హౌస్, యు ఎస్. ఎ. వారి సాంకేతిక విధానము క్రింద తయారైన 6, 8&10 SWG లో "POWERARC" మైల్డ్ స్టీల్ వెల్డింగ్ ఎలక్ట్రోడ్స్ లభించగలవు. వివరములకు: షా ఇంజనీరింగ్ కం॥ 334/1, తంబుచెట్టి వీధి, మద్రాస్-1.

బెయిరింగు

మంచి ఉద్యోగ అవకాశములుగల టెలిగ్రాఫిస్టులుగను, సిగ్నలర్లుగను, ఆఫీస్టెంటు స్టేషన్‌మాస్టర్లుగను, టెలిఫోను ఆపరేటర్లుగను బెయిరింగు యివ్వబడును. Prospectus & application form కు 25 np. పంపవలెను, స్థానం: 1957. A. T. & W. T. College, Pothurivari thota, Guntur-1.

FOR SALE

ABOVE Ten Acres of Casuarina Trees, seven-year growth, may be seen in the Ramapatnam Seminary Compound, thirteen miles from Kavali between Monday and Saturday. Bids will be accepted through the Fifteenth of October. The Following Articles and Several Other Articles may also be purchased at Ramapatnam Seminary: Remington Adding Machine; Public Address System Horns; Bicycles; 35 mm. Slide Projector; Typewriter; Singer Sewing Machine; Gramophone; and a Two wheel, One-Ton Trailer. Ramapatnam Seminary, Ramaptnam, Nellore Dist.

సి.పి.డబ్ల్యు.డి., బొంబాయి

క్రింద తెలిపిన వాటికై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలెక్ట్), ఫుడ్ స్టోరేజ్ ఎలెక్ట్రికల్ డివిజన్, సి.పి.డబ్ల్యు.డి, సాదిల్ చేంబర్, 40, కొవాస్‌జి పటేల్ వీధి, బొంబాయి-1 వారిచేత టెండర్లు తెరువబడు తేదీని 20-9-63 నుండి 10-10-63 వరకు పొడిగించడమైనది.

1. కొత్తగా పడ్డగల సెంట్రల్ వేర్ హౌస్‌లోని 2 వెంబర్ల గొడవున్నకు లోపలి భాగమున ఎలెక్ట్రిక్ వసతులు యేర్పరచుట. ఎస్టిమేటు సొమ్ము రు. 7,879/- పూర్తి చేయవలసిన కాలం: 4 వెలు. ధరావత్తు సొమ్ము రు. 197/-

2. కుంబకోణం వద్ద 2 గొడవునులకు పై విధముగా పనులు చేయుట. ఎస్టిమేటు సొమ్ము: రు. 8,802/- పని పూర్తిచేయవలసిన కాలం: 4 వెలు. ధరావత్తు సొమ్ము: రు. 220/-

3. పైజాగ్ పిసెన్. వి. వద్ద అహార ధాన్య గొడవునులకు లోపలి భాగమునందు ఎలెక్ట్రిక్ వసతులు యేర్పరచుట. ఎస్టిమేటు సొమ్ము: రు. 10,204/- పని పూర్తిచేయవలసిన కాలం: 4 వెలు. ధరావత్తు సొమ్ము: రు. 255/-

4. గుంటూరు వద్ద 2 వెంబర్ల గొడవునులకు పై విధముగా పనులు చేయుట. ఎస్టిమేటు సొమ్ము: రు. 10,117/- పని పూర్తిచేయవలసిన కాలం: 4 వెలు. ధరావత్తు సొమ్ము: రు. 253/-

5. త్రివేండ్రం వద్ద 2 వెంబర్ల గొడవునులకు పై విధముగా పనులు చేయుట. ఎస్టిమేటు సొమ్ము: రు. 27,222/- పని పూర్తి చేయవలసిన కాలం: 5 వెలు. ధరావత్తు సొమ్ము: రు. 681/-

6. వరంగలు వద్ద 2 వెంబర్ల సెంట్రల్ వేర్ హౌస్‌కు పై విధంగా పనులు చేయుట. ఎస్టిమేటు సొమ్ము: రు. 7,142/- పని పూర్తి చేయవలసిన కాలం: 2 వెలు. ధరావత్తు సొమ్ము: రు. 179/-

టెండరు ఫారములు మరియు షరతులు కావలసినవారు ఆయిటం 3 నుండి 5 వరకు ఒక్కొక్కదానికి రు. 5 వంతునను, ఆయిటం 1, 2 మరియు 6 లకు ఒక్కొక్కదానికి రు. 2 వంతునను చెల్లించి, సైటధికారి ఆఫీసు నుండియు మరియు లసిస్టెంటు యింజనీరు (ఎలెక్ట్రికల్), ఫుడ్ స్టోరేజి ఎలెక్ట్, సబ్ డివిజన్, సి.పి.డబ్ల్యు.డి., మద్రాసు-10 వారి ఆఫీసునుండియు 8-10-63 తేదీలోపల ఆఫీసు పని చేయు దినములో పొందవచ్చును. (ఈ సొమ్ము తిరుగుబడ రాదు.) ఇదివరకే దీనికు సైనను కొటేషన్ వంపిన కంట్రాక్టర్లు ఆ పనికి టెండరు అర్థరేటులో పొందగలరు. ఇతర షరతులు మారూలే.

DA-XI (1050)/63

కావలెను

మా "కాశ్మీర్ బ్యూటీ" తీలెలను విరామ కాలమందు విరివిగా విక్రయించి రు. 200/- సంపాదించండి. వివరాలకు: Verma & Co, (S.A.M), Matia Mahal, Delhi-6.

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులతో మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డరు బుక్ జేయుటకు ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్ యివ్వబడును. వెలలు 50% తగ్గించబడినవి. వ్రాయండి. Ajanta Art Calendar Mfg. Co. Post Box No. 255, Madras-1

మా 1964 క్యాలెండర్లకు అనుభవము గల ఏజెంట్లు కావలెను. చాల చౌకయైన రేట్లు. అందమైన డిజైన్లు. వివరాలకు వ్రాయండి. Sivakasi Calendar Co., P.B. 1775, Madras-1.

వైద్యగ్రంథము

శిశువు - శిశురక్షణ ఇందు శిశువ్యాధులు ఆరోగ్య ఆహారవిహారములు, చికిత్సలు, అంగ్ల, ఆయుర్వేద హోమ్యోపతులందు తెలుపబడెను. వి.పి.లో రు. 2-30. డా॥ వి. సత్యారావు, LIM., కె. కోటపాడు, విశాఖజిల్లా.

వైద్యము

నత్తియుందా? డా సూరత్‌కర్ "ఆంటి స్టామర్‌సెట్" వాడి చక్కగా మాట్లాడండి. అనేకులు లాభపడ్డారు. Ramakant Bros, 480 Shanwarpeth, Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

భారత విమానదళమునకు వైమానికుల ఎన్నిక

భారత విమానదళములో వైమానికులను చేర్చుకొనుటకై అభ్యర్థులను యెంచుకొనబడును.

వయస్సు: వైమానికుడుగా చేర్చుకొనునాటికి అభ్యర్థి 17 నుండి 20 సంవత్సరముల మధ్య వయస్సులో వుండవలెను.

అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్ష పూర్తి చేసియుండవలెను. సాంకేతిక వృత్తులకు సైన్సు, మేథమేటిక్స్ చదివి వుండవలెను.

శరీరక స్థాయి: ఎత్తు 5 అడి అంతకు పైన, 30" పైబడిన ఛాతీ కొలత, విస్తరించిన 32" ఉండవలెను. బరువు 105 పౌరులకు తక్కువ ఉండరాదు. చూపు, వినికి, ఆరోగ్యస్థితి సాధారణ స్థాయిలో నుండవలెను.

అభ్యర్థుల ఎన్నిక: రిక్రూటింగ్ ఆఫీసరుచే యివ్వబడు తగుమైన పరీక్షలందు వెగ్గుటపై ఆధారపడి యుండును.

అర్హులైన అభ్యర్థులు తమ స్వంతఖర్చు మీద స్వయముగా ఎయిర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసు, నెం 1, ట్రాన్సిట్ పార్టు బ్రెయినింగ్ వింగ్, ఎయిర్‌ఫోర్స్ స్టేషన్, బీగంపేట, వద్ద ప్రతి సోమవారము ఉదయము 7-30 గంటలకు ఈ క్రింద తెలిపిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావలెను.

(i) ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్టు (మెట్రిక్/ఎస్. ఎస్. ఎల్. సి./ఎస్. ఎస్.సి.)

(ii) గజిటెడ్ ఆఫీసరు, హెడ్ మాస్టరు, లేక ప్రిన్సిపాలచే సంతకము గల కేరక్టరు సర్టిఫికేటు, గడచిన ఆరు నెలలలోగా పొందినది.

అభ్యర్థులు ఈ క్రింది స్థలములలో కూడా ఆయా తేదీలలో పరీక్షింపబడెదరు:

1. ఎంప్

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ ఆశ్వయుజ
శుద్ధ ఏకాదశి

1963 సం॥ సెప్టెంబరు 29 ఆదివారం
ఆశ్వ॥ ఏకాదశి సా. 7-47; శ్రవణం సా. 5-56; వర్జ్యం రా. 9-50 ల 11-24 కు.

అ॥ ద్వాదశి సెప్టెంబరు 3 సోమవారం
సో॥ ద్వాదశి సా 6 22; ధనిష్ట సా. 5-18; వర్జ్యం రా. 12-5 ల 1-35 కు.

ఆంధ్రపత్రిక

ఒడులేయవి యొరింపిన
వరవర యప్రియము లన మనంబునకగు దా
వొరుంకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మవథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ ఆశ్వయుజ
శుద్ధ ఏకాదశి
ఆదివారం

గ్రామోద్యోగులు

కొద్దో గొప్పో జీత భత్యాలు పెంచడం మూలంగా ఇటీవల కొంతకాలంపాటు సద్దు మణిగిన గ్రామోద్యోగుల ఆందోళన తిరిగి తల ఎత్తింది. గ్రామోద్యోగులు చెబుతున్న కారణాలనుబట్టి ఈసారి ఈ ఆందోళనకు బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానిదేనని అనిపించడంలో తప్పులేదు.

గ్రామోద్యోగుల వారసత్వపు హక్కును కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినదిలగాయతూ, తమ పదవులను గురించి గ్రామోద్యోగులలో ఏర్పడిన భయ సందేహాలను పోగొట్టే బదులు, వాటిని మరింత ఎక్కువచేసేట్లు ప్రభుత్వం లేనిపోని జి. వోలను జారీ చేయడము, ఆ జి. వోలను తప్పనిసరిగా తీసుకుని స్థానిక అధికారులు గ్రామోద్యోగులపై జులుం సాగించడం ఇప్పటి ఈ ఆందోళనకు ముఖ్య కారణం. సుప్రీంకోర్టు గ్రామోద్యోగుల వారసత్వమును కొట్టివేసిందే గాని ఇప్పుడు ఉద్యోగాలలో ఉన్నవారి ఉద్యోగాలు ఖాయం కావనిగానివారినితొలగించాలని గాని చెప్పలేదు. అలాంటప్పుడు రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1950 జనవరి 26 నుంచీ గ్రామోద్యోగుల పదవులు తాత్కాలికమని, వీలునుబట్టి మూడు నెలల కొకసారి రిన్యూ చేయవచ్చని ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేయడంలో అర్థమేమిటని గ్రామోద్యోగు లడిగే ప్రశ్న చాలా సమంజసంగా ఉంది. ఇటువంటి ఉత్తర్వులవల్ల స్థానిక అధికారుల ఇష్టాయిష్టాలను బట్టి ఎవరి ఉద్యోగం ఎంతకాలం ఉంటుందో, ఎవరిది ఎప్పుడు ఊడిపోతుందో తెలియని అయోమయస్థితి ఏర్పడుతున్నదంటే అది సహజం. గ్రామోద్యోగి వ్యవస్థలో అయోమయంతో కూడిన ఇలాంటి అవ్యవస్థను ఎందుకు తెచ్చిపెట్టారో తెలియదు. ఇందువల్ల గ్రామోద్యోగులకన్నా, ప్రభుత్వ పరిపాలనకే ఎక్కువ చెడుపు వాటిల్లుతుంది.

రాజ్యాంగాన్ని సవరింపచేసి, వారసత్వాన్ని పునర్నిర్మించడం తమ చేతగాదనుకుంటే, గ్రామోద్యోగులందరినీ ఆయా ప్రభుత్వోద్యోగులుగా పరిగణించి, ప్రభుత్వోద్యోగులమాదిరి జీతభత్యాలు నిర్ణయించడం, ఇతర సదుపాయాలన్నీ కల్పించడం ప్రభుత్వ విధి. అలాకాక పని విషయంలో ప్రభుత్వఉద్యోగులుగాను, జీతభత్యాలు సదుపాయాల విషయంలో పార్టుటైం ఉద్యోగులుగానూ పరిగణించడం బేసబబు కాదా? అన్నప్రశ్నకు ప్రభుత్వం ఇవ్వగల సమాధానమేదీ లేదు. రాష్ట్రంలో గల 98 వేల మంది గ్రామోద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి జీతభత్యాలు నిర్ణయించాలంటే కోట్లకొలదీ డబ్బు కావాలి; ఇదెలాగూ ప్రభుత్వం భరించగలిగేది కాదు. ఆ సంగతి గ్రామోద్యోగులకుకూడా తెలుసు. వారు కోరేదల్లా ఇప్పుడు గ్రామోద్యోగులుగా ఉన్నవారిలో లేనిపోని భయాందోళనలు రెచ్చకొట్టవద్దనే.

తమ కివ్వవలసిన బకాయిలు ఇవ్వకపోగా మామూలుగా ఇచ్చే జీతభత్యాలను కూడా స్థానిక అధికార్లు చిత్తంవచ్చినట్లునిలుపు చేస్తున్నారని, విచారణ లేకుండా శిక్షణ చర్యలు తీసుకుంటూ, జుల్మానాలు విధిస్తున్నారని గ్రామోద్యోగుల ఫిర్యాదు. చాలీచాలని జీతాలతో బ్రతుకు సాగించే గ్రామోద్యోగులకు జీతాలు నిలపడం లేదా జుల్మానాలు విధించడం అక్రమం.

మొత్తంమీద ఇప్పుడు గ్రామోద్యోగుల ఆందోళనకు సంబంధించిన సమస్యలు కేవలం వృత్తికి, వృత్తి నిర్వహణకు చెందినవే గనుక పరిష్కారదుసాధ్యమైనవికావు. వీటి పరిష్కారానికి డబ్బుతో కూడా నిమిత్తంలేదు. కావలసినదల్లా, వారి కష్టనిష్ఠురాలను సానుభూతితో అర్థం చేసుకొనడం మాత్రమే. రేపు 30 వ తేదీన విశాఖపట్టణంలో జరిగే రాష్ట్ర గ్రామోద్యోగి సంఘం మహాసభలో రెవిన్యూమంత్రి, న్యాయశాఖ మంత్రి పాల్గొంటున్నారు. గ్రామోద్యోగుల ఇబ్బందులను, వారి సమస్యలను మంత్రులిరువురు సమగ్రంగా అవగాహన చేసుకొని ఇక ఎటువంటి ఆందోళనకు ఆస్కారం లేకుండా శాశ్వత పరిష్కారాన్ని సాధించగలరని ఆశించవచ్చు.

వనమహోత్సవం

విజయవాడను సౌందర్యవంతం చేయడానికి, చేనవి ఎండలకు నగరవాసులు తట్టుకోడానికి వీలుగా కనకదుర్గ కొండమీద వనమహోత్సవం ప్రారంభంచేశారు. ఈకార్యక్రమాన్ని రెండుమూడు దశలలో అమలు జరపదానికి ఏర్పాట్లుచేసుకొని దాన్ని నిర్వహించే నిమిత్తం 3½ లక్షల రూపాయలు ఖర్చుపెట్టాలనుకుంటున్నారు. పట్టణానికి ఒకవైపుమాత్రమే ఇట్టి ఏర్పాటుచేసి లాభం ఏమిటి? విజయవాడచుట్టూ కొండలే. అందువల్ల నగరంచుట్టూకూడా ఈవిధమైన వనమహోత్సవంలాంటిది అవసరమవుతుంది.

అయితే విజయవాడకు సమకూర్చవలసిన ప్రథమ సౌకర్యం ఇప్పుడు ఇదేనా అనే ప్రశ్నకూడా వస్తుంది. ఇప్పటికి కొన్ని ఏండ్లుగా మంచినీటి కొరతతో నగరం అల్లాడిపోతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో రాజధానితర్వాత అతిప్రసిద్ధమైన పట్టణం ఈ అవస్థకు గురిఅవుతూవుండడం విచారకరమైన విషయం. అంతేగాక, నగరంలో మురుగునీటి పారుదల సౌకర్యాలు ఎంతమాత్రంలేవు: అందువల్ల పట్టణం యావత్తూ తళ్కలంగా తయారైపోయింది. కాబట్టి ప్రభుత్వం ముందు విజయవాడను అంతః శుద్ధి చర్యించి, తర్వాత బాహ్యసౌందర్యసంబంధమైన ఏర్పాట్లకు పూనుకోవడం మంచిది. ఏమైనా ఇప్పుడు రెండు బాహ్యాసౌందర్యాభివృద్ధి పథకాలను చేపట్టారు గనుక వాటిలోపాటే నగరంలో నీటి కొరతను తీర్చే కార్యక్రమాలను, నగర పారిశుద్ధ్యాభివృద్ధి కార్యక్రమాలనుకూడా త్వరితంగా అమలుజరపడానికి పూనుకోవడం యుక్తం.

ద. వియత్నాం జాతీయ శాసనసభ ఎన్నికలు

ప్రశాంతంగా సమాప్తం

సైగాన్, సెప్టెంబరు 27: 123 స్థానాలుగల దక్షిణ వియత్నాం జాతీయ శాసనసభకు నేడు జరిగిన ఎన్నికల సందర్భంలో తీవ్రమైన సంఘటనలేవీ తటస్థించలేదుగాని, ఓటింగు అశించినంత మున్మరంగా జరుగలేదని రేడియో వార్తలు తెల్పుతున్నాయి.

అభ్యర్థులందరూ ముందుగా ప్రభుత్వ ఆమోదం పొందినవారే, అధ్యక్షుడు శ్రీదీన్ జం సోదరుడు, ప్రధాన సలహాదారుడు అయిన శ్రీ దీన్‌ను, ఆయన భార్య శ్రీమతిని వహించినవారు అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికయ్యారు.

ఓటింగ్ బ్లాకులలో అభ్యర్థుల నిర్ణయానికి ప్రభుత్వం, ప్రతిపక్షం అన్నభావానికి ఎట్టి సంబంధంలేదు గాబట్టి, జాతీయ శాసనసభలో ఏపార్టీ అధికారంలో ఉంటుందన్న సమస్యేలేదు.

అమెరికా రక్షణమంత్రి శ్రీ రాబర్ట్ మెక్‌నమారా వచ్చత్రం దక్షిణ వియత్నాంలో పర్యటిస్తున్నారు. ఆయన ఆదివారంనాడు అధ్యక్షుడు శ్రీ దీన్‌జంను కలుసుకుంటారు. అనంతరం ఆమెరికాకు తిరిగివెళ్లి అధ్యక్షుడు శ్రీ కెనెడీకి ఇక్కడ సైనిక పరిస్థితి వివరిస్తారు.

శారీరకశ్రమను విద్యార్థులు గుర్తించాలి

ఉపరాష్ట్రపతి హితవు

(న్యూఢిల్లీ, సెప్టెంబరు 27: మేధాశక్తి సక్రమ వికాసానికి కష్టించి పనిచేయడం అవసరమని ఉపరాష్ట్రపతి శ్రీ జకీర్‌హుస్సేన్ నేడు సూచించారు.

ఫరీదాబాద్ వద్దగల అఖిలభారత గ్రామ సహకార సమాజ సంస్థ నిర్వహించిన సదస్సులో శ్రీ జకీర్‌హుస్సేన్ మాట్లాడుతూ దేశం పురోభివృద్ధి చెందాలంటే ప్రతి విద్యార్థి శారీరకశ్రమ ఎంతో గౌరవప్రదమయినదిగా భావించాలని కోరారు. అది హోదాకు తక్కువని భావించడం పొరపాటని చెప్పారు. మారుతున్న సమాజంలో పాత కొత్త విద్యావిధానాల మేలు కలయిక ఎంతయినా అవసరమన్నారు. ప్రాథమిక విద్య సరిగా అమలు జరగడంలేదని, అసలు నేటి పాఠశాలలో దానిని ప్రవేశపెట్టనేలేదని కనుక అది విఫలమయిందనడానికి వీలులేదని చెప్పారు. విద్యావిధానంలో దానిని అంతర్భాగం చేయాలేగాని కొద్ది పాఠశాలల్లో ప్రయోగం చేసి తిప్పివేయడం తగదనికోరారు. శాసన నిర్మాణ, న్యాయ, కార్యశాఖలు వేరువేరని ఒకదాని విధులను మరొకటి చేయలేదని చెప్పారు. పంచాయతీరాజ్యంపై నిర్బంధాలు తగవని, ప్రాంతభేదాలతో పలహా, తోడ్పాటు అవసరమని వివరించారు.

జోసెఫ్ నెథెనియల్ గ్రీన్
(జానియర్)
[న్యూఢిల్లీలోని అమెరికన్ రాయబార కార్యాలయంలో కొత్తసలహాదారుగా ఇటీవలే నియమితులైనారు]

జకర్తా - టోక్యో ఆర్థిక సంబంధాలు

సుకర్నోతో ఇకేడా చర్చలు

జకర్తా, సెప్టెంబరు 27: జపాన్ ప్రధాని హయాతో ఇకేడా నేటి ఉదయం ఇండోనీసియా అధ్యక్షుడు సుకర్నోను కలుసుకొని ఉభయ దేశాలమధ్య ఆర్థిక, వర్తకసంబంధాల గురించి మాట్లాడారు.

రెండున్నరగంటలసేపు జరిగిన ఈ సమావేశానంతరం శ్రీ సుకర్నో, 'ఆర్థిక సంబంధాలగురించి, ప్రస్తుత అంతర్జాతీయపరిస్థితికి సంబంధించిన ఇతరవిషయాలగురించి, 'హృదయాలు విప్పి' మాట్లాడుకొన్నామని పత్రికల వారికి చెప్పారు.

పత్రికా రచయితల వేతన సంఘం

బొంబాయి, సెప్టెంబరు 27: పత్రికా రచయితలకు వేతనసంఘం ఏర్పాటుచేసే విషయమై వారంరోజులలో ప్రకటన వెలువడగలదని కేంద్ర కార్మిక—సరఫరాలమంత్రి శ్రీ కైనుభాయ్ పటేల్ నేడు విమానాశ్రయం వద్ద విలేకరులతో చెప్పారు. యజమానులు, పత్రికా రచయితల ప్రతినిధుల పేర్ల వివరాలకోసం ప్రభుత్వం ఎదురుచూస్తోందని అన్నారు. శ్రీ పటేల్ నేడు ఢిల్లీవెళ్లారు.

దేశరక్షణకృషి నిరంతరం సాగాలి

చైనా దురాక్రమణ జాతిని మేల్కొల్పిందని చవాన్ ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 27: "దేశరక్షణ కృషి ఒకటి రెండు సంవత్సరాలతో ముగిసేదిగాదు. అది నిరంతరం సాగుతూ వుండవలసిందే"నని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ చెప్పారు.

మహారాష్ట్రి మండల్, మరాఠీ సాహిత్య పరిషత్‌ల సన్మానసభలో మాట్లాడుతూ "రక్షణకృషి ఒక మహాయాత్ర" అన్నారు.

సత్కారసభ జరిగిన తిలక్ స్మారకమందిరం జనంతో కిటకిట లాడిపోయింది. శ్రీ చవాన్ మొదట మరాఠీలో తరువాత సభికులకోరికపై హిందీలో మాట్లాడారు.

చైనా దురాక్రమణ గూర్చి మాట్లాడుతూ భారతదేశంపై సమగ్ర దాడి జరిగిందని అయితే ఆ దురాక్రమణ జాతిని మేల్కొల్పిందని, ఇకముందు అప్రమత్తతతో వుండగలదని రక్షణమంత్రి అన్నారు.

"రక్షణకృషి అంటే నరహంతకులతో సైన్యాన్ని వుంచడము, సైన్యములో జవాన్ని చేర్చుకోవడముగాదు. దేశం ఆర్థికంగా, సాంకేతికముగా బలపడాలి. ఇది ఒకవ్యక్తికి గాని, పార్టీకిగాని సాధ్యమయ్యే పని గాదు. ప్రజలంతా కష్టపడి పనిచేయాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలపై నూతన బాధ్యతలు ఏర్పడినాయి. చైనా దురాక్రమణవలన ఆత్మ విమర్శ, ఆత్మ పరిశోధనకు అవకాశము లభించింది. ఎక్కడ తప్పులు చేశామో చూడాలి." అని శ్రీ చవాన్ చెప్పారు.

తిలక్ మందిరంవద్ద శ్రీ చవాన్‌కు మహారాష్ట్రిమహిళలు పంచదాయ వద్దతిని తిలకము దిద్ది స్వాగతముచెప్పారు. అనేకసంస్థలు తరఫున పూలమాలలు సమర్పించబడినవి.

శ్రీ చవాన్ ఇలా చెప్పారు: "రక్షణశాఖను చేబట్టేముందు చైనావాయుఎందుకువచ్చినట్లు, వెళ్లినట్లు అనే సందేహమువచ్చింది. సమాధానముకూడా దొరికింది. "సంపూర్ణ విజయం కోసము తనను తాను తెలుసుకొనుటయేగాక శత్రువునకూడా అర్థముచేసుకోవాలని రెండు వేలసంవత్సరాలక్రిందట ఒక చైనావేదాంతి చెప్పారు. చరిత్రపునరావృతము అవుతుందనే నమ్మకముతో చైనా దురాక్రమణచేసింది. దురాక్రమణవల్ల దేశము ఛిన్నాభిన్నమై నష్టపోతుందని ఆశించారు. దురాక్రమణకు ముందు దేశంలో జాతీయ సమైక్యతా నినాదము వ్యాపించింది. ఇదే సమయం అనుకున్నారు చైనావారు అయితే ప్రజలంతా ఒక్కటిగా నిలబడ్డారు. చైనా నవభారతమును ఎదుర్కొనవలసివచ్చింది.

భారతదేశం ఈనాడు రాజాంక్రింద లేదా ఒక ప్రాంతము, మతము, భాషలవారిక్రింద లేదు. దేశాన్ని ఈనాడు 40 కోట్లమంది ప్రజలు పాలిస్తున్నారు. ఈ పరిపాలన ఒకటి రెండుశతాబ్దాలు గాక అచంద్రార్కము నిలిచి వుండగలదు."

చైనాయుద్ధధోరణి

—కొన్ని కారణాలు

శ్రీ ఎన్. రామన్

కమ్యూనిస్టు చైనాను ప్రపంచరాజ్యాలన్నీ చేరి ఒక్కటికంటే యుద్ధోన్మాది అని ఎందుకంటున్నాయి? చైనా తమ రాజ్యాలలో విద్రోహకార్యకలాపాలను రెచ్చగొట్టేందుకూ లేక అంతర్జాతీయరంగంలో చైనా చర్యలు తమ భద్రతకు విఘాతం చేసేనందుకా?

చైనా రివిజనిస్టు అవతరించి రెండేళ్ళు ముగిశాయో లేదో కమ్యూనిస్టుచైనా 'పరంపరీర్లు' యుద్ధపీడిత ప్రాంతమైన కొరియాలోకి చొచ్చుకుని వచ్చారు. సమితి చైనాను 'దురాక్రమణదారు' అన్నది. అవదాన్ని సవరించాలని భారత్ అభ్యర్థించినప్పటికీ సమితి వినలేదు.

కొరియా యుద్ధం చైనీయుల సామ్రాజ్య విస్తరణకాంక్షను పెంచింది. ఇండో—చైనాలో చెలరేగుతున్న సంఘర్షణను ప్రజ్వలింపజేయటానికి చైనా ప్రయత్నం చేసింది. కాని భారతదేశం [illegible] ఇండో—చైనాకు సంబంధించిన జినీవా ఒప్పందం కుదరటంతో, చైనీయుల మాయోపాయాలు సాగలేదు.

టిబెట్ గాథను పరికిస్తే చైనీయులు అదే పాచికను భారత్‌పై ప్రయోగించటానికి నిశ్చయించుకుని టిబెట్‌లో నాందీ ప్రస్తావన జరిపినట్టు స్పష్టమవుతుంది.

ఈ విషయాన్ని తర్వాత జరిగిన సంఘటనలు ఋజువుచేశాయి. దేశాలతో స్థానికంగా అల్లర్లు రేపి ప్రపంచశాంతిని భగ్న పరచాలనేది చైనీయుల తీరని కోరిక. అందుకు వారు చేసిన ప్రయత్నాలు బూడిదలో పోసిన పన్నీరయ్యాయి. ప్రపంచప్రజలందరూ క్రమేపీ శాంతిని అధికంగా కాంక్షిస్తున్నారు. యుద్ధాన్ని బహిష్కరించే దిశలో ఒక ఒప్పందం అగ్రరాజ్యాలమధ్య కుదరాలంటూ పట్టుడి చేస్తున్నారు. ఈ పరిణామం చైనీయులకు ఎంతమాత్రం ఇష్టంలేనిది.

భారతదేశంతో సంఘర్షణకు దిగి వెనుకకు మళ్ళుతున్న చైనాసైన్యానికి చక్కని పరిస్థితి ఎదురైనది. ఆ సమయంలో క్యూబాసమస్య (సమాదకరంగా తయారవుతున్నది. ఈ విషం రాజుకోవటానికి చైనా కమ్యూనిస్టునాయకులు చేయగలిగినదంతా చేశారు. ప్రపంచంలో మరో యుద్ధాన్ని తెచ్చిపెట్టి ఆ పర్వతాశనంలో చేజిక్కిన లాభాలను అందుకుందామని చైనీయులు లోలోన అభిలషించారు.

కాని వారి ఎత్తు పనిచేయలేదు. భారతదేశం, ఇతర శాంతికాముక రాజ్యాలు చైనాకు బద్ధవైరులుగా నిలబడటంతో క్యూబా సమస్య చాలా తొందరగా పరిష్కారమైనది. చైనీయులు [illegible] విఫలమై పోవటం మాత్రమేకాదు, మరికొంత అనర్థంకూడా మీదకు వచ్చింది. శాంతికాముక రాజ్యాలతో సంబంధాలను పాడుచేసుకున్నాక కమ్యూనిస్టురాజ్యాలతో వారికున్న సంఘర్షణ కూడా బట్టబయలు కాజొచ్చింది. అదేకాదు కమ్యూనిస్టు చైనాకు జీవన్మరణ సమస్యలాంటి యుద్ధం, శాంతి విషయాలలో వారి వైఖరి ఎటువంటిదో బైటపడింది.

మాస్కోసంధిని ప్రపంచ రాజ్యాలన్నీ మెచ్చుకున్నాయంటే అని చైనాను ఏకాకిని చేసినట్టు భావించారు.

చైనా పాలకులు ఇటువంటి వైఖరిని వహించటానికి ముఖ్యంగా నాలుగు కారణాలున్నాయి. అవి వారు అనుసరిస్తున్న పాత పద్ధతులు, సిద్ధాంత విభేదాలు, ఆర్థిక స్థితిగతులు, అంతరంగిక పరిస్థితి.

"ఏ సమస్యనైనా యుద్ధంతో మాత్రమే పరిష్కరించుకోవాలనే బాధ్యతలు తెలియని రాజ్యం చైనా. వారు శాంతిని కాంక్షించరు. పెద్ద సైన్యాన్ని కలిగియున్న ఈ రాజ్యం ఇంచుమించు అమాటనే బైటికి అంటుంది." అని ప్రధాని శ్రీ నెహ్రూ నవంబరు 8, 1962న అన్నారు. 30 ఏళ్లకు చైనా చైనా యుద్ధానికి తరిఫీదు పొందుతున్న దనీ ప్రజలలో యుద్ధ కాంక్షను రేకెత్తిస్తున్నదని ప్రధాని తెల్పారు.

నిరాయుధీకరణ అనవసరమని, అసాధ్యమని, ప్రతి అంతర్జాతీయ సమస్యను ఆయుధ ప్రయోగం ద్వారా పరిష్కరించుకోవాలని చైనీయులు బోధిస్తున్నారు.

శాంతియుత సహజీవన మనేస్తూ చైనాలో ఒక అర్థంలేని పదం. ఎందుకంటే ఆ పరిస్థితిలో వారు యుద్ధాన్ని ప్రారంభించే వీర్పాట్లను ఆపివేయుదురు. శాంతియుత సహజీవనం అంటే పరస్పర సహకారం, స్నేహభావాలతో జీవించటం అని అంగీకరించినట్టు చెప్పినా చైనీయులు దానిని మోసగించే ఎత్తుగా మాత్రమే ప్రయోగిస్తారు.

అయితే సామాన్యులకు యుద్ధం పట్ల మిది.

చైనా ఎలా సమకారాన్ని కల్గించగలుగుతున్నది? ఇందులో చైనా సిద్ధాంతాలకు సంబంధించిన ఆట ఆడుతుంది. యుద్ధం రాకతప్పదు. దానిని తప్పక ఆహ్వానించి తీరాలి. ఎందుకంటే యుద్ధం విప్లవాత్మకమైన పురోగమనానికి ప్రవేశ ద్వారాలను తెరుస్తుంది. మొదటి ప్రపంచ యుద్ధానంతరం సోవియెట్‌రష్యా తలెత్తలేదా? రెండవ ప్రపంచ యుద్ధంతో చైనాలో కమ్యూనిస్టు పాలన ఏర్పడలేదా? ఇంత లాభదాయకంగా ఉన్నప్పుడు యుద్ధాన్ని ఎందుకు వద్దనాలి? ఇదీ చైనా కమ్యూనిస్టులు సాగిస్తున్న ప్రచారంయొక్క సారాంశం.

ఈ ప్రచారంవల్ల చైనాకు రెండు లాభాలున్నాయి. ఒకటి చైనా నియంతలు తమ రాజకీయాభిలాషలను అనివార్యంగా తీర్చుకోవచ్చును. రెండవది ప్రజల దృష్టిని తాము పెడుతున్న కష్టాల నుండి మళ్ళించడం. పరిపాలనలోని లోటుపాట్లను కప్పిపుచ్చుకోవటానికే ఈ విప్లవాన్ని ఉద్దేశించారు.

ఆర్థికాభ్యుదయాన్ని సాధించటానికి పెకింగ్ తీసుకున్న చర్యలు పూర్తిగా వైఫల్యాన్ని పొందాయి. 'ప్రజా కమ్యూన్ల ఉద్యమం', 'ముందంజ' ఉద్యమం ('గేట్ లీప్ ఫార్వర్డ్') మున్నగునవి ప్రజలను కష్టాల పాలుచేయటానికి తప్ప మరెందుకూ పనికి రాలేదు.

కమ్యూనిస్టు చైనా పరిస్థితిని గూర్చి ప్రఖ్యాత రాజకీయ విశ్లేషకుడు శ్రీ వోల్టన్ ఆంబ్రోజ్ ఇలా అన్నారు: "చైనా ఆర్థిక స్థితి హీనదశలో ఉన్నది. 25 ఏళ్ళపాటు విదేశీ, పౌరయుద్ధాలు జరిగిన తర్వాత చైనీయులు గతంలో కన్నా నిరుపేదలుగా మారారు. చైనా ప్రభుత్వం 'యుద్ధక మ్యూనిజం' నేర్పుతున్నది. ప్రజా కమ్యూన్లు సైనిక పద్ధతులపై ఆధారపడిన సమిష్టి జీవన విధానంగా ఉన్నాయి. కార్మికులకు సిద్ధాంతరీత్యా హరి ఉత్పత్తినిబట్టిగాక వారి అవసరాలను బట్టి డబ్బు చెల్లించటం చూస్తే కమ్యూన్లు కమ్యూనిజానికి అడ్డదారి తప్ప వేరొకటి కావని తెలుస్తుంది. ఇది వినియోగదార్లకు నష్టకరం కాదు. ఇది సంతాపకరమైన కమ్యూనిజం. అందువల్ల చైనా పద్ధతి రష్యాకు చాలా కోపం తెప్పించింది.

చైనా విప్లవాన్ని కూకటి వ్రేళ్ళతో పెకిలించే స్థాయికి కమ్యూన్లు ఆర్థిక, రాజకీయమైన అల్లర్లను రేపినట్టు శ్రీ కార్‌డెల్జ్ అభిప్రాయపడ్డారు.

చైనా సోషలిజం తాలూకు అంతరంగిక శక్తులు శక్తి విహీనంగా ఉన్నాయని వారన్నారు. ఘోరమైన ఈ కమ్యూన్ల విధానం వలనమయ్యే సితికి చేరుకున్నట్లు [illegible] యొక్క ఆర్థిక దుస్థితి, కమ్యూన్ల తీవ్ర వైఖరి చేరి దేశంలో తిరిగి అభివృద్ధి నిరోధక శక్తులు తలెత్తే ప్రమాదాన్ని తీసుకురాగలవు.

కమ్యూన్ల ఏర్పాటులో ప్రజలు చేసిన అపూర్వమైన త్యాగాలను సమర్థించలేనికి చైనా నాయకులు ఒక కొత్త సిద్ధాంతాన్ని కనిపెట్టారని శ్రీ కార్‌డెల్జ్ అన్నారు. ఈ సిద్ధాంతం ప్రకారం వ్యక్తిగత సుఖాన్ని ఆశించటం 'సోషలిస్టు వ్యతిరేక వ్యక్తిత్వం.' మానవత్వాన్ని కలిగి ఉండటం 'వంచన'కు పాల్పడటం.

చైనాకున్న కష్టాలు కొల్లలు. సోవియెట్ కూటమి రాజ్యాలు, అంతర్జాతీయ కార్మికుల ఉద్యమం చైనాకు చాలా తక్కువ సహాయాన్ని ఇస్తున్నాయి. పశ్చిమ రాజ్యాలన్నీ చైనాను రాజకీయంగా వెలివేశాయి. ఆర్థికంగా ఎటువంటి సహాయం అందజేయలేదు. అందువల్ల చైనా నాయకులు దురాక్రమణతో కూడిన విదేశాంగ విధానంతో తమ సమస్యలను పరిష్కరించుకోవాలని చూస్తున్నారు. ఈ విధానం మరొక ప్రపంచ యుద్ధానికి దారితీయవచ్చును. ఇప్పటి ప్రచ్ఛన్న యుద్ధం, నిజమైన యుద్ధం సంభవించే అపాయం చైనీయులకు అయిష్టమైనదని కావు. వాటి వల్ల అంతరంగిక చిక్కులు తొంగిపోవచ్చు పని కూడా వారు విశ్వసిస్తున్నారు.

దేశాలు, జాతీయ పక్షాలు పొరపాట్లు చేయకుండా ఉండవు. అయితే యుక్తాయుక్త జ్ఞానం ఉన్న రాజ్యాలు ఆ పొరపాట్లు మండి తగిన గుణపాఠాలను నేర్చుకుంటాయి. కాని చైనాకు పరాజయాలు, అవరోధాలు మరింత నిస్పృహను మాత్రమే కల్గిస్తున్నాయి. వారి రాక్షసం పెరుగుతున్నది. దురాక్రమణ వాంఛ తీవ్రతర మవుతున్నది. నేడు మావ్ పాలిస్తున్న చైనాచిత్రం ఇది. యుద్ధాన్ని నమ్ముకుని, యుద్ధాన్ని కోరి ప్రచారం సాగిస్తూ, అగ్రరాజ్యాల మధ్య లగ్నిని (ప్రజ్వలింప జేయటానికి శక్త్యానుసారం తంటాలు పడుతున్న చైనా చిత్రం సరిగా అంటాలు పడుతున్న చైనా చిత్రం.

లేఖలు

ధాన్యం సేకరణ - ధరలు

అర్యా, ఇటీవల కొత్తఢిల్లీలో జరిగిన కేంద్ర రాష్ట్ర వ్యవసాయ శాఖోద్యోగుల సభలో బియ్యమేగాక ధాన్యముకూడ సేకరించవలెనను సూచన చేయబడినట్లునూ అది ఆలోచనలో నున్నట్లునూ ప్రకటింపబడినది. కాని మనరాష్ట్ర ప్రభుత్వోద్యోగులుగోడౌను, మిల్లింగ్ సౌకర్యములు లేవను కారణమున ధాన్యసేకరణకు అనుకూలముగా లేనట్లు తెలియుచున్నది. ప్రభుత్వం బియ్యంధర నిర్ణయించి మిల్లర్లనుండి బియ్యమును సేకరించుచుండుటచే కొత్తధాన్యం రైతులచేతికి వచ్చు కాలములో సామాన్యరైతులు తమ ధాన్యమును వెంటనే విక్రయించు కొనవలసిన అవసరమును ఉపయోగించుకుని మిల్లర్లు ధాన్యమును క్రమమైన ధరకన్న బస్తాకు రెండు, మూడు రూపాయలు తక్కువ ధరకు కొని ప్రభుత్వమునకు బియ్యముగా అమ్మి విపరీత అక్రమలాభమును పొందుచున్నారు. అందు చేత సామాన్య రైతులు తమ ధాన్యమునకు సక్రమ ధరను పొందజాలకున్నారు. కనుక ఈ విధానమువల్ల ధాన్యం ఉత్పత్తిదారులకూ, బియ్యం వినియోగదారులకూ మన్నూ మధ్యనున్న మిల్లర్లకు అక్రమ లాభమూ కలుగుచున్నది. స్వంతముగా మిల్లు నడపుచున్న పశ్చిమ గోదావరిజిల్లా కోలవరేటిపు మార్కెటింగు సొసైటీను అధ్యక్షులు ఇటీవల నొకచోట ఉన్నతంచుచూ ప్రభుత్వము నిర్ణయించిన బియ్యం ధరల ప్రకారం మిల్లర్లు రైతులకు ప్రస్తుత మిచ్చుచున్న ధరకన్న బస్తా ధాన్యమునకు మరి రెండు రూపాయలిచ్చియూ, యింకను తాము లాభము పొందుచున్నట్లు తెల్పినారు. ప్రయివేటుమిల్లర్లునూ ఇట్లివ్వవచ్చుగదా? కాని అట్లివ్వక రైతులను నష్టపరచి మిల్లర్లు అక్రమలాభ మెట్లు పొందుచున్నదీ స్పష్టము. అదియునుగాక ప్రభుత్వ ఉత్తరువులను ధిక్కరించి బస్తాకు 75 కిలోగ్రాములకుబదులు 76 కిలోగ్రాముల ధాన్యం తీసుకుంటున్నారు. ప్రభుత్వమే ధాన్యం సేకరించుచో రైతులవద్ద ఇవ్వబడిన బస్తాకు రెండు, మూడు రూపాయలు ఎక్కువధరకు కొనవచ్చును. గోడవునులు మిల్లింగు సౌకర్యములు ప్రభుత్వమువారికి వలయుచో సులభముగానే వారు వానిని ఏర్పాటు చేసుకొనవచ్చును. క్రొత్తధాన్యం వచ్చుచున్నది. ప్రభుత్వము వెంటనే తగుచర్యలతో రైతులవద్ద ధాన్యసేకరణకు పూనుకొనవలెను. లేనిచో సామాన్య రైతులు నష్టపడుదురు; ధాన్యము తక్కువ ధరకుకొని నిలవచేసిన వర్తకులు, మిల్లర్లు బాగుపడుదురు. దీనిని గమనించి ప్రభుత్వము తగు కార్య మీమకొనుట్లు కృషిచేయాలి.

నుంకర మార్యనారాయణ, (భట్లపెనుమర్రు) (కృష్ణాజిల్లా రైతుసంఘ మాజీఅధ్యక్షుడు).

* * *

లంచగొండితనము తీరు తెన్నులు

ఆర్యా, దేశమున లంచగొండితనము అధికమగుచున్నదని సర్వత్రా అంగీకరింపబడుచున్నది. అది నివారించుటకు ప్రజలు ప్రభుత్వమునకు సహాయపడుట లేదని ప్రభుత్వము చెప్పుట పరిపాటియైనది. లంచగొండితనము ప్రజలుటకు కారణమేమి, దానికి బాధ్యులెవరు, నివారణోపాయమేమి అను విషయము వివారింపవలసియున్నది. ఉదాహరణకు కొన్ని—

(1) ఒక చిన్న కాలువకు నీరు వదలబడదు. చేలు తడియవు. నాటినపైరు ఎండిపోవుచుండును. పై అధికారులకు ఫిర్యాదు చేసిన అది వేలు లోవల పైరు నాశనమగును. లంచమిచ్చుట అధర్మమని యూరకున్న వ్యవసాయమే సాగదు. అధికారులు తమ స్వార్థమే చూచుకొనెదరుగాని, దేశముయొక్క ఆహార పరిస్థితి దెబ్బతినునను జ్ఞానము కలవరదు. గాన రైతు మామూళ్ళు చెల్లింపక తప్పదు.

(2) ఒకచోట దస్తావేజు రిజిస్టరు కొరకు రిజిస్ట్రారు ఆఫీసుకు పోవును. రిజిస్ట్రారు దాని కేదో కుంటిసాకు చూపి రిజిస్టరు ఆపివేయును. లంచమిచ్చుట నేర మనుకొనిన అతడు ఆఫీసుచుట్టు తిరుగుటకు ఎంతో వ్యయ ప్రయాసకు లోనగావలసివచ్చును. గాన మామూలు చెల్లించుటే యుత్తమముగా తోచును.

(3) ఒకని ఇల్లు వెంటనే మరమ్మతు కొరుచుండును. అతనికి కావలసిన సిమెంటు దొరకదు. పది రూకలు చెల్లించి పర్మిటు తెచ్చుకొనుట ముఖ్యమా? లంచమిచ్చుట అధర్మమని ఇల్లుపాడు జేసుకొనుట ముఖ్యమా?

ఇలా అధికారులు స్వలాభపర

ఆంధ్రపత్రికా వారపత్రికా సంచిక

ఆంధ్రపత్రిక - ఆదివారం సెప్టెంబరు 29 1963

దక్షిణ వియత్‌నామ్ అధ్యక్షుడు శ్రీ దిన్‌జమ్ మరదలు మదాంను [పువ్వుగుచ్చాన్ని పట్టుకున్నవారు] 17 సంవత్సరాల వయస్సు గల తన కుమార్తె తోటి కలసి ఈ నెల 21 వ తేదీన రోం విమానాశ్రయంలో దిగారు. దక్షిణవియత్‌నామ్ రాజకీయ పరిణామాలలో ఇప్పటికీ ప్రముఖపాత్ర వహిస్తున్నది. — యు. పి. ఐ.

అంతరిక్షంలో

అధికారం: న్యాయసూత్రాలు

శ్రీ రిచర్డ్ గార్డినర్ [ఎఫ్. ఎన్. ఎస్.]

ఈనాడు అనేక దేశాలు అంతరిక్షంలో వివిధ ప్రయోగాలు కొనసాగిస్తున్నాయి. అంతర్జాతీయ వైరుధ్యాలు చెలరేగకుండా అయా దేశాలు ఈనాడేయినా అందరికీ మన్మతములయిన న్యాయసూత్రాలు రూపొందించగలవా ? అన్నదే నేటి ప్రశ్న.

ఈ విషయంలో భూతలానికి సంబంధించిన నియమాలన్ని న్యాయసూత్రాల రూపంలో క్రోడీకరించవచ్చును. అయితే అంతరిక్ష ప్రయోగాల ప్రారంభదశలో అయా దేశాలు ఒండొంటితో చేసుకున్న ఒప్పందాల అవధులనే అతిక్రమించవచ్చును. ఇటువంటి సందర్భాలలో అయా దేశాల పరస్పర సహకారాల వ్యవహారాల ననుసరించి అంతరిక్ష న్యాయసూత్రావళి కూడా రూపొందుతుంది.

ఈ దృష్టిరీత్యా ఈ వ్యవహారం పరిశీలించినప్పుడు, అంతరిక్షంలో న్యాయసూత్రాలు కల్పించడంలో కొంత పురోగతి సాధించుకోవచ్చును.

అంతర్జాతీయ న్యాయసూత్రాలు, ఐక్యరాజ్యసమితి ప్రణాళిక, అంతరిక్షానికి, గ్రహాలకు కూడా అనువర్తిస్తాయనీ అన్ని దేశాలు వీటి విషయంలో ప్రయోగాలు జరుపవచ్చునీ ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధిసభ 1721 వ తీర్మానం విస్పష్టంగా వెల్లడించింది. ఏ ఒక్క దేశానికి ఈ వ్యవహారంలో ప్రత్యేకమైన హక్కు లేదని హెచ్చరించింది.

ఈ తీర్మానంలో ఇంకొక భాగాన్ని అనుసరించి ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలన్ని ప్రపంచ వ్యాప్తంగా వాతావరణాల సూచనం కనుసరించిన పరిశోధన లారంభించాయి. ఉపగ్రహాలు ప్రయోగించాయి. భూమిమీద ఉంచిన యంత్రాల సహాయంతో పరిశీలన లారంభించాయి.

ఇంతేకాదు. అంతర్జాతీయ నిస్తంత్రీ సంఘం ద్వారా అనేక దేశాలు అంతరిక్ష మార్గాలలో టెలిఫోన్, రేడియో, టెలివిజన్ ప్రసారాల సాంకేతిక సమస్యల పరిష్కారాల అవకాశాలు కూడా పరిశీలిస్తున్నాయి.

పరస్పర సహకారంతో అంతరిక్షంలో వాతావరణ సూచనలకు సంబంధించిన ఉపగ్రహాల ప్రయోగానికీ, దీనికి సంబంధించిన సమాచారం ఒకరొకరికి తెలియజేసుకోడానికీ, అంతరిక్షంలో భూమ్యాకర్షణ వలయాల అన్వేషణకై పరస్పర సహాయంలో ఉపగ్రహాల ప్రయోగానికీ, ఇంకా వీటికి సంబంధించిన పరిశోధనలకు అమెరికా రష్యాలు ద్విపక్ష ప్రాతిపదికమీద ఒక ఒప్పందం కుదుర్చుకొన్నాయి. అంతరిక్ష ప్రయోగాల విషయంలో న్యాయసూత్రా లేవీ లేవన్న అభిప్రాయాని కిది అనుకూలంగా లేదు. అయితే ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధిసభ చేసిన 1721 తీర్మానానికి అందని మిగిలిన విషయాలలో ప్రత్యేకంగా కొన్ని న్యాయసూత్రాలేర్పరచవలెనని ఐక్యరాజ్యసమితి చేసిన ప్రయత్నాలేవీ కొనసాగలేదు. దీని కేమిటి కారణం ? ఈ సమస్య పరిష్కరించడాని కేమయినా మార్గా లున్నాయా ?

సోవియెట్ రష్యా 'ప్రధాన న్యాయసూత్రాలు' అన్న పేరుతో అంతరిక్ష వ్యవహారాలలో కొన్ని నిబంధనలు రూపొందించింది. వీటి ప్రాతిపదికమీద ఒక సమగ్రమయిన ఒప్పందం కుదిరేదాకా వీటికి సంబంధించిన ఇతర న్యాయసూత్రాలు ఒప్పందపడి కుదుర్చుకోవడానికి వీలులేదని నొక్కి వక్కాణిస్తున్నది.

అంతరిక్షనౌకల కేమయినా విపరీతాలు కలిగినప్పుడు వీటి బాధ్యత ఎవరిది ? అన్న విషయం ఒకటి ఇంకా అలానే ఉండిపోయింది. ఇంకా అంతరిక్షనౌకలలో ప్రయాణించేవారి బిడ్డలు, వారి అప్పగింతలు అనే వ్యవహారాలు కూడా పరిష్కరించుకోవాలి. ఈ విషయాలలో సర్వసాధారణంగా చాలామంది నిపుణులు వచ్చారు. కాని, రష్యా ప్రతినిధి మాత్రం ఇంకా ఏ నిర్ణయానికీ రాలేదు.

అంతరిక్షనౌకలు ఇతర దేశాలపై నుండి ప్రయాణించేటప్పుడు ఆ దేశాలకు అవి చెందినవా కావా అన్న విషయం ఇంకా తేలవలసి ఉంది. ఇటువంటి అంతరిక్షనౌకలు ఆ దేశాలకు చెందినవి కావని అనుకుంటే, వాటిలో ఉన్న వ్యక్తులను, తిరిగి ఆ నౌకలు పంపించిన దేశాలకు అప్పగించాలి.

ఈ నియమాలు సర్వసాధారణంగా అందరు అంగీకరించినవే. అయితే రష్యా ప్రత్యేకంగా ఏర్పరిచిన అంతరిక్ష నియమాలలో పాలుగొంటేమీద అంగీకారం కుదరలేదు. కనుక ఇప్పుడు వాటి వ్యవహారం పరిశీలిద్దాము.

1. యుద్ధ ప్రచారానికి గాని, జాతీయ దేశీయ ద్వేషాలు రగుల్కొల్పడానికిగాని, అయా దేశాలమధ్య విద్వేషం పెంచడానికి గాని, అంతరిక్షాన్ని వినియోగించరాదని రష్యా ఏర్పరచిన ఒకనిబంధన నిషేధిస్తున్నది.

జెనీవాలో జరిగిన 18 దేశాల నిరాయుధీకరణ సమావేశంలో యుద్ధ ప్రచారాన్ని గురించి రష్యా సుదీర్ఘ చర్చలు ప్రారంభించింది. కాని, చిట్టచివరకి అందరు అంగీకరించిన నిరాయుధీకరణ ప్రకటనమీద సంతకం పెట్టడాని కంగీకరించలేదు. ఇందు చేత రష్యా లోలోపలి అభిప్రాయం గ్రహించిన అమెరికా ఈ నియమం చర్చించడాని కంగీకరించలేదు.

2. అయా ప్రభుత్వాలే ప్రత్యేకించి అంతరిక్ష వ్యవహారాలు కొనసాగించాలని రష్యా ఇంకొక నియమం విధించింది. దీనివల్ల అయా రాజ్యాలలో గల వ్యక్తుల వాణిజ్య రంగానికి అంతరిక్ష ప్రయోగాలు జరిపించే హక్కుండదు. అంతర్జాతీయ నౌకా యానానికి అందరికీ హక్కున్నది. ఇలాగే అంతరిక్ష వ్యవహారాలలో కూడా వ్యక్తి వాణిజ్యరంగానికి హక్కుండాలని అమెరికా అభిప్రాయపడుతున్నది. అయితే అయా

(7 వ పేజీ చూడుడు)

జంషెడ్పూర్‌లో ఈ నెల 8 న ఆంధ్రనాటక సాహిత్యసంఘం నూతన భవన ప్రారంభోత్సవాన్ని బీహారు గవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగారు జరిపారు. ఆ సందర్భంలో ప్రఖ్యాత నటి, నర్తకి శ్రీమతి రాజసులోచన, కుమారి శశికళ గోపీకృష్ణ నాట్యం చేశారు.

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన

శాస్త్రవేత్తలు - 30

జార్జి గోథాల్స్



రచన: పాట్రిక్ : గెట్జ్

పనామాకాలువ ఇద్దరు మేధావుల దృఢసంకల్పానికి స్మృతిచిహ్నంగా నిలచియున్నది. వారు అమెరికా అధ్యక్షునిగా పనిచేసిన థియోడర్ రూజ్‌వెల్ట్, మేజర్ జనరల్ జార్జి వాషింగ్టన్ గోథాల్స్. అమెరికా సైన్యానికి సంబంధించిన చరిత్రలో కానవచ్చే గొప్ప ఇంజనీర్లలో గోథాల్స్ ఒకరు.

వారు (1858 - 1928) న్యూయార్కులో జన్మించారు. వెస్ట్‌పాయింట్‌లో విద్యాభ్యాసం కావించారు. పనామాకాలువ నిర్మాణానికి ముందు వారు నౌకారంగం, నౌకాశ్రయాభివృద్ధి, ముఖ్యమైన సముద్రయానమార్గాల రక్షణకు సంబంధించిన ఇంజనీరింగు కార్యకలాపాల్లో పాల్గొని ప్రఖ్యాతిని గడించారు.

1907 లో రూజ్‌వెల్ట్ వారిని ఇస్తమస్‌కాల్వ సంఘంలో సభ్యునిగా నియమించారు. 1909 లో వారు సంఘాధ్యక్ష పదవిని అలంకరించారు. పనామాకాలువ నిర్మాణానికి అమెరికన్లు చేసిన కృషిలో వారు 'నియంత'గా వ్యవహరించారు.

ఈ కాలువ త్రవ్వకం కొత్త ఆలోచనేమీకాదు

1550 లో-అప్పటికి అమెరికాఖండాన్ని కనుగొని అర్ధశతాబ్దానికి కాస్త ఎక్కువరోజులు గడిచాయి - ఆంటోని యోగాల్వావో అనే స్పెయిన్ నావికుడు అట్లాంటిక్, పసిఫిక్ మహాసముద్రాలను కలుపుతూ ఒక కాలువను నిర్మించాలని వారు వ్రాసిన ఒకపుస్తకంలో సూచించారు. వారు మూడుదారులను సూచించారు. అవన్నీ మధ్య అమెరికాలోనివే అందులో పనామా ఒకటి.

మరుచటి సంవత్సరం ఇతర నావికులు ఈ మహాకార్యానికి తక్షణం పూనుకోవలసిందని స్పెయిన్ రాజు రెండవఫిలిప్‌ను కోరారు. కాని ఈ రాజు. వారి వారసులు ఇతరవిషయాలపై మనస్సును లగ్నంచేయుటంతో 1771 వరకు ఎటువంటి ప్రయత్నం జరుగలేదు ఆపిదాది స్పానిష్ ప్రభుత్వం ఆంటోనియో సూచించిన మూడుదారులను గురించి ప్రాథమికపరిశీలనలను జరిపించింది.

19 వ శతాబ్దంవరకు ఈ ప్రాజెక్టు విషయంలో ఇంకకు పైగా అభివృద్ధి జరుగలేదు. 19 వ శతాబ్దకాలంలో, కాలిఫోర్నియా రాష్ట్రంగా ఏర్పడినప్పుడు, అమెరికా ప్రభుత్వం ఒకకాలువను నిర్మించే విషయమై ఆసక్తిని చూపింది. పశ్చిమ తీరానికి వెళ్లే ఒక ముఖ్యమైన దారిలో తగిలే స్టేషన్లలో పనామా ఒకటి.

1850, 1851 లో అమెరికన్లు జరిపిన పరిశీలనలవల్ల

వియో అమెరికా యాత్ర

శ్రీ పిలిప్ బెన్ [ఎఫ్. ఎన్. ఎస్, విలేఖరి]

రష్యా అధినేత క్రుశ్చేవ్ యుగోస్లావియా సందర్శించిన తరవాత ఆదేశానికి రష్యాతో మరి విరుగులేని మైత్రి ఏర్పడగలదనే అపోహ సిద్ధాంతరీత్యా పనామాగుండా సముద్రమట్టంలో ఒకకాలువను త్రవ్వవచ్చునని తేలింది. నిరాగుపాగుండా ప్రత్యామ్నాయ మార్గాన్ని నిర్మించే ప్రతిపాదనను యిప్పటికీ అప్పుడప్పుడు ఆలోచిస్తూనే ఉన్నారు.

30 సంవత్సరాలు గడిచాక ఈ కాలువ నిర్మాణానికి ఒక ఫ్రెంచిరంపెనీ ఏర్పాటు అయింది రంపెనీ పెద్ద సూయజ్ కాలువను నిర్మించిన ఫెర్డినాండ్ డిలెసెప్స్. అయితే సముద్రమట్టంలో కాలువను నిర్మించటానికి లక్షలాది టన్నుల మట్టిని పెళ్ళగించే ప్రయత్నంచేసి రంపెనీ దివాలా తీసింది.

స్పెయిన్-అమెరికా యుద్ధం, ఫ్రెంచికంపెనీ కార్యకలాపాలు అమెరికాప్రభుత్వంలో సంచలనాన్ని రగ్గించాయి. పనామాను కొలంబియా రిపబ్లిక్‌నుండి విడదీయటానికి విప్లవాన్ని లేవదీశారు. పనామా విడిపోయాక పొరశాఖ అదేశాలకింద పని ప్రారంభమయింది.

ఫ్రెంచివారికి తారసపడిన కష్టాలే ఈ అధికారులకుకూడా ఎదురైనవి,అప్పుడు గోథాల్స్‌ను, సైన్యాన్ని ఈ పనికి నియోగించారు.

ఈ కాలువగుండా ఆగస్టు, 1914, లో మొట్టమొదటి స్టీమర్ ప్రయాణంచేసింది. ఈ దారి సాన్‌ఫ్రాన్సిస్కో, న్యూయార్కుల మధ్యరల సముద్రయాన దూరంలో 7800 మైళ్ళను తగ్గించింది.

చాలామంది భావించేవిధంగా పనామాకాలువ తూర్పు, పడమరలుగా ప్రవహించటంలేదు.ఉత్తర,, దక్షిణ దిక్కులవైపుకు ప్రవహిస్తున్నది. కాలువ పసిఫిక్ మహాసముద్రంలో కలిసేచోటు, కాలువ అట్లాంటిక్ మహాసముద్రంలో కలిసేచోటుకు తూర్పున 22 మైళ్ళదూరంలో ఉన్నది.

రష్యా అధినేత క్రుశ్చేవ్ యుగోస్లావియా సందర్శించిన తరవాత ఆదేశానికి రష్యాతో మరి విరుగులేని మైత్రి ఏర్పడగలదనే అపోహలలగించడానికి మార్షల్ టిటో అక్టోబర్ ప్రారంభంలో అమెరికా సందర్శించి అధ్యక్షుడు కెనెడీని కలుసుకోబోతున్నారు. గతవారాంతంలో అమెరికా యుగోస్లావియా దౌత్యవర్గాలలో ఎన్నో మంతనాలు జరిగాయి. వీటివల్ల యుగోస్లావియా అధ్యక్షునికి అమెరికా సందర్శించవలసినదని ఒక ఆహ్వానం పంపిస్తారని పరిశీలకులు గట్టిగా విశ్వసిస్తున్నారు.

సెప్టెంబరు 17 వ తేదీన ఐక్యరాజ్య సమితి, 18 వ సర్వ సభ్య సమావేశం ప్రారంభం కాబోతున్నది. ఎక్కువగా దానికి హాజరయ్యే మిషతోనే శ్రీ టిటో వాషింగ్టన్‌గాని, న్యూయార్క్‌గానిచేరుకోగలరనీ కెనెడీతో సంప్రతింపులు జరపగలరనీ పరిశీలకులు భావిస్తున్నారు. సర్వప్రతినిధిసభ సమావేశసమయంలోనే శ్రీ టిటో దక్షిణ అమెరికా సందర్శించగలరనీ, అటు పిమ్మట అమెరికా చేరుకోగలరనీ పరిశీలకుల నమ్మిక.

టిటో వ్యక్తిగతంగా వాషింగ్టన్ సందర్శించడానికి ఒకపెద్దఅడ్డంకి ఉన్నదనడానికి యుగోస్లావియాలో పరిశీలకులెవ్వరు తటపటాయించడంలేదు. అమెరికా మార్కెట్టులో ఎగుమతుల విషయంలో యుగోస్లావియాకు అత్యంత ప్రాధాన్యం ఉన్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

కమ్యూనిస్టు వాణిజ్యమండలి దేశాలతో లక్షకు పరిశీలక ప్రతిపత్తి కలిగించవలసినదని ఇంతకుపూర్వం యుగోస్లావియా అర్థించినప్పుడు మాస్కో దీనికంతగా హర్షించలేదు. రష్యా విదేశాంగమంత్రి గ్రోమికో ఈ సంవత్సరం ప్రారంభంలో యుగోస్లావియా సందర్శించినప్పుడు ఆ దేశానికి కమ్యూనిస్టుదేశాల ఆర్థికమండలిలో పూర్ణ సభ్యత్వం ఇవ్వగలమని అన్నారు. అయితే అది తనకక్కర లేదని టిటో సముచిత మర్యాదతో తిరస్కరించారు. ఆ తరవాత రష్యా మళ్లీ ఎటువంటి నూతన ప్రతిపాదన చెయ్యలేదు. కాని ఇటీవల క్రుశ్చేవ్ యుగోస్లావియా సందర్శించిన తరవాత రష్యా వైఖరిలో మార్పువచ్చినట్టు స్పష్టపడింది.

టిటో వాషింగ్టన్ వెళ్లేపక్షంలో అమెరికాలో మిగులుధాన్యం తమదేశానికి సుదీర్ఘకాలిక సహాయరూపంలో పంపించవలసినదని అర్థించవచ్చునని ఆశిస్తున్నారు. ఈ సంవత్సరం యుగోస్లావియాలో పంటలు బాగా పండినా నిలవకోసం ధాన్యంకొరత కనిపిస్తూనే ఉన్నది. ముందు ముందు సంవత్సరాలలో ఒకవేళ పంటలు బాగా పండని పక్షంలో అమెరికానించి దిగుమతి చేసుకొన్న ధాన్యం ఉపయోగించుకోవలెనని యుగోస్లావియా ఆశిస్తున్నది.

దాని అంతరార్థం

అమెరికా సహాయంకోసం యుగోస్లావియా ఒక పెద్దకారణం చెబుతున్నది. ఆ సహాయం అన్నివిధాల పూర్తిగా ఉపయోగించుకోగలనని నొక్కి వక్కాణిస్తున్నది. యుగోస్లావియాలో సర్వత్ర సంపద అభివృద్ధి గోచరిస్తున్నది. ఆ అభివృద్ధి తన ఆర్థిక వ్యవస్థ కొక స్రోతస్సుంటంటిదని ఆ దేశం గర్విస్తున్నది. యుగోస్లావియా సిద్ధాంతరీత్యా సామ్యవాదదేశమే. కాని అక్కడ సామ్యవాదము, సహకార సంఘాలు, వ్యక్తిరంగము ఒండొంటితో బాగా మేళవించాయి.

యుగోస్లావియాలో ప్రత్యేక వ్యక్తుల దుకాణాలలో బాటు సేవా వ్యవస్థలు కూడా ఉన్నాయి. అక్కడ భూమి చాలాభాగం ప్రత్యేక వ్యక్తుల చేతులలోనే ఉంది. అయితే ఎవ్వరికీ 25 ఎకరాలకంటె ఎక్కువ భూమి ఉండడానికి వీలులేదు.

టిటో వ్యక్తిగతంగా గాని మరొకవిధంగా గాని తనదేశానికి అమెరికా ఆర్థిక సహాయాన్ని వశ్యకర ఉన్నదని నమ్మించ గలిగినప్పుడు యుగోస్లావియా ప్రాచ్యపాశ్చాత్య రాజ్యాల మధ్య, కొంత క్లిష్టమయిన తన విచిత్ర తృతీయపంథా ఇంకొక వీడాదివరకు అనుసరించవచ్చును.



[1] దొంగకు తోచిన నీతి

ఫ్రాన్సులో పూర్వం ఒకప్పుడు మార్లే అనే ఊళ్లో కోర్నిక్ డ్యూషేన్ అన్న పేరుగల అసామి ఒకడు ఉండేవాడు. అతడు తన 27వ ఏట "అగరే" అనే పనికిరాని యుద్ధనౌకకు తనకు తానే "కెప్టెన్"గా నియమించుకుని, 1756లో ధాన్యం తెస్తున్న 26 నౌకలను స్వాధీనం చేసుకున్నాడు. వాటిని సురక్షితంగా బ్రెస్ట్ నగరం చేర్చాడు. ఐదు సంవత్సరాల అనంతరం కోట్లు దాంక్క నిలువగల నిధులు తెస్తున్న భారతీయ నౌకను అతడు స్వాధీనం చేసుకున్నాడు. అయితే వసూరు కొల్లగొట్టిన ధనంలో తనవాటా తీసుకోవడానికి నిరాకరించి, ఏడుగురు ఫ్రెంచినౌకా దళాధికారులతో అతడు ద్వంద్వయుద్ధం చేశాడు. ఒకరి తరువాత ఒకరుగా ఏడుగురు అధికారులు అతడితో రంపెడి ఓడిపోయారు.

[2] బిచ్చగాని వితరణ

పెరోనాలోని (ఇటలీ) సెయింట్ అనాస్తాసియా చర్చిలో పవిత్ర జలం పాత్రను ఒక బిచ్చగాని విగ్రహంతో నిర్మించారు. ఒక బిచ్చగాడు తాను యాచించిన దానిలోని ధన నిర్మాణానికి దానంచేసి ఉండటమే అందుకు కారణం.

[3] తుఫానును సూచించే భవనం

చైనాలోని యుంకాంగ్ దేవాలయం నిర్మాణానికి బిడియోనిన బడిన రాయి బట్టి దూ చిల్లులు చిల్లులుగా ఉంటుంది. తుఫాను వచ్చేముందు ఆ రాళ్ళు ఊదుతాయి. దేవాలయం ద్వారాలు, కిటికీ తలుపులు పెళపెళమంటూ పెద్ద ధ్వనితో ముక్కలు చెక్కలు అవుతాయి.

[4] ఒకనాటి తపాలాపెట్టెలు

1846లో చికాగో నగరంలో పాతబూట్లను తపాలా పెట్టెలుగా వినియోగించుకునేవారు.

[5] అజ్ఞాతవాసం గిట్టని చేపలు

స్పయిన్ టెయిల్ అనే ఒకరకం చేపలు పగటిపూట నీలంరూపం, రాత్రిపూట తెల్లని రూపం ధరించి, తమ ఉనికి ఇట్టే తెలుపుతుంటాయి.

[6] వార్తాహరుని సాహసం

వెల్స్‌ఫార్గో కంపెనీ వార్తాహరుడు స్టీవ్ వన్నార్డ్ ఒకప్పుడు గుర్రంమీద వెడుతుండగా, దారిలో ముగ్గురు దొంగలు అతణ్ణి అడ్డగించారు. పరిస్థితి అనుకూలంగా లేదని గ్రహించి అతడు, వారుచెప్పిన ప్రకారం అతడి వద్ద ఉన్న పెట్టెను అక్కడ పారేసి ముందుకు సాగిపోయాడు. దొంగలు కనుచూపు మేర దూరం దాటి వెళ్లాక గుర్రపు వెనక్కుతిరిగి వచ్చాడు. దొంగలు అక్కడే పొదలో నక్కి ఉన్నారు. అతడు వచ్చీరాగానే దారిలో ముగ్గురు అతడిమీద కాల్పులు జరిపారు. వన్నార్డ్ వారి తుపాకీగుళ్ల నుంచి తప్పించుకుని, ముగ్గురినీ తన తుపాకితో జబ్బలకు గురిచేశాడు. ఈ సాహస కృత్యానికి అతడు వెయ్యి బహుమతులు పొందాడు.

శ్రీ బృహత్పారాశర రత్నాకరం 1963 సెప్టెం 29వ తేదీ మొదలు అక్టోబరు 5వ తేదీ వరకు

భక్తులయోగక్షేమ విద్యాసంపదవివాహాదిఅభీష్ట సిద్ధులకులోగ, గ్రహదారిదిష్టనివారణంకుదేవ ఋషిమహనీయులు అనుగ్రహించిన 264 పుణ్య పవిత్రస్తోత్రాలు. గణేశ, శివ, విష్ణు, రామ, దేవీపవ గ్రహోదుఃనీగలవు. 560పే. మేలుజాతి 7-15 పోస్టుఫీ. M.G. Subbaraya Sastri & Sons 18, Krishna Agraharam, Madras-1.

ఇటు చూడండి! మన అనుభవానందుల సర్వసిద్ధాంత సారము లోని 8-వ సంపుటము. వెలువడినది! వెలువడినది! ఇందు శ్రీమధ్వ, నింబార్క, వల్లభ, గౌరాంగ, రామానంద, కబీరు, తులసీదాసాది వైష్ణవాచార్యుల జీవితోపదేశసిద్ధాంతములు వివరింపబడియున్నవి. శ్రీ కృష్ణ పరమాత్మునిగూర్చి వేదోపనిషత్పురాణేతిహాస ప్రమాణములతో వివులమైన చారిత్రకవిమర్శ ఇందు ప్రత్యేకత. క్రా. 340 పుటలు బైండు రు. 3-25 శ్రీ అనుభవానంద గ్రంథమాలబావట్ల.

మర్రికాంబెక్కు ఇంజక్షను

వరముల బలహీనతకు, అనేక రకములైన పిటమినుల లోపము వలన కలుగు బాధలకు రామ బాణము. 10 మి. లి. వయలు రు. 3-50. పోస్టేజి రు. 1-25. ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2.

CALCUTTA ELECTRIC LAMP WORKS LTD., CALCUTTA-1.

వార ఫలాలు

గ్రహ స్థితి

రవి—శుక్రులు (కన్య), కుజుడు (తుల) బుధుడు (సింహం) వక్ర గురువు మీనం) వక్ర శని (మకరం) రాహువు (మిధునం) చంద్రుడు (మకర, కుంభ, మీన మేషాల్లో)

గ్రహ రాశ్యంతర యోగములు

29 బుధుడు (బుజుర్వర్తి) 30 శుక్ర—గురు ((కాంత్యంశ సామ్యం) 1. శుక్ర—గురు ((ప్రతియుతి), శుక్ర రాహు (కేంద్రం 2. శుక్ర—శని (నవపంచమం) 3. శుక్ర నెప్ట్యూన్ (యుతి) 4. గురు—కుజ (షడష్టకం) 5. రవి—గురు (క్రాంత్యంశ సామ్యం(.

వ్యాపారభవిష్యం ప్రత్తి-నూలూ-వస్త్రాలూ

రవి, కుజ, గురు, శని సంబంధం పై వస్తువుల ధరల్లో తేజీ (అభివృద్ధి)ని సూచిస్తుంది. 2, 3 ల్లో తాత్కాలిక మందం.

వెండి బంగారములు

ఈ రెండు లోహములనూ తగ్గుదల అగుపడినప్పుడంతా కొని నిలువచేయడంవల్ల రెండు వారాల్లో మంచి లాభం ఉంటుంది.

వాటాలు

ప్రస్తుతం ఈ బేరం మానడం మంచిది. 4, 5 ల్లో ఎక్కువ మందం రావచ్చు.

ధాన్యములు

గోధుమలూ, వరి, జొన్నలు కొంత తగ్గు ముఖంలో నిలకడగా ఉంటవి. రస వస్తువులు, పంచదార బెల్లము, చింతపండు మొదలైనవి వారాంతంలో కొద్దిగా పెరుగును.

తారాబలం-జన్మఫలం

1963 సెప్టెంబరు 29 వ తేదీ ఆది వారం. అశ్వీజ శుక్లపక్ష ఏకాదశి సాయం 7 గం. 47 ని. లు శ్రవణం సాయం 5 గం. 56 ని. లు వరకు. ఈనాడు శ్రవణంలో పుట్టిన శిశువు ఆదర్శజీవి. త్రికరణశుద్ధి కలిగియుండును. పరోపకారం ఈ వ్యక్తి ముఖ్య లక్ష్యం. ధనిష్ఠలో పుట్టిన వ్యక్తి దీర్ఘశరీరం—దిక్కాని పలువరున కలిగి యున్న నంలో కొన్ని కష్టము అనుభవించును. ఈరోజు 9 నర, 11 నర మధ్య వృశ్చిక లగ్నంలో పుట్టినవారు గొప్ప అదృష్టవంతులు.

30వ తేదీ సోమవారం. ద్వాదశి సాయం. 6 గం. 23 ని. లు. ధనిష్ఠ సా. 5 గం. 18 ని. లు వరకు. ఈనాడు పుట్టినవారు సామాన్య జీవితాన్నే అభిలషిస్తారు. అధికులూ—అల్పుల మధ్య ఒడుదుడుకులతో వీరి జీవితం నడుస్తుంది. బంధుమిత్రులవల్ల వీరికి సుఖం తక్కువ. ఈరోజు 7 మొదలు 9 గం. మధ్య తులలో పుట్టినవారు బాలారిష్టములకు గురికావచ్చు.

అక్టోబరు 1వ తేదీ మంగళవారం. త్రయో. సాయం. 4 గం. 13 ని. లు. శత మధ్య 3 గం. 54 ని. లు వరకు. ఈనాడు పుట్టిన బిడ్డలు ధైర్యసాహసాలు కలవారు. సత్ప్రభావులు. నియమశీలురు. మధ్య వయస్సు వరకూ ద్రవ్యం నిలువ గ్రహించరు. మిత్రులతో సరదాగా కాలం గడపడం వీరికి యిష్టం. ఈరోజు ఉదయం 9—15 మొదలు 11—25 లోపల పుట్టినవారు ఉన్నత జీవితాదర్శాలను చూస్తారు.

2 వ తేదీ బుధవారం. చతుర్థశి మధ్యాహ్నం 1 గం. 27 ని. లు. పూ. భాద్ర మధ్యాహ్నం 1 గం. 54 ని. లు వరకు. ఈనాడు ఉదయం 9—15 మొదలు 11—15 లోపుగా వృశ్చికలగ్నంలో పుట్టిన బిడ్డలు కోరి పొందలేని దేమీ ఉండదు. సాంఘిక జీవితం వీరి యిష్టం. సాంకేతిక నిపుణులూ, శాస్త్ర పరిశోధనలూ, ప్రచురణయంత్ర సృష్టికర్తలూ యీ కోవకు చెందినవారు.

3 వ తేదీ గురువారం. పూర్ణిమ. వగలు 11 గం. 14 ని. లు ఉ. భాద్ర వగలు 11 గం. 27 ని. లు వరకు. ఈనాడు పుట్టిన వారు గొప్ప మేధావులూ, తమ కున్నంతలో తృప్తిపడి లోక సౌహార్దతను పొందువారు అవుతారు. యవ్వనంలో, ప్రణయరంగంలో తప్పటడుగులు వేస్తారు. 9—11 ం మధ్య పుట్టినవారు కీర్తి ప్రతిష్టలు. సంపాదిస్తారు.

4 వ తేదీ శుక్రవారం. బహుళ పాడ్యమి. ఉదయం. 6 గం. 45 ని. లు. ద్వితీయ రాత్రి 3 గం. 19 ని. లు తేదీ ఉదయం 8 గం. 44 ని. లు. అశ్విని పూర్తి. ఈనాడు పుట్టిన బిడ్డలు గొప్ప ఆదర్శాలు కలిగి యున్నా చివర ప్రయత్నంలో విఫలులౌతూ ఉంటారు. గొప్ప విద్యలయందు వీరికి ప్రీతి. వృద్ధాప్యంలో సుఖాన్నుభవిస్తారు.

5 వ తేదీ శనివారం. తదియ రాత్రి 11 గం 43 ని. లు భరణి ఆ రాత్రి 3 గం 18 ని. లు వరకు. జీవితంలో ప్రవేశించిన తరువాత తన బలహీనత ముఖంలో ప్రతిబింబిస్తూ ఉంటుంది. ఇతరుల సలహాలమీద నహాయంపై ఆధారపడడంవల్ల నష్ట కష్టాలు అనుభవించి స్వయం సహాయంపై వృద్ధికి వస్తారు. చక్కగా మాట్లాడగలరు. ఉద్యోగం, వ్యాపారం ఈ రెండింటినీ జరుపగల సమర్థులు.

మీ లగ్న (రాశి) ఫలం

మేషం (అశ్విని, భరణి, కృత్తిక, 1 వ పాదం)

ఈ వారంలో రవి 5 నుండి బుధుడూ అనుకూలురు. వక్రమార్గంలో ఏ ప్రయత్నం తలపెట్టిన వృథా అవుతుంది. నిజానిజాలు గమనించి రుజుమార్గంలో నడిపే ఏ ప్రయత్నమూ వృథాపోదు. వృథాందోళనకు గురియవుతారు. కుటుంబంలో బిడ్డల ఆరోగ్యాన్ని, అభివృద్ధిని గురించిన ఆలోచనలు ఎక్కువగా ఉంటవి. వారాంతంనుండి పరపతి హెచ్చుడంవల్ల ఆశ వదలుకొన్న వృత్తి ఉద్యమాలలో మరల శ్రద్ధ చూపుతారు. ప్రస్తుతం యీ రాశివారికి స్పెక్యులేషన్‌లో పెట్టుబడులు ప్రమాదకారణం కావచ్చు. 30, 1 నూతన యత్నాలకు అనుకూలమైనవి.

వృషభం (కృత్తిక, 2, 3, 4, పాదాలు రోహిణి, మృగశిర 1, 2, పాదాలు)

ఈ వారంలో కుజ, గురు, శుక్రులూ 4 వరకు బుధుడూ అనుకూలురు. పరిస్థితులు చాలావరకు ప్రోత్సాహకరంగానే ఉంటవి. ఎదురుచూస్తూ ఉండిన ద్రవ్యం చేతికి రావడంవల్ల స్వగృహసౌఖ్యానికి, బిడ్డలబాగు వృద్ధికీ కావలసిన సౌకర్యాలు అమరుతవి. వారాంతంలో వ్యాపార వస్తువులకు పెట్టుబడులకు కొంత దెబ్బ తగులవచ్చు. ఉమ్మడి వాటాదార్లవల్ల యిబ్బందులు కలుగుతవి. 30 ఉదయం నుండి 4 ఉదయం వరకు చేయు ప్రయత్నాలలో మంచి ఫలితం కలుగుతుంది. 29, అజాగ్రత్త. విచారం. 3 శుభవార్త. 5 శ్రమ.

మిథునం (మృగశిర, 3 4, పాదాలు ఆరుద్ర, పునర్వసు, 1,2,3, పాదాలు)

ఈ వారంలో శుక్రుడు 5 నుండి బుధుడు అనుకూలురు. గ్రహ, శుభ వీక్షణాలు తక్కువగా ఉన్నా మాస గ్రహ స్థితి అనుకూలంగా ఉన్నందువల్ల వ్యాపార వృత్తుల్లో శుభాధిక్యత తగ్గదు. మిత్ర బంధు రూపంలో ద్రవ్యం కొంత ఎక్కువగా ఖర్చు అవుతుంది. ఆరోగ్య విషయంలో శ్రద్ధ చూపరు. ఆదాయవ్యయాలు యథాతథంగానే ఉంటవి. 3, 4, 5 ల్లో చేయు ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటవి.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో రవి, గురు, శుక్రులు అనుకూలురు. గ్రహస్థితి మిశ్రమ ఫలితాన్నే చూపుతుంది. వ్యవహార రంగంలో శారీరకంగా, మానసికంగా తాపం కలుగుతుంది. సాత్వికతత్వం అలవరచుకోగలవారికి విజయం తప్పదు. స్థలచలనం, భారీ సంస్థలలో పెట్టుబడులూ, క్రొత్తగా ఉద్యోగ వృత్తుల్లో మార్పులూ ప్రస్తుతం అపడం మంచిది. 4 ఉదయం 9 గంటల నుండి చేయు ప్రయత్నాలలో అనుకూలత ఎక్కువ.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర, 1 వ పాదం)

ఈ వారంలో కుజ, శుక్ర, శనులు అనుకూలురు. కారణంలేని ఉత్సాహం ఉద్రేకం ప్రథమంలో కొంత మేలుగా కాన్పించినా చివరకు విషమంగా పరిణమించవచ్చు. పెద్దల మాటలను నిర్లక్ష్యంచేసినందులకు విచారించవలసి ఉంటుంది. ఉద్యోగ వృత్తులు యథాతథంగా జరుగుతవి. కాని, ఈ రాశి వ్యాపారస్తులకు, పెట్టుబడిదారులకూ ఆశాభంగం కలుగుతుంది. పూ. ఫల్గుణి వారి స్థితి యితరులకన్నా కొంత మేలుగా ఉంటుంది. 29 అన్ని ప్రయత్నాలకూ అనుకూలమైనది.

కన్య (ఉత్తర 2, 3, 4, పాదాలు హస్త, చిత్త, 1, 2, పాదాలు)

ఈ వారంలో గురు, శుక్రులు అనుకూలురు. ఈ రాశి ఉత్తర—హస్తల వారు అత్యంత జాగరూకులుగా ఉండవలసిన సమయం. ధన భాగ్యాధిపతి శుక్రుని శీఘ్ర చారం—సప్తమంలో వక్ర గురువూ, కుటుంబంలో కుజ సంబంధం పంచమరాశి అన్నీ శ్రమను కలిగించేవి. అనుకోకుండా చేతిలోనిది వదులుకోవడం, వెనుక పరితాప పడవలసిన సంఘటనలూ ఏర్పడుతవి. చిత్త వారి స్థితి చాలావరకు మేలుగా ఉంటుంది. 29, 30 ల్లో చేయు ప్రయత్నాలు కొంత సుముఖం ఉంటవి.

తుల (చిత్త 3, 4, పాదాలు, స్వాతి విశాఖ 1,2,3, పాదాలు)

ఈ వారంలో శుక్రుడు మాత్రం అనుకూలుడు. వ్యాపారం, వృత్తి వ్యవహారాల్లో ముందుకు నడవాలని ప్రయత్నించినా అడుగు ముందుకు కదులలేని పరిస్థితులు ఏర్పడుతవి. మాస గ్రహస్థితి అనుకూలమైంది కాబట్టి చివర క్షణంలో నిర్ధారణ చేసుకొని పట్టుదలతో ప్రయత్నాలకు పూనుకొంటారు. ఫలితం కూడా కొంత అనుకూలంగానే ఉంటుంది. ప్రస్తుతం జరుపదలచుకున్న శుభకార్యాలు ఆగుతవి. గౌరవానికి లోటు ఉండదు. 2, 3 ల్లో చేయు ప్రయత్నాలు నిర్విఘ్నంగా నెరవేరుతవి.

వృశ్చికం (విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో రవి, బుధ, గురు, శుక్ర, శనులు అనుకూలురు. వెలుగున్నప్పుడే అన్నీనర్దుకుని చీకటి పడినప్పుడు జాగ్రత్త చూపడం ప్రాజ్ఞుల లక్షణం. రోజులు ఎప్పుడూ ఒకే రకంగా ఉండవు. పట్టుదలా, కార్యదీక్షా, పరిశ్రమకు దగిన ఫలితాన్నివి. 29, 4, 5 తేదీలు నూతన యత్నాలకూ, పెట్టుబడులకూ అనుకూలమైనవి. 30, 1 ల్లో సౌభాగ్యం, దూరస్థలంలో జరుపవలసిన వ్యవహారాలను గురించిన విచారం. 2, 3 ల్లో బద్ధకం, అశాంతి ఆటంకాలు కలిగించవచ్చు.

ధనుస్సు (మూ ం, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ పాదం)

ఈ వారంలో కుజుడు, రవి, 5 నుండి బుధుడూ అనుకూలురు. వ్యాపార వృత్తుల్లో ఇదివరకున్నన్ని తొందర లుండవు. వ్యవహార సందర్భాలలో మీ మాటకే ప్రాధాన్యం ఉంటుంది. కాని మాట యిచ్చినవారు కూడా చివరక్షణంలో మొగం తప్పించే సూచన లున్నవి. వారాంతంలో ఆరోగ్యం తగ్గవచ్చు. కాని, అంతమాత్రంతో కార్యక్రమాలాపేయ్యగలవు. 30, 1 తేదీలలో చేసే ప్రయత్నాలు నిర్విఘ్నంగా నెరవేరుతవి.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈ వారంలో కుజ, శుక్రులూ 4 వరకు బుధుడూ అనుకూలురు. వృత్తి, వ్యాపారాలలో చెప్పుకోదగిన మార్పులేమీ ఉండవు. శుభకార్యాలు ప్రయత్నాలు అనుకున్నంతగ సులభంగా జరుగకపోవచ్చు. ఇతరుల జవాబుదారీలను తగ్గించుకొనే కొలదీ విశ్రాంతి ఏర్పడుతుంది. మీరు దేనికి ప్రాముఖ్యం ఇస్తే మేలు కలుగుతుందో గ్రహించడంలేదు. వారాంతంలో చేయు ప్రయత్నాల్లో సుముఖత ఎక్కువ.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3. పాదాలు.)

ఈ వారంలో గురు, శుక్రులూ 5 నుండి బుధుడూ అనుకూలులు. పరిస్థితులు యోగదాయకంగానే ఉంటవి. కాని, ఆశించినంత ఫలితం కలుగదు. క్రిందటి పొరపాట్లను గమనించి సమయస్ఫూర్తి కలిగి వర్తించేకొలదీ ఫలితం అందుతుంది. చిక్కు సమస్యాల్లో అంతర్వాణిని గమనించి యుండండి. ముందు గమనం సుగమంగా ఉంటుంది. 2 ఉదయం వరకు కార్యాలోచన చేయకు కాలం సరి. 2, 3 ల్లో చిక్కు సమస్యలు వ్యవహారపరంగా 4, 5 ల్లో కార్యసిద్ధి.

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర రేవతి)

ఈ వారంలో శని, 4 వరకు బుధుడూ అనుకూలురు. ఇదివరలో మీరు కుటుంబ ఆర్థిక విషయాలలో చేసిన అలోచనలకూ ప్రస్తుతం జరిగే ఫలితానికీ సంబంధం ఉండదు. వ్యవహారాలలో సమస్యలన్నీ విశ్వాసపాత్రులని అనుకునేవారిని కూడా నమ్మి జవాబుదారీలు అప్పగించవద్దు. ప్రతి పనీ స్వయంగా చూచుకోవడం మంచిది. ప్రయోజనాలా కార్యాచరణపై త్రిప్పలూ ఎక్కువగా ఉంటవి. 29, 2, 3 లో చేయు ప్రయత్నాలలో అనుకూలత ఎక్కువ.

రాజాజీహాలులో మద్రాసు శాసనసభ కాంగ్రెస్‌పార్టీ సమావేశ సమయంలో తీసిన చిత్రం: కొత్త నాయకుడు శ్రీ భక్తవత్సలంను, శ్రీమతి ఇందిరాగాంధిని, పదవీ విరమణచేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌ను చిత్రంలో చూడవచ్చు.

గ్రంథ సమీక్ష:

డా॥ సి. ఆర్. రెడ్డి

(రచన: గొర్రెపాటి వేంకట సుబ్బయ్య. డెమ్మీ సైజున 290 పుటలు, వెల: ఏడున్నర రూపాయలు. ప్రచురణ దేశి కవితా సుందరి, విజయవాడ—2)

జీవిత చరిత్రల విషయంలో మనం ఎంతో వెనుకబడి ఉన్నాం. మనం ప్రచురించే జీవిత చరిత్రలు వాస్తవికాలుగా ఉండవు. చదవాలనే కుతూహలాన్ని పుట్టించవు. ఒక్కొక్కరిని గురించి వ్రాసిన చరిత్ర చూస్తే ఆ వ్యక్తిలో మానవత్వమే లేదా అని అనిపించేటంత ఘోరంగాఉన్న సందర్భాలు కూడ ఉన్నవి."

ఈ మాటలు ప్రముఖ సాహిత్యవేత్తగా ప్రఖ్యాతి నెగ్రహించి, లాల లతపతిరాయ్ శిలా విగ్రహాన్ని ఇటీవల ఆవిష్కరణచేస్తూ చెప్పినవి. పండిట్ నెహ్రూ అన్న వాక్యాలు మన భారతీయ సాహిత్యాలలోఉన్న జీవిత చరిత్ర గ్రంథాలన్నిటికీ వర్తిస్తాయి. ఉంటే తారీఖుల తబిళీళ్లు లేకపోతే కట్టు కథలు—ఇంతకుమించి ఏ వ్యక్తి గురించి వ్రాస్తున్నారో ఆ వ్యక్తి జీవిత లక్ష్యాలను అతని సహజ స్వభావమును కన్నుకుట కట్టినట్లు చూపే ప్రయత్నము ఎక్కడోకాని తరచు కనిపించదు. ప్రజల దృష్టిలో మహనీయులు దగిన వ్యక్తుల జీవిత చరిత్రలను సాహిత్య అకాడమీవంటి సంస్థలు పని పట్టుకొని వ్రాయించవలసి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవతరించిన తరువాత పోటీ పెట్టి బహుమతులు ప్రకటించిన జీవిత చరిత్రలు రెండు. ఒకటి కాశీనాథుని నాగేశ్వరరావుగారిని గూర్చి; రెండవది డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డి గారిని గురించిన్నీ. మొదటి శీర్షికకు పరియైన గ్రంథము రాలేదని బహుమతి ఎవ్వరికీ ఈయకుండా ఉపసంహరించుకొన్నారు. రెండవ పోటీలో వచ్చిన ఒక్క గ్రంథానికీ ఆ బహుమతి ప్రదానం చేశారు. అయితే ఈ రెండు జీవిత చరిత్రలూ వోపికగా వ్రాసినవారు గొర్రెపాటి వేంకట సుబ్బయ్యగారు. వీరికి జీవిత చరిత్రలు సేకరించి, వ్రాసి ప్రకటించడం క్రొత్తకాదు. ఇదివరకు సరోజినీదేవి చరిత్ర వ్రాసి ఒక బహుమతి సంపాదించారు. శరత్ జీవిత చరిత్ర, 'చలం' జీవిత చరిత్రలు స్వంతంగానే ఎవరి ప్రోత్సాహం లేకుండా వ్రాశారు. అవన్నీ ఒక ఎత్తు. ఈ క్రొత్త జీవిత చరిత్ర ఒక యెత్తు. వేంకట సుబ్బయ్యగారింతవరకు రచించిన అన్ని గ్రంథములలోను ఇది తలమానిక మనవచ్చును. డాక్టర్ సి.ఆర్. రెడ్డి ఒక మహనీయ వ్యక్తి. ఆయనలో ఎందరో మహా మేధావులు అణగియున్నారు. ఒక విద్యావేత్త, ఒక రాజకీయ ప్రతిభాశక్తి ఒక విశిష్ట పరిపాలకుడు, ఒక సాహిత్య మనీషి, ఒక మహావక్త దాగియున్నారు. ఆంధ్ర దేశంలో అగ్రశ్రేణి నందుకున్న అప్రతిమాన ప్రతిభా వ్యుత్పన్నులు గల కొలది మంది మహా పురుషులలో వారొకరు. ఆయన జీవిత చరిత్ర అంటే, ఆయనలో అంతర్భరితమైన అంతర ఈ విశేషములన్నీ పైకి వెల్లడించాలికదా! ఇంతటి శక్తి సామర్థ్యాలు గల డాక్టర్ సి. ఆర్. రెడ్డి ఇంతటితోనే నిలిచి పోయారేమిటి అనే ప్రశ్న ఉదయించక మానదు. వేంకటసుబ్బయ్యగారు రచించిన జీవిత చరిత్రలో ఆకారణాలు రామలింగారెడ్డిగారి ప్రతిభలోని వైవిధ్యంవలన, వైరుధ్యంవలన వచ్చినవనిపించినట్టు నమ్మును. ఈ పుస్తకానికి పీఠిక వ్రాసిన నార్ల వేంకటేశ్వరరావుగారు, డాక్టరు రెడ్డి తన తెలివి తేటలకు, తన శక్తి సామర్థ్యాలకు తన ప్రాగల్భ్యాలకు తగిన విజయాలను సాధించలేదేమి? అని ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు ఈ జీవిత చరిత్రలో ఉత్తరము కనిపించదు. కాని రచయిత ఒకానొకచో చెప్పిన మాటలు ఒకింత సమాధానముగా తీసికోవచ్చునేమో!

ఈ గ్రంథకర్త తెలిపిన మాటలు: "ఆయన ప్రతిభకు తగినట్లు పని చేయలేదని నిందించెడి వారున్నారు కోట్లలుగా. కాని ఆయనకు ఏమి అవకాశ మిచ్చినది ఆంధ్రలోకము? భరతఖండము. ఏమైనా ఆయనకు ప్రత్యేక సన్మానము నిచ్చినదా? ఆయన వెలుంపు మన ముపయోగించుకొన గలిగినాము? యోగ్యతను గమనించి ప్రోత్సాహ మిచ్చు గుణము మనలో కలదా లేదా అను సంగతి ఆలోచించుకోవాలి" అన్నారు. "Telling you what I have done is not telling you what I am" నేనేంతేనో చెప్పడం, నేనేమిటో చెప్పడంకాదు అని రెడ్డిగారే అన్న ఫలోక్తి తీసికొని వేంకట సుబ్బయ్యగారు ఈ గ్రంథము రచించారు. ఈ రచనకు వీరెంతో శ్రమపడి చాల విషయములను సేకరించి వాటిని విశదీకరించారు. 44 అధ్యాయములుగా విభజించిన ఈ జీవిత చరిత్ర 290 పుటల నాక్రమించినది. పుస్తకము చివర అనుబంధములో ఆ యా తేదీలలో జరిగిన సంఘటనలు వరుసగా తెలిపినారు. అక్కడక్కడ కొన్ని చిత్ర పటములను కూడ పొందుపరచి ముద్రించినారు. కట్టమంచివారి కవితా ప్రాశస్త్యము, సాహిత్య కృషి, విద్యా వినిర్మాణ కౌశలము, రాజకీయ నేతృత్వము ఆయన నొక్క ఉత్తమ శ్రేణిలో కూర్చుండ బెట్టినది. జీవితములో—జరిగిన పలు ఉదంతములను క్రోడీకరించుట తప్ప, రామలింగారెడ్డి సాధించిన ప్రత్యేకతలు ఎందులో ఎంతగా రాణించినదియును ఈ చరిత్రలో సమగ్రముగా తెలిసినట్లు లేదు. అంతేకాదు రామలింగారెడ్డి తెనుగు సాహిత్య లోకములో నూతన యుగ సంధ్య ప్రవేశ పెట్టిన రెండు ఉత్తమ గ్రంథములను రచించినాడు. ఒకటి ముసలమ్మ మరణము, రెండవది కవిత్వ తత్త్వ వివారము. ఒకటి కవితా రంగములోను, మరొకటి విమర్శ రీతులలోను విప్లవము తెచ్చినది. దీనినిగూర్చి ఈ గ్రంథకర్త ప్రస్తావించారుకాని ఈ గ్రంథములకుగల ఉన్నత స్థానమును వానిపై వచ్చిన విమర్శ ప్రశంసలను వివరించలేదు. అట్లే రెడ్డిగారు ఫలోక్తికి, వక్తృత్వమునకు పెట్టినది పేరు. వారి సుభాషితాలు కొన్ని ఫలోక్తులు పేరున 'భావలహరి' పేరున ఒకటి రెండు పుటలలో తెలిపినప్పటికిని రెడ్డిగారి ఉజ్జ్వల శక్తి సామర్థ్యాలను దిఙ్మాత్రముగానైనను సూచించునట్లు లేవు. అయినను—ఈ గ్రంథములో రామలింగారెడ్డిగారిని గూర్చి ఎన్నో విషయము లొక చోట చేర్చి, ఒక జీవిత చరిత్ర లాగున సమకూర్చి నందులకు గొర్రెపాటి వేంకటసుబ్బయ్యగారిని, ఇట్టి అవకాశము కల్పించిన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారిని అభినందింపవలసి యున్నది.

గురజాడ వెలుగుజాడ

(విమర్శ వ్యాసముల సంపుటి. రచన కె. వి. రమణారెడ్డి, 1/8 క్రౌను సైజులో 200 పుటలు. ప్రచురణ: విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ—4. వెల: మూడు రూపాయలు.)

"ఎదురుగా సముద్రం ఉంది. ఎగువను ఆకాశం—గట్టూ గనిమలా లేనివి ఆ రెండున్నూ, అద్భుతాలకు పుట్టిళ్లు. గురజాడ నాకు కనిపించేది అట్లాగే. నాని చిట్టిబారలు, పొట్టి అంగలు, బారలుచాపి అగాధ సముద్రాన్నీ అంగలువేసి అనంతాంబరాన్నీ కొలిచి వాటి నుంచి పరమార్థాలను ఒలిచి పాఠకుల ముందు రాశిపోస్తున్నానే భ్రమ లేదు నాకు. కాకుంటే మేరలను సూచిస్తున్నాను. కాబట్టి ఈ గ్రంథం ఒక దేశాచిత్రం వంటిది. కాని, నిలువు చిత్రం కాదు." అని కె. వి. రమణారెడ్డిగారు తాము వివిధ పత్రికలలో గురజాడను గూర్చి రచించిన వ్యాసములను ఒక సంపుటముగా సేకరించి ప్రకటించిన ఈ పుస్తకము ముందు మాట మాటలో చెప్పుకొన్నారు. గురజాడ జీవితంతో నాటి సమకాలీన సమాజ వ్యవస్థను జరపరచి, కవిమీద సమాజము, సమాజము మీద కవి ప్రసరించిన ప్రభావములకు మూల్యము కట్టుట ఈ వ్యాసములలో చేసిన పరిశ్రమ. వీటిలో 'గురజాడను' సమవ్యక్తిగాను, యుగకర్తగాను, నవ్య సాహిత్య నిర్మాతగాను, భావవిప్లవవాదిగాను ప్రతిపాదించిన సందర్భము లున్నవి. గురజాడ, రాయప్రోలు—వీరిరువురిని పోల్చి నవ్య సాహిత్య పురుటను కురుగంటివారు రాయప్రోలువారి పెట్టిరే, అది పూదిపి, 'గురజాడ' వారికి రమణారెడ్డిగారు తిరిగి కట్టబెట్టారు. ముఖ్యంగా ఈ అంతర్వాన్ని కావ్య వస్తువులో పెచ్చుగా కనిపెట్టి, గురజాడ కవిత్వ తత్త్వాన్ని వివరంగా రమణారెడ్డి చర్చించారు. ప్రేమతత్త్వంలో కూడ ఒక విశిష్టత కనిపించినట్లు పైకి తీసి చూపించారు. భావంలో, భాషలో ఒక క్రొత్త బాట తొక్కినవాడు కావున 'గురజాడ' స్వయంగానే ఛాతీ విరుచుకుని యిట్లనగలిగాడని శ్రీ రమణారెడ్డివారి మాటలే ఉదాహరణగా చూపించారు.

"సాహిత్యరంగంలో యిప్పుడు నేను కనిపిస్తున్న కృషికి సమతుల్యమైన కృషి భారతదేశంలో మరెక్కడా కనిపించదు" అని గురజాడ డైరీ.

గురజాడ పర్వతోముఖ ప్రతిభ, కావ్య నాటక, కథానికా రచనలలోనే కాక విద్యా రంగములోను, సమాజ వికాసములోను, భావ వైఖరిలోను ఆయన సాధించిన విప్లవ విధానములవలన వ్యక్తమగుచున్నవి. గురజాడ గూర్చి పదిహేను శీర్షికలలో వివులీకరించిన యీ వ్యాసములలో రమణారెడ్డిగారు బహుభంగుల సమగ్ర-పరిశీలన చేయడానికి ప్రయత్నించారు. గురజాడ సాహిత్య సృష్టిని కూలంకషంగా చర్చించిన తెలుగు పుస్తకం 'గురజాడ వెలుగు జాడ' ఒకటే అనడంలో అభ్యంతరం ఏమీ ఉండకూడదు.

రాజకీయ బేతాళ పంచవింశతిక

ఇది ఇరవై అయిదు కథల సంపుటం రచన: ముళ్ళపూడి వేంకటరమణ, ప్రచురణ: నవోదయ పబ్లిషర్స్, విజయవాడ—2. 1/8 క్రౌను సైజులో 284 పుటలు వెల: అయిదు రూపాయలు)

విక్రమార్కుడి మార్కు సింహాసనంలో—సినీమాలోకంలోని సింహాసన సాంఘికాలకథలు చమత్కారంగా చెప్పి, నేటి తెలుగు సినీలోకంలోని వ్యక్తులను వ్యంగ్యంగా చిత్రించిన ముళ్ళపూడి వేంకటరమణ. ఈ పుస్తకంలో మన తెలుగు రాజకీయాలలో తిరిగే వ్యక్తులను వ్యంగ్యంగా చిత్రిస్తూ పౌరాణిక కథలు వ్రాశారు. ఇవి యొక వారపత్రికలో మొదట ప్రకటించినప్పుడు పాఠకుల్ని కొంతవరకు ఉత్కంఠలోనికాయి. దీనిలోని కథానాయకుడు "సుబ్బరాజు"—అంతగా చదువుకున్నవాడు కాదు—కాని, ఎలెక్షన్లు, యివారాలు, అవిశ్వాస తీర్మానాలు ఇవన్నీ తెలిసినవాడే. ఆ పెద్దమనిషితో పరిచయమున్న కథనాయక పాత్రంతో కూడిన సన్నివేశాలలో ప్రజాస్వామ్యాలు, పార్టీ వ్యవహారాలు పొందిన రాద్ధాంతాలు సిద్ధాంతాలు చమత్కారంగా ఈ కథలలో దర్శన మిస్తాయి. కిట్టినవాళ్ళు కొందరు, ఈ కథలకు ప్రేరణ అమెరికన్ గ్రంథం ఒకటి ఉందని అంటారు. ఆ అమెరికన్ గ్రంథం మాట దేవు డెరుగు కాని—ఆంధ్రలో కరుడుకట్టిన రాజకీయ వాదులలో ఎలెక్షన్ సమయాలలో జరిగిన తంత్ర కుతంత్రాలను, ఎత్తు పైఎత్తులను కూడగట్టి యింత వినోదాత్మకమైన కథలను ప్రకటించినందుకు ముళ్ళపూడి వేంకటరమణ చాల ప్రశంసకు పాత్రుడవుతున్నాడు అయితే దీనిలో ప్రతి కథలోను ముళ్ళపూడి రమణ మార్కు ముద్రలు మాటల మోటాటలలోను, వాక్యాల అల్లికలలోను, పాత్రల ఉల్టా పల్టీలలోను, కథలు పొందిన క్రొత్తరకం పాత్ర పోకిళ్లతోను అడుగడుగునా ఆవో దవరుస్తున్నాయి.

—శ్రీవాత్సవ.

శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దండకము

(రచయిత: భక్తకవి, కామవరపు సూర్యనారాయణ, శ్రీ గౌరీపతక వాఙ్మయ మంజరి అల్లవరము, అమలాపురం తాలూకా; పుటలు: 12+18, వెల: ఉచితము.)

స్కాంద పురాణాంతర్గతమైన శ్రీ వాసవీ కన్యక సంక్షిప్త చరిత్రతోపాటు, శ్రీ కన్యకా పరమేశ్వరీ అష్టకము, స్తోత్రము, దండకము సంప్రదాయ సిద్ధమైన శైలిలో రచింప బడిన ఈ కృతి పెనుగొండ క్షేత్రవాసి యైన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవికి అంకిత మివ్వబడినది. "జయ జయ జయహో మహాదేవి శ్రీమాతరంబా మహాదేవదేవి శ్రీ లోకైక పూజ్యే అనాద్యదేవో మహాకారికే శారదే హేమపాలక్షి! వంశాకరి శ్రీంకారి శ్రీకారి లోకైక మాతస్సా రాజిలారే...."

ఇదొక పద్య పుష్పమాల శైలిలో శ్రీ సర్వనారాయణగారి దండకము సాగింది.

—పరుపల్]



నిర్మాణంలోవున్న కొత్త భవనం-కళాకారుని ఊహాచిత్రం.

హిందీ మహావిద్యాలయం

శ్రీ వానిరాజు ప్రకాశం

ముక్కోటి ఆంధ్రులకు ముఖ్యపట్టణమై వెలసిలుతున్న హైదరాబాద్ నగరం భారతీయ భాషలకు కూడలి. ఉత్తర, దక్షిణ భారతదేశానికి చెందిన అన్ని రకాల సంస్కృతులకు నగరం కేంద్రం.

అధిక సంఖ్యాకులు మాటాడే తెలుగు, ఉర్దు భాషలతోపాటు హిందీ కూడా ఇక్కడ బాగా అభివృద్ధి చెందుతూ, అన్ని వర్గాలలోనూ చలామణీ అవుతున్నదని చెప్పటానికి హిందీ మహావిద్యాలయమే నిదర్శనం. దక్షిణాదిన పేరుమోసిన ఆంధ్రదేశంలో అందులోనూ రాజధానిలో హిందీ భాషకు ప్రత్యేకంగా కళాశాల నొకదానిని ఏర్పరచడం ఆంధ్రుల ఔదార్యాన్ని, పరభాషా సహనాన్ని వెల్లడిస్తుంది.

హిందీ మహావిద్యాలయ స్థాపన అతి సాధారణంగా జరిగిపోయింది. నగరంలోని హిందీ భాషాభిమానులు, భాషావేత్తలు కలిసి 1960 నవంబరు 11 న 'హిందీమహా విద్యాలయ సమితి' అన్న సంఘా న్నొకదానిని స్థాపించారు. త్వరలో నగరంలో హిందీ బోధనా భాషగా ఉండే కళాశాల నొకదానిని ఏర్పాటు చేయడమే సంఘం లక్ష్యం.

హిందీ ప్రాధాన్యం పెరిగిపోతున్న ఈరోజులలో హిందీ భాషకోసం ప్రత్యేక కళాశాల ఉండాలని భావించటం తప్పు కాదేమో! తొలుతగా ఈ అభిప్రాయాన్ని సూచించినవారు హైదరాబాదు మాజీ మంత్రి, కీర్తిశేషులు శ్రీ వినాయక్‌రావ్ విద్యాలంకార్. ఇక్కడ శ్రీ వినాయక్‌రావ్ పేరు వినినవా రుండరు. వారు పెక్కు రంగాలలో చేసిన సేవ ప్రజల దృష్టిని బాగా ఆకర్షించింది.

శ్రీ వినాయక్‌రావ్ తమ అభిప్రాయాన్ని గురించి పదుగురు మిత్రులతోను ముచ్చటించారు. వారంతా ఈ ఆశయానికి ప్రోత్సాహమిచ్చి, తమ సహకారాన్ని అందజేశారు. కళాశాల స్థాపనకు త్వరితగతిని ఏర్పాట్లు చేయగలందు తగిన [illegible] విద్యాలయ సమితి'' ని ఏర్పాటు చేసుకొని ఆ భారాన్ని నిర్వహించడానికి పలువురు పెద్దలు ముందుకు వచ్చారు.

ఈ సమితికి శ్రీ రాజా పన్నాలాల్ అధ్యక్షత వహించారు. నగరంలో ప్రముఖ న్యాయవాది శ్రీ వెంకటస్వామి ఉపాధ్యక్షులు, శ్రీ గంగారామ్, సంస్థాపక కార్యదర్శి, శ్రీ వాసుదేవ్ నాయక్, కోశాధికారి. వీరుగాక మాజీ విద్యాశాఖాధికారి శ్రీ డి. డి. షేందార్కర్, శ్రీ వి. నాయక్‌రావ్ విద్యాలంకార్, డాక్టర్ సత్యలేకర్, కె. టి. కుంకర్ణి, కృష్ణదత్తు గారలు స్థాపక సభ్యులుగాను ఉన్నారు. ఈ సంస్థను అనతికాలంలోనే రిజిష్టరు చేయించి, సభ్యులను చేర్చించటం మొదలెట్టారు.

వెంటనే కళాశాలను స్థాపించాలన్న భావన, కుతూహలము ఈ సమితికి కలిగి, 1960 నవంబరులో ఉస్మానియా విశ్వవిద్యాలయంవారి అనుమతి అభ్యర్థించారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణదత్తు.

ఆంధ్రుల ముఖ్యపట్టణంలో హిందీభాష కొక కళాశాల ఉండటం ఉస్మానియా అధికారులకు నచ్చలేదు కాబోలు, వెనువెంటనే అనుమతివ్వలేదు. కళాశాల నిర్వాహకులు చేసిన అభ్యర్థనలు చివరకు నిష్ప్రయోజనం కాలేదు. 1961 ఆగస్టు 21 న అనుమతి లభించింది. కాలేజీని స్థాపించటానికి సర్వ సన్నాహాలు చేసి సిద్ధంగా ఉన్న నిర్వాహకసంఘం వెంటనే శ్రీ యూనివర్సిటీ తరగతులను ప్రారంభించారు.

సంవత్సరకాలం జయప్రదంగా గడిచింది. 1962 మే నెలలో డిగ్రీ తరగతులను ప్రారంభించటానికి కూడా ఉస్మానియావారు అనుమతిచ్చారు. తరగతులు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. 1964 నాటికల్లా కళాశాల, మొదటి స్థాయికి చెందినదిగా పరిగణింపబడుతుంది.

హిందీ కళాశాల స్థాపనలో మాజీ కేంద్ర విద్యామంత్రి డా. కె. ఎల్. శ్రీమాలి విశ్వహించిన పాత్ర విశిష్టమైనది. వారు కళాశాల నిర్వాహక సంఘానికి ఎప్పటికప్పుడు సలహాలు నిస్తూ తోడునీడగా నిలిచారు. కళాశాలకు ప్రారంభోత్సవం చేయటానికి వారే అంగీకరించారు.

మొదటి సంవత్సరం కేవలం 17 మంది మాత్రమే కళాశాలలో చేరారు. అందులో ఎనిమిది మంది మాతృభాష హిందీ కాదు. తెలుగువారు, మహారాష్ట్రులు, గుజరాతీవారు, చివరకు ఒక ఆంగ్లేయుడు కూడా హిందీ కళాశాలలో విద్య నభ్యసించారావటం, నిర్వాహకుల విశాల దృష్టిని తెలియజేస్తుంది. ఈవాడు కూడా ఎందరో ఇతర రాష్ట్రాలవారు వారి మాతృభాష హిందీ కానప్పటికీ, ఇక్కడ చేరి హిందీ భాషనే అధ్యయనం చేస్తున్నారు.

నిర్వాహకవర్గంలోను, కళాశాల నిర్వహణకు విరాళా లిచ్చినవారిలోను నగర ప్రముఖులు శ్రీ పన్నాలాల్ పితీ గారిదే అగ్రస్థానం. తొలుతనే వారు పదివేల రూపాయలు విరాళమిచ్చారు. శ్రీమతి యశోదాబాయ్ ధర్మనిధి తరఫున 12,500 రూపాయలు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళాశాల భవనాల నిర్మాణం నిమిత్తం మూడు ఎకరాల స్థలాన్ని ఇచ్చింది.

విద్యాలయం ఆవశ్యకతనుగుర్తించిన శ్రీ త్రిశేషులు వినాయక్‌రావ్ విద్యాలంకార్.

భవనాల నిర్మాణం విద్యానగరంలో శరవేగంతో సాగిపోతున్నది. ఎనిమిది లక్షల రూపాయలు ఖర్చు చేయాలని అంచనా. కేంద్రం ముప్పైవేల రూపాయలు ఇచ్చింది. రాష్ట్రప్రభుత్వం కూడా ఇరవైవేల రూపాయలు మంజూరు చేసింది. 1964 జనవరి 26 న ఈ భవనాలలోకి తరగతులను తరలించాలని నిర్వాహకుల యోచన.

హిందీ బోధనా భాష యైనప్పటికీ ఆంగ్ల భాషకుకూడా సముచిత స్థానాన్ని కల్పించారు. ప్రతి ఒక్కరూ ఆంగ్లం విధిగా చదివితీరాలి. ప్రాంతీయ భాషగా హిందీ లేక తెలుగును అభ్యసించవచ్చును. ఇనిగాక హిస్టరీ ఎకనామిక్స్, పాలిటెక్స్, సంస్కృతాలను 'గ్రూప్' క్రింద అధ్యయనం చేయవచ్చును. మొత్తంమీద ఈ అంశా లన్నింటినీ హిందీలోనే బోధించటం ఇక్కడి విశేషం. ఏడాదిపది చాపలు హాట్లాదేవరు ఇక్కడ హిందీ నేర్చుకొంటున్నారు. దాదాపు అరవై శాతం హిందీయేతరులు ఉండటం నేడు హిందీ భాషపై ఎక్కువవుతున్న మక్కువకు ప్రత్యక్ష నిదర్శనం.

విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ గజపత్ గాజే.

ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణదత్తు హిందీ భాషలోనే మెళకువలను అమూలాగ్రంగా అధ్యయనం చేసిన పండితులు. గుల్‌బర్గా, హైదరాబాదులలో విద్యాభ్యాసం చేసి, కొంతకాలంపాటు శేఠన స్మారక పాఠశాలలో సహాయ ప్రధానోపాధ్యాయులుగ పనిచేశారు. వారి ఆధ్వర్యాన కళాశాల బహుముఖంగా పురోగమించే అవకాశా లున్నాయి.

క్రమశిక్షణ విషయం ప్రస్తావిస్తూ "ఇక్కడ అన్నిచోట్ల ఉన్నట్లు, వందలకొంది విద్యార్థులు లేకపోవటం మాకు ఒక రకంగా లాభదాయకమే. ఉన్న కొద్దిమందిలో ప్రతి విద్యార్థినీ ప్రత్యేక శ్రద్ధతో కనిపెట్టవుంటే, వారంతా చక్కని పౌరులుగా తయారవుతారని" కృష్ణదత్తుగా రన్న మాటల్లో అవాస్తవికత ఏమీ లేదు.

"పెద్ద పెద్ద కళాశాలల్లో ఉన్నట్లు మాకు 'ఖాళీ పీరియడ్లు'' లేవు. ప్రతి గంట విద్యార్థి పనిచేయాలి. ట్యుటోరియల్ పని కూడా ఇక్కడ చేయించి వారికి చక్కని శిక్షణ ఇస్తున్నాం'' అన్నారు వారు.

పరీక్షా ఫలితాలు కూడా ఉత్సాహకరంగా ఉన్నాయి. మొదటి సంవత్సరం 72 శాతం రెండవ సంవత్సరం 80 శాతం విజయం సాధించటం జరిగింది.

విద్యార్థులతో గాదు, ఉపాధ్యాయులక్కూడా సంఘా లున్నాయి. తరచుగా వీరు సమావేశమయి భవిష్యత్ కార్యక్రమాలను చర్చిస్తూ గతాన్ని మంచీ—చెడుల వెలుగులో సింహావలోకనం చేస్తుంటారు.

1965 తరువాత 'సైన్సు' తరగతులను కూడా ప్రారంభించ నున్నారు. పాఠ్య పుస్తకాల సమస్య విమోచనం ధరిస్తుందని వారు అంతా భావించారు. కాని, హిందీలోనే ఇవన్నీ అందుబాటులో ఉన్నాయి. అందువల్లనే యిబ్బందిలేకుండా తరగతులు నిర్వహిస్తున్నా 1965 నాటికి సైన్సు గ్రంథాలు కొన్ని అధిక సంఖ్యలో లభ్యం కావచ్చును. గ్రంథాలయం, ప్రయోగశాలలను విస్తరించి, విద్యార్థుల దైనందిన అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో వ్యాప్తి చెందుతున్న హిందీ భాషకు దక్షిణాదిన ఒక కళాశాల ఉండటం ముదావహం. హిందీ భాషా వ్యతిరేకులకు 'కంచుకోట' అనబడే దక్షిణ భారతదేశంలోని ఈ కళాశాల హిందీ భాషావ్యాప్తికి, బహుళంగా తోడ్పడగలదని, రాజభాషలో గల స్వారస్యాన్ని అందరికీ అందజేసి, దక్షిణ, ఉత్తర దేశాల మధ్య గల విభేదాల తెరలను తొలగించి, జాతీయ సమైక్యతకు తోడ్పడగలదని ఆశించవచ్చును.

అంతరిక్షంలో అధికారం:

(5 వ పేజీ తరువాయి)

శ్రీ బుఖారి

ప్రభుత్వంతో అంతర్జాతీయమయిన ఒప్పందాలు చేసుకునే హక్కున్నదని అమెరికా అంగీకరిస్తున్నది. ఇలాగే ఆయా వ్యక్తుల చర్యల బాధ్యతల విషయం కూడా ఆయా ప్రభుత్వాలదే అని అంగీకరిస్తున్నది.

3. ఇతరదేశాల శాంతియుత గగన పరిశోధనలకు విఘాతం కలిగించే అవకాశాలున్నప్పుడు, ఒక దేశం తన అంతరిక్ష ప్రయోగాలకు పూర్వమే ఇతర దేశాలతో సంప్రదించడంకలకు కుదుర్చుకోవాలి. ఇది రష్యా విధించిన మూడవ నిబంధన. ఇది చూడటానికి చాలా ఆమోదయోగ్య మయిన నిబంధనలాగే కనుపిస్తుంది. కాని, దీనివల్ల అంతరిక్షంలో ఒక పెద్ద వీటో ఏర్పడవచ్చును. అయితే ఇతరదేశాల అంతరిక్ష ప్రయోగాలకు విఘాతాలు కలిగించే అవకాశా లున్నప్పుడు, ఒక ప్రభుత్వం ప్రయోగాలను ఆపమని ముక్తముందుగా 'ఇతర రాజ్యాలతో ఒడంబడికల కుదుర్చుకోవాలన్న నియమం సిద్ధాంతరీత్యా అమెరికా కూడా అంగీకరిస్తుంది.

అంతరిక్షంలోనుండి ఆయా దేశాలకు సంబంధించిన సమాచారాల సేకరణం అంతరిక్ష విజయంలో మానవ అర్హతలకే అడ్డంకి కలిగించగలదనీ కనక ఇది కూడదని రష్యా నాలుగవ నిబంధన ఏర్పరచింది. సముద్ర మధ్యలో నుంచి చలాయాచిత్ర గ్రహణాదులు, పరిశీలనలు న్యాయసమ్మతాలే. ఇలాగే అంతరిక్షంలోంచి కూడా ఛాయాచిత్రగ్రహణాదులు అంతర్జాతీయ న్యాయసూత్రాలకు ఐక్యరాజ్యసమితి ప్రణాళికకు సమ్మత మయినవే, అవులలో ఉన్న యథార్థ పరిస్థితి ఇది. ఇంతేకాదు. ఇటువంటి అంతరిక్ష పరిశీలనలవల్ల ఒక్కొక్కప్పుడు పొరబాటువల్ల గాని, తప్పుడు అంచనాలవల్ల గాని సంభవించే హానాత్పాతం గ్రామాల అపారాల నుండి సంరక్షించుకోవచ్చును. నిదురపోతున్న ప్రధానమైన దేశాలు యిటువంటి పరిశీలన చాలా అవసరం.

సైనికావసరాలకోసమైనా ఇటువంటి పరిశీలనలు నిషేధించడం మంచిదికాదు. పోనీ అనుకొన్నా పరిశీలనల విషయంలో ఇది ఇండుకోసం జరిగిందని తెల్పి చెప్పడం చాలా కష్టమయి పోతున్నది. అంతరిక్ష యాత్రికుడు గోర్డన్ కూపర్ అమెరికాలో రోదసి, అగ్నిబ్బాలు, చిట్టచివరి తన యిబ్బందులనించి నిష్పక్షంగా కనిపించాయని అన్నాడు. అయితే ఇతనిని దుర్భాష్య సమాచారం సేకరించిన వ్యక్తి అని నిర్ణయించవచ్చునా? రష్యా గగనవిహారులు విమాన సైన్యోద్యోగులు. వారు అమెరికామీద నించి ఎగిరినప్పుడు కెమేరాలు దగ్గిర ఉంచుకున్నారు. మరి వారి మాటేమిటి? నాలావరణోపగ్రహాలు ఆయా దేశాల తావరణ పరిస్థితులు స్పష్టంగా గ్రహిస్తున్నాయి కదా? వాటి మాటేమిటి?

నిజానికి ఇటువంటి పరిశీలనలు న్యాయసమ్మతమైనవే. సాంఘికంగా అత్యావశ్యకమయినవి కూడా. ఈ విషయంమీద కుళ్ళుకలు లేవే చర్చలకు అమెరికా అంగీకరించదు.

అంతరిక్షంనించి చేసిన పరిశీలనలు న్యాయసమ్మతమైనవో, కావో నిర్ణయించడానికి, అది సైనిక వ్యవహారమా? కాదా? అన్న ప్రశ్న అవసరం. దురాక్రమణ దృష్టిలో చేసిందా? శాంతి ప్రయోజనం కోసం చేసిందా? అన్న ప్రశ్నలే ముఖ్యములైనవి. రష్యా గగనవిహారులు ఆ దేశం విమాన సైన్యోద్యోగులే. అంతమాత్రంచేత వారి చర్యలు అడ్డుతగిలి వక్కాణలేము. ఏది ఎలా నున్నా అంతరిక్ష పరిశీలన సైనిక దృష్టిలో చేసిందా? కాదా? అని నిర్ణయించడానికి తగిన ప్రమాణములు అవధు లేవు లేవు.

అంతరిక్షం ఒక విహారయాత్రకు వెళ్ళినట్లు [illegible] తీసికి వలసిన [illegible] శాస్త్రాన్ని గురించి చర్చించినా, అంతరిక్షంలో సైనికావసరాలను గూర్చి పరిశీలించినా, వార్తా ప్రసారాలను గురించి చర్చించినా భూతలంమీద వ్యవహారాలకు, అంతరిక్ష విషయాలకు తప్పక ముడిపడి తీరుతుంది. అంతరిక్షాన్ని ఘోర ప్రచ్ఛన్న యుద్ధంలోనించి వేరుచేసి ప్రత్యేకంగా పరిశీలించవచ్చునని భావిస్తున్నవా రందరు కేవలం స్వప్నప్రపంచంలో జీవిస్తున్నవారే.

భూతలంమీద నిరాయుధీకరణాది ఒప్పందాలు ఏర్పడేవరకు స్వతంత్ర ప్రపంచ క్షేమం దృష్ట్యా అమెరికా తదంతటా తానై అంతరిక్షంలో సైనికవ్యవహారాల కార్యక్రమం విరమించడానికి.

భూతలంమీద సైనికసమస్యలు పరిష్కారమైనప్పుడు, అంతరిక్ష సమస్యలు కూడా వాటంతటనే పరిష్కరించబడగలవు. ఇవి రెండు ఒకేసమయంలో ముడిపడినవి. అయితే అంతమాత్రంచేత భూతలంమీద ఆయుధ సమస్యలు లేనేలేవా, అంతరిక్ష వ్యవహారాలు పరిష్కరించడానికి కూడదని అన్నట్లా? [illegible]

ఇస్లాం మతం

—ఈనాటి సవాళ్లు

అవసరమైన మార్పులు చేసుకుంటూ వర్తమాన 'సున్నీ'తో మనం ముందుకు పోవాలి. గతంతో సంబంధము పోగొట్టుకోరాదు కూడా. ఇది నేడు అవసరం. ఇదే 'ఇస్లాం'కు ఆధునిక యుగం సవాల్, అని శ్రీ అబ్దుల్ వహాబ్ సాహెబ్ బుఖారి మద్రాసు విశ్వ విద్యాలయం తరఫున శ్రీ ఉస్మాన్ మహమ్మద్ ఇస్మెయిల్ గారిచే స్థాపించబడిన ఉపన్యాసావళిలో గత శుక్రవారం "ఇస్లాం ఆధునిక యుగం సవాల్'' అన్న అంశముపై ఉపన్యసిస్తూ చెప్పారు.

శ్రీ అబ్దుల్ వహాబ్ బుఖారి తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: 14 వ శతాబ్దంనాటి వాక్పాన కాఠిన్యతనే ఇస్లాం నేడు కూడా అనుభవిస్తున్నది.

అదృష్ట వశాత్తు, ప్రవక్తను దేవుని స్థానానికి ఎత్తడమనే సమస్య ఇస్లాంకులేదు. ప్రవక్తను దేవుని స్థానానికి ఎత్తడానికి సూఫీలలో కొందరు బాహాటంగాను, రహస్యంగాను ప్రయత్నించారు. అయితే ప్రవక్త "దేవుడు మినహా పూజార్హులెవ్వరూ లేరు. మహమ్మద్ దేవుని శిష్యుడు'' అని గట్టిగా ప్రవచించినందున దైవ దూషణకు బహిరంగంగా ముందుకు రావడానికి ఎవరూ సాహసించలేదు. దేవుని స్థానానికి ప్రవక్తను ఎత్తడమనే విషయాన్ని ఎంత కుతర్కమైన వక్తతో చెప్పిన పూర్తిగా అమాయకులైన ముస్లింలు కూడా ఆమోదించారు. ఎంత పవిత్రుడైనా ఒక వ్యక్తి ఎలా కూడా పొరపడడు అనటం ఇస్లాంలో లేదు. ముస్లింలో ఒక వర్గంవారు తమ నాయకులు పొరపడని వారనే అభిప్రాయము ఉండవచ్చు. కాని వారిలో కూడా స్వతంత్ర యోచనాపరులైనవారు ఎక్కువగా ప్రజాస్వామ్య దృక్పథాన్ని తీసుకుంటున్నారు. గనుక, ఇస్లాంలో సంస్కరణ స్థితి ఏమంత చిక్కు అయినదికాదు. కాని, ఇస్లాంలో నేడు కూడా కొంత కాఠిన్యత కానవస్తున్నది. దేవునికీ మానవునికీ మధ్య మధ్యవర్తిగా వ్యవహరించే ఒక తరగతి ప్రజల ఉనికిని ఇస్లాం సహిస్తుం దనటం ఇస్లాంను గూర్చి పలికే ప్రగల్భాలలో ఒకటి. ఇది నిజమే. ఉలేమాలు సంఘములోను, మతంలోను గౌరవాధికార ప్రతిపత్తిని పొందారు. ఇస్లాం అధ్యయనానికి మతానికి వీరు చేసిన సేవలమబట్టి వీరికి ఆ ప్రతిపత్తి వచ్చినది. కాని వారిలో పొరపాటనేది లేకపోవడము వల్లకాదు. ఈ అంశాన్నే ఇమామ్ అబూ హానీఫా సమగ్రంగా వివరించి ఉన్నారు. తన శిష్యులలో ఇద్దరు—అబూ యూసుఫ్, మహమ్మద్ న్యాయ శాస్త్రాంశముపై తన అభిప్రాయంతో విభేదిస్తే వారి నిర్ణయమే అంగీకరించబడాలని ఇమామ్ అబూ హానీఫా ప్రకటించి ఉన్నారు. మత పండిత్యాలకు అంటీముట్టనట్లున్న ఈ ఉలేమాలకు సంఘంలో గౌరవ స్థానమున్నందుకు ఎవ్వరూ అసూయ పడరాదు. అయితే మతవ్యాఖ్యాతలు ఉలేమాలు చెప్పే మాటలే తుది వాక్యాలని తీసుకోరాదు. వారిలో ఎలాంటి పొరపాట్లు ఉండవని భావించరాదు. జరిగితే ఇస్లాం పురోగతి ఆగిపోతుంది. కాని దురదృష్ట వశాత్తు నేడు ముస్లిం సంఘంలోని పరిస్థితి ఇదేనేమో అనిపిస్తుంది. ఈ దృక్పథంలో మార్పు అవసరమని నా కనిపిస్తుంది. జీవితమనేది నిర్విరామమైన ప్రగతి. మనుగడకు మార్పు అనేది మార్చరాని ప్రక్రియ. ఇస్లాం ఎప్పటికీ నిలిచి ఉండాలంటే పునః సర్దుబాట్లు తప్పనిసరి.

రెండవ కాలీఫ్ ఉమర్ 1 కాలంలోనే మార్పులు, పునర్ సర్దుబాట్లు అవసరమయ్యాయి. తాత్కాలికపు వివాహాలు, విడాకులు, పన్నులకు సంబంధించిన చట్టాలలో కొన్ని సర్దుబాట్లను కాలీఫ్ చేశారు. ప్రవక్త కాలంలో తాత్కాలికపు వివాహాలు కొన్ని నిర్బంధాలకు లోబడి, కొన్ని కొన్ని పరిస్థితులలో అనుమతించబడేవి. ఎందుచేతనంటే అది సంధికాలము. ఈ సర్దుబాట్లనే ప్రథమ కాలీఫా అబూబాకర్ కొనసాగించారు. కాని సంఘం మామూలు స్థితికి వచ్చి స్థిరపడేనాకు, ఈ తాత్కాలికపు వివాహాలు, పాతకాలం నాటివయినాయి. అనవసరమైన వయినాయి. ఇందుకు కారణము ప్రత్యేక పరిస్థితులలో బహు భార్యలను కల్గి ఉండేందుకు ఇస్లాం వీలు కల్పించింది. కాలీఫ్ ఉమర్ ఈ పరిస్థితిని మెచ్చుకొని 'ముత్తా' (తాత్కాలిక) వివాహాలను న్యాయ విరుద్ధమని ప్రకటించారు. ఇదేవిధంగా ప్రవక్త కాలంలో గుర్రాలపైన పన్ను విధించేవారుకాదు. కాని కాలీఫ్ తన కాలంలో గుర్రాలపై పన్ను విధింపును ప్రవేశపెట్టారు. మద్యము నిషేధించబడినప్పుడు, ఆ మద్య ముంచబడే పాత్రలు కూడా నిషేధించబడినవి. అప్పుడు ప్రజలకు మధ్యము జ్ఞాపకము రాకుండా చేసేందుకు అలా చేయడము అవసరమైనది. ఆ సమయములో ఉమర్ కూర్పులుచేసి, సిద్ధముంచే పాత్రలపై నిషేధము లేదని ప్రకటించారు. ఎన్జిక్యూటివ్‌నుండి న్యాయ విభాగాన్ని (జ్యుడిషియరీని) వేరు పరచినది కాలీఫ్ ఉమర్. ఈ రెండు విభాగాలు ఒకే అధికారం క్రింద ఉండటము ప్రమాదభూయిష్టమని ఆయన భావించారు. దున్నేవాడిదే భూమి అని పకటించినది కూడా ఆయనే. వ్యవసాయ శాసనలలో ఇది ఆధునికమైన సంస్కరణే! ప్రవక్త కాలంలో ఇవన్నీ లేవు. విస్తృతాంతరము సంఘము, చాలా మారింది. ఇస్లాంలో మార్పులు పునఃసర్దుబాట్లు తప్పనిసరి అయ్యాయి.

ఇస్లాంకు సంబంధించిన శిక్షాస్మృతులలో ఉమయ్యాద్‌లు కొన్ని మార్పులు చేశారు. దొంగకాని ప్రయాణీకులను దోచుకునే వారికి దొంగతనము చేసేవారికి చేతులు నరికి వేసేవారు. ఉమయ్యాద్‌లు ఇందుకు మార్గాన్ని ఖైదు శిక్షను ప్రవేశ పెట్టారు. ఇలా చూసినప్పుడు మార్పు అనేది జీవితక్రమము, సృష్టి పడుతున్నది. ఒక్కొక్కప్పుడు ప్రాచీన ఆచారము కాలాను గతంగా సంఘంలో వచ్చే మార్పులవల్ల వాడుకలో లేకుండా పోతుంది. హానికరముగా కూడా అవుతుంది. ఇది అంగీకరించబడిన సాంఘిక శాస్త్ర సిద్ధాంతము. గనుక ముస్లింలకు సంబంధించిన శాసనాలలో కూడా పునర్ సర్దుబాట్లు తప్పనిసరి తీర్మానానికి రావలసి వస్తున్నది. ఇప్పుడు అత్యంత ప్రధానమైన ప్రశ్న ఇది. మతము సంఘాన్ని అనుసరించవలెనా? లేక సంఘము మతాన్ని అనుసరించవలెనా? సంఘాన్ని తీర్చిదిద్దేందుకు మతము అవసరము. సంఘ శ్రేయస్సే ప్రధానము. మతము సంఘ సంస్కరణకు, సంక్షేమానికి ఉద్దేశించబడిన దని 'కొరాన్'లో వివరించబడినది. గనుక సంఘానికి తగినట్లుగా మతము సర్దుబాట్లు కావాలి. అయితే సంఘాన్ని మతమునుండి దూరము కానీయరాదు. సంఘము మతానికి పూర్తిగ దూరమైతే, సంఘము నాస్తికతా వాతావరణంలో పడిపోయే ప్రమాద మున్నది. అందువల్ల దుష్ఫలితాలు కల్గుతాయి. మతము కొరకు సంఘము ముక్తి పొందాలి. ఇది సంఘ శ్రేయస్సుకే. ఇది మతానికి అవమానకర మేమీకాదు. వాస్తవానికి ఇది మతానికి అనుకూలమైన వాదము. ఇస్లాం సాంఘిక శాస్త్రములో గురువు చెప్పిన సూత్రమేమి? పెరిగిపోతున్న సంఘ అవసరాలను మతము పరిగణించాలనడంలో సందేహము ఎవరికైన ఉంటుందా అని అన్నారు.

ముస్లిం సంఘంపై పూర్వాచార పరాయణ ప్రభావము అసాధారణంగా ఉన్నందున ముస్లింలలోని కొన్ని తరగతులలో విష సర్పముంటే భావము ఏర్పడి ఉన్నది. "పూర్వాచార పరాయణత కుదరదనీ ప్రతీకమం. మీకు పురోగమించకోరితే పూర్వాచార పరాయణతను దాని ఖర్మకు వదిలేయండి అనే అనాగరిక సలహా కూడా ఇస్తున్నారు. కొందరు. మతానికి దూరమై పోయే ప్రమాదము ముస్లిం సంఘానికి ముంచుకొస్తున్నది. ఎంత కంటే మతము పూర్వాచార పరాయణతో సమానంగా ఎంచబడే స్థితి వచ్చింది. ఇది ప్రమాదకమైన పరిణామాలకు దారి తీస్తుంది. మతానికి గౌ వమే ఉండదు. ఆధునిక ప్రవంచములో, ఆమత శక్తులు నిర్విరామంగా పని చేస్తున్నప్పుడు మతానికి సంఘము దూరమయ్యే పరిస్థితి వినాశకరమే. ఇస్లాం శక్తులు కాని, శక్తులకు ముస్లిం సంఘము ఎర అయ్యే ప్రమాదము నిజంగా ఉంది. ఇస్లాం కొరకు ముస్లిం సంఘము రక్షించబడాలి. ఇస్లాం పూర్వాచార పరాయణతలో ఇస్లాం అవసరము ఎక్కువగానే ఉన్నది. పూర్వాచార పరాయణత ఇస్లాంకు ఒక రూపము మాత్రమే. పూర్వాచారము బుద్ధుదము. ఇస్లాం వాస్తవమైనది. పూర్వాచార పరాయణత మతానికి ప్రత్యేకమైన గుర్తింపు నివ్వింది. ఒక రూపానిచ్చింది. ఈ రూపమే ఇవ్వబడక పోయి ఉంటే కాల గతిలో మతము క్రమంగా కనుమరుగైపోయి, కొన్ని పవిత్రమైన సంకేతపదాలకు దిగజారిపోతుంది. అదృష్ట వశాత్తు ఇస్లాంకు నడుస్తూ ఉన్న 'సున్నా'ను ప్రవక్త సూచించారు. స్వేచ్ఛా యోచన కవాటాలు ఎప్పటికి తెరువబడే ఉంటాయి. ఇస్లాం ప్రపంచమంతటికి, ఎప్పటికీఉండే సుతమని మన విశ్వాసము. ఇది నిలువజాలదు. 'హదీతు' మద్దతు దీనికి లేదు.

ఇస్లాం మతమును రూపొందించిన దేవదూతయొక్క 'సున్నా' (ఆచరించి చూపినది) పరిస్థితిని పరిరక్షించాలి. అయితే కాలానుగతంగా అవసరమయ్యే మార్పులను గుర్తించవలె. 'సున్నా'లో అవసరమయ్యే సర్దుబాట్లను చేయాలి. ముస్లిం సాంఘిక వ్యవస్థ చెడకుండా ఉంచేందుకు ఇది అవసరము.

వడ్డీ విషయమై నేడు ముస్లింలు సరమరి పడుతున్నారు. వడ్డీ తీసుకోవటాన్ని ఇస్లాం మతము నిషేధిస్తున్నది. "దేవుడు వాణిజ్యాన్ని న్యాయబద్ధము చేశారు. వడ్డీ నిషేధించారు'' అని కొరాన్ తెలుపుతున్నది. ప్రవక్తానుకాలములో వడ్డీ వ్యాపారము ఎక్కువ. ఏదైన విషయంపై అధికారయుతమైన ఒక నిర్ణయానికి రావాలనుకుంటే కొరాన్‌లో అందుకు సంబంధించిన శ్లోకాలను చదివి, ప్రవక్త నిర్ణయాలను తెలుసుకొని వారిలోని మూడవవంతు ఒకవంతు నిర్ణయానికి రావాలి. వడ్డీకి వడ్డీ తీసుకోవడము అచ్చంగా నిషేధము. ఎందుకంటే ఇది అసాంఘికము. కొరాన్‌లో వడ్డీ వాణిజ్యాన్ని నిషేధించడము మనవార్థము. వాణిజ్యము ఉద్దేశ్య పరమైన ప్రయోజనము. వడ్డీ బక్కచెల్లు వారికి ప్రయోజనము. బ్యాంకులు తీసుకునే వడ్డీ విషయము పరిశీలిద్దాము. ఇందులో వారి వ్యాంతోపాటే పరస్పర ప్రయోజనమున్నది. వ్యాపార బ్యాంకుదండి బుణము తీసుకుంటాడు. బ్యాంకు వడ్డీ తీసుకుంటుంది. ఇందువల్ల చాలామంది ఉద్యోగులకు జీవనాధారం మేర్పడుతుంది. బుణము తీసుకున్న వ్యక్తి వ్యాపారాన్ని ప్రారంభిస్తాడు. చాలామంది ప్రజలకు ఉద్యోగవకాశము కల్గిస్తాడు. ఈ విధంగా నేడు బ్యాంకులు తీసుకునే వడ్డీ న్యాయంగానే 'వాణిజ్యము' నిర్వచనము క్రిందనస్తుంది. వడ్డీ తీసుకోకుండా బ్యాంకులు పని చేయలేనప్పుడు, కొరాన్ ఆదేశాను సారము వాణిజ్యపు బ్యాంకులను నిషేధిస్తే, ప్రవక్తయొక్క 'సున్నా' సామరస్యము కుదరనంతటి కాఠిన్యతకు దిగజారి పోతుంది. బ్యాంకులతో లావాదేవీలు ఇస్లాం న్యాయశాస్త్ర సమ్మతములే. ముస్లిం సంఘము మత ప్రభావం క్రిందనే ఉండాలంటే మతంలో కొత్త విషయాన్ని నూనిస్తే తమకు పూర్వాచార పరాయణులు ''కొత్తవి కనిపెట్టే వారు'' అంటారనే భయం పోవాలి. ఆధునిక పరిస్థితులకు తగినట్లుగా మతమును సర్దుబాటు చేసుకోవాలి. ఇది పూర్వాచార పరాయణతనే మించింది.

బ్యాంకు వడ్డీ వలెనే జీవిత భీమా సమస్య కూడా. జీవనాన్ని కల్పించేది దేవుడేనని విశ్వాసము గనుక అవసరానికి మనము సమకూరి పెట్టుకోవడమనేది ఇస్లాంకు వ్యతిరేకము. తమపై ఆధారపడిండే వాళ్లకుగాను సమకూర్చి పెట్టకూడదని కొరాన్‌లోగాని, ప్రవక్త పాడీతురోగాని ఎక్కడాలేదు. పుచ్చుకోకోవడానికంటే దానము, ధర్మము ఇవ్వడమే మంచిదనే సంప్రదాయ మున్నది. ఈ దృష్ట్యా తన పిల్లలను ఇతరుల దాన ధర్మాలపై బ్రతికేట్లు వదలడానికన్నా, వారికోసం కొంత డబ్బు కేటాయించి పెట్టడము మంచిది. గనుక ప్రవక్త 'సున్నా' జీవిత భీమాకు వ్యతిరేకిస్తుందన్న సమస్యే ఉత్పన్నమవదు. పూర్వాచార పరాయణులు కూడా బ్యాంకులలో ఖాతాలు పెట్టుకున్నారు. పెద్ద మొత్తాలకు జీవిత భీమాలు చేసుకుంటున్నారు. ఇందుకు పిల్లను ఎవ్వరూ నిందించజాలరు. ఆధునిక సంఘము, ఆర్థిక వ్యవస్థ దృష్ట్యా యిది తప్పనిసరి. ప్రవక్తయొక్క 'సున్నా' స్పష్టించబడితే ప్రజలు వంచన బుద్ధినుండి రక్షించబడుతారు. నూతన దేశాలకు లోబడి నిజాయితీగా బ్రతుకగలుగుతారు.

SIM SIM PADLOCK
బలమునకు, భద్రతకు
SIM SIM 22
ఎ

అడ్వాన్సు పొందండి
300, 600 లేక 1200రూ॥, 50న.పై. 1రూ॥లేక2 రూ॥ చొప్పున ప్రతిరోజు, రెండు టేండర్లలో తిరిగి వెళ్లించు పద్ధతిపై పొందండి. ఇంగ్లీషులోనే ఉత్తరాలను వ్రాయండి.
SUJATA (PRI) LTD., (40). Qutab Road. Delhi.

ఆరోగ్యంగా కళకళలాడే చిన్నారులు

ప్లానిటాబ్ రుచి తృప్తిజ్వలము
PLANITAB OVULES
నమ్మకము • సులభము • తక్కువ ఖర్చు
మా డాక్టరును లేక ఎస్. పి. క్లినిక్‌లను సంప్రదించండి
HIND CHEMICALS LTD., KANPUR

3 కోట్ల ఇనుపఖనిజం ఎగుమతికి వసతులు

నాల్గవ ప్రణాళిక లక్ష్యం: సూత్రప్రాయంగా ప్రణాళికా సంఘం ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: నాల్గవ పంచవర్ష ప్రణాళికాంతానికి 3 కోట్ల టన్నుల ఇనుపఖనిజం ఎగుమతిచేసే అవకాశం కల్పించాలని ప్రణాళికా సంఘం సూత్రప్రాయంగా అంగీకరించిందనీ, అయితే ఈ విషయమై సవివరమైన పరిశీలన జరుపవలసి ఉన్నదనీ తెలిసింది.

3 కోట్ల టన్నుల ఇనుప ఖనిజం ఎగుమతి చేసే అవకాశాలు కల్పించాలన్న లక్ష్యాన్ని అంతర్జాతీయ వాణిజ్యశాఖ సూచించింది. ఈ లక్ష్య సాధనకు అనుసరించే కార్యక్రమాన్ని రెండు ప్రత్యేక పథకాలుగా విభజించటం జరుగుతుంది. లాంఛనప్రాయంగా ఆమోదం పొందడానికి ప్రతి పథకాన్ని వివరంగా రూపొందిస్తారు.

గనులకు, పనిచేసే రైల్వేస్టేషన్లకు మధ్య నుంచి రోడ్లను అభివృద్ధి పరచవలసిన అవసరం కలదని ప్రణాళికా సంఘం అంతర్జాతీయ వాణిజ్యశాఖకు సూచించినట్లు తెలిసింది. రవాణా ఖర్చులు తగ్గించే దుకు సాంకేతికమైన వివిధ ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించటం ముఖ్యమనికూడ తెల్పింది.

ఇనుపఖనులకు సంబంధించిన దస్తావేజులు, సర్వేలు శీఘ్రగతిని పూర్తిచేయటం అవసరమని సంఘం నొక్కిచెప్పినట్లు తెలిసింది. బీహార్—ఒరిస్సామండలంలోనూ, బళ్లారి—హోస్పేట ప్రాంతంలోనూ, మైసూరు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోనూ సర్వేలు జరిపించడానికి గనుల, ఇంధనశాఖ త్వరలోనే పథకాలు రూపొందించి ప్రణాళికా సంఘానికి, కేంద్ర ఆర్థికశాఖకు సమర్పించగలదని తెలియవచ్చింది.

ఇనుపఖనిజం ఎగుమతి కార్యక్రమం అమలును సమన్వయ పరిచేసంస్థ నొకటి నెలకొల్పాలనికూడా ప్రణాళికా సంఘం సూచించినట్లు తెలిసింది.



మద్రాసు హైకోర్టు ఆవరణలో మాజీ-ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. రాజమన్నార్ తైలవర్ణచిత్రాన్ని గురువారంనాడు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఆవిష్కరించారు.

సమితి జనాభా లెక్కల గ్రంథంలో దోషాలు

గోవాను పోర్చుగీసు ప్రాంతంగా చూపినవైనం

సమితి కార్యాలయం, సెప్టెంబరు 27: గోవా, డామన్, దయ్యూలను భారత్‌లో విలీనం చేసి సుమారు రెండుసంవత్సరాలు జరిగినతరువాతనూ, సమితి సర్వసభ్య సమావేశం దాటిన భారతప్రాంతంగా గుర్తించి ఏడాది తరువాత యిప్పుడు 1962 సంవత్సరపు సమితి జనాభాలెక్కల పుస్తకంలో ఆ ప్రాంతాన్ని పోర్చుగీసు వలసగా చూపించారు.

పుస్తకంలో పోర్చుగల్ శీర్షికక్రింద గోవా, డామన్, దయ్యూలను వేరుగాచూపి అట్టణన అవి పోర్చుగీస్ వలసప్రాంతాలని టీకా యిచ్చారు.

పుస్తకంలో యివ్వబడిన వివిధప్రాంతాల జాబితా స్వరూపంవల్ల సమితి రాజ్యాల నిరాహద్దులను ఆక్రమణం గుర్తించినట్లు అధికారిత్వా పవ్వకోవటంకాదని పీఠికలో వ్రాశారు. జనాభాలెక్కలకు వీలైన ఒక బౌగోళిక ప్రాతిపదికను ఏర్పాటుచేసేనిమిత్తం ఈ స్వరూపాన్ని వాడుక చేసినట్లుకూడా వ్రాశారు.

అయితే ఇతర ప్రాంతాలవిషయంలో రచయితలు వేరొక పద్ధతిని అనుసరించినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

భారత జనాభాలెక్కలను పొందువరుస్తూ 'అంతిమ హోదాతనుగురించి యింకానిర్ణయం కావి' జమ్మూ — కాశ్మీరును వదిలివేసినట్లు పుస్తకంలో పేర్కొన్నారు, పాక్ ఆక్రమిత ప్రాంతాన్ని మినహాయించి 1961 నాటిభారత జనాభాలెక్కల్లో ఉదహరింపబడిన వివరాలను పొందుపరిచారు.

భారత్‌కు ఖ్యాతి కూర్పు సర్వమత సహిష్ణుత

లౌకికతత్వం అంటే అదేనని రాష్ట్రపతి రాధాకృష్ణన్ అభిభాషణ

మధుర, సెప్టెంబరు 27: భారతదేశం చరిత్రాదినుంచీ కూడా సర్వమతసహిష్ణుతకు పేరు పొందిందని రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

శ్రీ మీనాక్షీ సుందరేశ్వర దేవాలయ పునరుద్ధరణ సంఘం సమర్పించిన స్వాగతపత్రానికి సమాధానమిస్తూ రాష్ట్రపతి అసహనం, అహంభావం, మూర్ఖత్వం, మొండితనం ప్రదర్శించిన ప్రతిసారీ దాస్యబంధాలలో చిక్కుకొని ఫలితం అనుభవించిందనీ, మనోగతమైన ఆ దుర్లక్షణాలనుంచి మనం బయటపడాలని ఆయన అన్నారు అందుకుమార్గం పరమాత్మ పలురూపాలతో, నామాలతోవున్నా ఒక్కడే అన్నది గ్రహించటం అగత్యమన్నారు.

లౌకికతత్వం అనిమనం అన్నప్పుడు దానిభావం ప్రభుత్వం ఏఒక్క మతాన్నీ అవలంబించక, అన్ని మతాలనూ సమంగా గౌరవించటమేనని రాష్ట్రపతి స్పష్టం చేశారు.

భగవత్ స్వరూపం, భగవత్తత్వం వాస్తవంగా తెలియక ఘర్షణనుస్థానం చేస్తున్నామను కొనేవారే భగవంతునిలో నిజమైన విశ్వాసంలేక అరిషడ్వర్గాలవారు, ఇది అనేంభవం అని సంశయగ్రస్తులవుతూ వుంటారనీ, నిజమైన విశ్వాసంతో మతానుష్ఠానం చేసేవారు అంతా ఒకే కుటుంబానికి భగవంతుని కుటుంబానికి చెందినవారుగా మనగలరనీ రాష్ట్రపతి అన్నారు.

కేరళమంత్రి చాకో తప్పుకునే సూచన

శ్రీ నెహ్రూ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27: కామరాజ్ పథకం అమలు భాగంగా కేరళ హోంమంత్రి శ్రీ చాకో పదవినుంచి తప్పించబడనున్నట్లు కేరళ సర్వోదయ నాయకులలో ముఖ్యులొకరు శ్రీ నెహ్రూను కలుసుకోగా శ్రీ నెహ్రూ ఈ సూచన చేశారట. కేరళ మంత్రివర్గంలో పెద్ద మార్పులకు శ్రీ నెహ్రూ సుముఖంగా లేరు. శ్రీ శంకర్‌ను ముఖ్యమంత్రిగానే వుంచ నిశ్చయించారు.

ప్రస్తుత వ్యవస్థలో కేరళ కాంగ్రెసు శాసనసభ్యులు చాలామంది శ్రీ శంకర్‌వే బలపరుస్తున్నారని నెహ్రూ విశ్వాసం. సంస్థలో కూడా శంకర్‌కు సన్నిహితులయిన చాకోకు క్రైస్తవులలో చాలామంది అండవున్నది. కనుక ఇప్పుడు బలాబలాలు మార్చ ప్రయత్నించడంవల్ల తిరిగి శ్రీ నెహ్రూ తమ నిర్ణయం మార్చుకోవలసివస్తుంది.

పట్నాలలో బ్యాంకింగు సౌకర్యం

జనాభా, రాష్ట్రాల వారీగాగల పరిస్థితి

న్యూఢిల్లీ, సెప్టెం 27 దేశంలోని 2690 పట్నాలలో 1017 పట్నాలకు బ్యాంకు సౌకర్యాలు లేకుండా వున్నవని రిజర్వుబ్యాంకు పరిశీలనవల్ల వెల్లడయింది.

జనాభానుబట్టి చూస్తే లక్షకులోపు జనాభాగల పట్నాలు 2583 వున్నాయి, వాటిలో 1015 పట్నాలలో బ్యాంకులు లేవు. జనాభా 5 లక్షలనుంచి 10 లక్షల వరకూగల పట్నాలలోనూ, పది లక్షలకు మించివున్న పట్నాలలోనూ బ్యాంకులు లేనిలేవు. లక్షా 5 లక్షలమధ్య జనాభావున్న పట్నాలలో రెండింటిలో మాత్రమే బ్యాంకులులేవు. ఆ రెండు పట్నాలూ పశ్చిమ బెంగాలులోనే వున్నాయి.

రాష్ట్రాలవారీగాచూస్తే బ్యాంకులులేని పట్నాలుగలవాటిలో ప్రథమస్థానం పశ్చిమ బెంగాలుది.

ఆరాష్ట్రంలో 184 పట్నాలు వున్నాయి వాటిలో 114 పట్నాలలో ఆధికబ్యాంకింగు సౌకర్యాలు లేవు. బ్యాంకుసౌకర్యాలులేనిపట్నాలు బహుస్వల్పంగావున్న రాష్ట్రం గుజరాత్. ఆ రాష్ట్రంలోని 181 పట్నాలలో 21 మాత్రమే బ్యాంకు సౌకర్యాలు లేనివి.

1951 లో 1834 పట్నాలలో బ్యాంకింగు సౌకర్యాలు వుండేవికావు. తర్వాత 10 ఏండ్లలో 619 పట్నాలలో ఆ సౌకర్యం ఏర్పడింది.

ఆహ్వానము

ఆంధ్రపత్రికలో మహాభారతాన్ని వచనరూపంలో ప్రచురించడానికి అయిదు సంవత్సరాలు పట్టింది. అసంఖ్యాకులు ఏ ఒక్క వారముకూడా వదలకి ఈ మహాకథను చదివారు. వారికి ఆ కథలోని వివిధ విషయాలను గురించి, ముఖ్యంగా వివిధ వ్యక్తులను గురించి ప్రత్యేకమైన అభిప్రాయాలు ఏర్పడివుంటాయి ఈ క్రింద తెలిపినవాటిపైన వారి అభిప్రాయాలను వ్యాసరూపంలో తెలియజేయ వలసినదిగా ఆహ్వానిస్తున్నాము. ఈ వ్యాసాలు సహేతుకంగాను సమగ్రంగాను వుండవలెను భారతి కథను వాస్తవ జీవిత కథగాను, ఆ కథలోని వ్యక్తులను సాధారణ వ్యక్తులుగాను మాత్రమే భావించి (మానవాతీతులుగా కాకుండా) వారి ప్రవర్తనా స్వభావములను విపులీకరించే వ్యాసాలను ఆహ్వానిస్తున్నాము.

వ్యాసాంశములు:

(1) యుధిష్ఠిర - ధార్తరాష్ట్రుల స్వభావములలో పోలిక.
(2) కృష్ణార్జునులలో ఎవరు ఎలాంటివారు?
(3) భారత కథలో ద్రౌపది ప్రాధాన్యము, ఆమె స్వభావము.
(4) భారతంలో [ఇతర పురాణాలు, ఉపాఖ్యానాలలోనివారు కాకుండా] నాకు బాగా ఇష్టమైన వ్యక్తి - ఏమీ ఇష్టంలేని వ్యక్తి.

నిబంధనలు:

(1) ప్రతి వ్యాసాంశముపైన ఒక్కొక్క వ్యాసం పరిమితి ఆదివారము ఆంధ్రపత్రిక సారస్వతానుబంధములో ఆరు కాలాలకు తగ్గకుండా, ఎనిమిది కాలాలకు మించకుండా వుండాలి.

(2) ఇది పోటీకాదు. అయినా ఈ ఆహ్వానాన్ని పురస్కరించుకొని పంపిన వ్యాసాలలో అంగీకరింపబడి, ప్రచురణ అయ్యే ప్రతి ఒక్క వ్యాసానికి 100 రూపాలు పారితోషికము ఇవ్వబడును.

(3) వ్యాసము కాపీరైట్ ఆంధ్రపత్రికది

(4) ప్రతప్రతి మా కార్యాలయానికి అక్టోబరు 15 వ తేదీలోపల చేరాలి.

(5) విడివిడి అక్షరాలలో కాగితానికి ఒకేవైపున వ్రాయాలి.

(6) అంగీకరించిన వ్యాసాలు తిరిగి పంపగోరేవారు తగిన తపాలాబిళ్లలు వాత పతితోపాటు పంపాలి.

(7) పిరునామా కవరుమీద "భారతంపైన వ్యాసం" అని కూడా వ్రాయాలి.

—సంపాదకుడు]

చర్మవ్యాధులను పోగొట్టి చర్మమును ఆరోగ్యంగాను పరిశుద్ధంగాను ఉంచడానికి ఎల్లప్పుడు
చంద్రికా ఆయుర్వేదిక్ టాయిలెట్ సబ్బు
వాడండి. ఇది అసలైన ఆయుర్వేద మూలికలతోను, ఉత్తమమైన శాకాహారనూనెలతోను తయారుచేయబడింది. 'చంద్రిక' శరీర సౌందర్యమును, ముఖ వికాసమును పెంపొందించును.
S. V. PRODUCTS, IRINJALAKUDA (KERALA

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)
శ్రీశైలము ప్రాజెక్టు, శ్రీశైలము
టెండరు నోటీసు నెం. 9/63-64

ఈ దిగువ సుదహరించిన పనికి సీలు చేసిన టెండర్లు శ్రీశైలము ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీరువారిచే శ్రీశైలములో వారి కార్యాలయమునందు 30-10-63 తేదీ సా॥ 4-0 గంటలవరకు పుచ్చుకొనబడును.

వరుస నెం.	పని పేరు	ధరావత్తు	టెండరు ఫారముల ఖరీదు	కంట్రాక్టు కాల పరిమితి	కంట్రాక్టు ఫారము
	విజయవాడ, గూడూరు, గుంటకల్, విజయపురి నార్త్, విజయపురి సౌత్, మిర్యాలగూడ, మాచెర్ల మీదగల ప్రదేశముల మధ్య శ్రీశైలము ప్రాజెక్టు కాలువకి యినుము, తుక్కు సామానులు రవాణాచేయుటకు ..	2500	10.20	4 నెలలు	K-2

టెండరు ఫారములకు అప్లికేషనులు ది 15-10-63 లోపుగా సూపరింటెండెంటు ఇంజనీరుగారి పర్సనల్ అసిస్టెంటుగారికి పంపుకొనవలయును. టెండరు ఫారముల ఖరీదు పైన మదహరించిన విధముగా మార్కాపురములోని స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి మీదగాని, మార్కాపురము సబ్ ట్రెజరీమీదగాని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్ డివిజను నెం. I శ్రీశైలము వారి పేరట "పి. డబ్ల్యు. కన్‌స్ట్రక్షన్ డివిజను నెం. I, శ్రీశైలం వారి పేరట "పి. డబ్ల్యు. III Other remittances" ఖాతాకు చెల్లించి సదరు చెలానా లేక బ్యాంక్ డ్రాఫ్ట్ సదరు దరఖాస్తుతో పంపవలెను.

టెండరుఫారములకు అప్లికేషనులు 15-10-63 తేదీలోగా పంపుకొనవలెను. టెండరు ఫారములు ఆఫీసు పనిచేయు కాలములో తేది 20-10-63 తర్వాత పొందవచ్చును.

(సం) వి. సూర్యనారాయణ,
సూపరింటెండింగ్ ఇంజనీరు.
శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు, శ్రీశైలము.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)
శ్రీశైలము ప్రాజెక్టు, శ్రీశైలము.
టెండరు నోటీసు నెం. 8/63-64

ఈ దిగువ సుదహరించిన పనులకుగాను సీలు చేసిన టెండర్లు శ్రీశైలము ప్రాజెక్టు సూపరింటెండింగు యింజనీరువారిచే శ్రీశైలములో వారి కార్యాలయమునందు సా॥ 4 గంటలవరకు ఈ దిగువ పేర్కొనబడిన తేదీలలో పుచ్చుకొనబడును.

వరుస నెం.	పని పేరు	ధరావత్తు	అదనపు ధరావత్తు	టెండరు నోటీసు ఖరీదు	టెండరు ఫారములకు అప్లికేషను పుచ్చుకొనుటకు ఆఖరు తేది	టెండరు ఫారములు సమ్మిళితము చేయు తేది	కంట్రాక్టు కాల పరిమితి	కంట్రాక్టు ఫారం
1.	1½ అంగు. పైజాగల గట్టిరాయి కంకర క్వారీ చేసి పరుచు క్రమంగా ప్రాగు చేయుట.	రు. 5,000	రు.	రు. 10-20	30-10-63	5-10-63	15-10-63	8 నెలలు K2
2.	శ్రీశైలము ప్రాజెక్టు డాము పునాది తవ్వుట a) బ్లాకు నెం. 1 b) బ్లాకు నెం. 2 c) బ్లాకు నెం. 3 d) బ్లాకు నెం. 4	14,450	14,450	51-00	30-10-63	5-10-63	15-10-63	ఒక సం॥ L.S.
3.	శ్రీశైలము ప్రాజెక్టు డాము పునాది తవ్వుట a) బ్లాకు నెం. 17 b) బ్లాకు నెం. 18 c) బ్లాకు నెం. 19	15,000	15,000	51-00	30-10-63	5-10-63	15-10-63	ఒక సం॥ L.S.

టెండరు ఫారములకు అప్లికేషనులు సూపరింటెండింగ్ యింజనీరువారి పర్సనల్ అసిస్టెంటుగారికి పంపుకొనవలయును.

టెండరు ఫారముల ఖరీదు పైనుదహరించిన విధముగా మార్కాపురంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిమీదగాని, (లేక) మార్కాపురంలో సబ్ ట్రెజరీలోగాని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, శ్రీశైలము కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం. II వారిచే "P. W. III Other remittances" ఖాతాకు చెల్లించి సదరు బ్యాంక్ డ్రాఫ్ట్ (లేక) చలానా దరఖాస్తుతో పంపవలయును.

టెండరు ఫారములకు అప్లికేషనులు పైనుదహరించిన తేదీలలోగ పంపుకొనవలయును.

టెండరు ఫారములు ఆఫీసు పనిచేయుకాలములో పైనుదహరించిన తేదీతర్వాత దొరకును.

శ్రీశైలము, 20-9-63
(సం) వి. సూర్యనారాయణ,
సూపరింటెండింగ్ ఇంజనీరు, శ్రీశైలంప్రాజెక్టు సర్కిల్.

దెంచోక్ ప్రాంతంలో అతిక్రమణ

చైనా కొత్త ఆరోపణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: భారతీయ పైనికులు దెమ్‌చోక్ ప్రాంతంలోకి చొచ్చుకుని వచ్చారని ఆరోపిస్తూ చైనా పంపిన పత్రం ఒకటి అందిందని విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి నేడు ధృవపరచారు.

చైనీయుల ఆరోపణగూర్చి దర్యాప్తు జరుగుతోంది.

దెంచోక్ భారత భూభాగంలో ఉన్నది. అంతేకాక "1959 నవంబరు 7 నాటి వాస్తవ అధీనరేఖ" అంటూ చైనీయులు చెబుతున్న రేఖకుకూడా అది దక్షిణంగా ఉంది.

సమితి సర్వసభ్య సమావేశం

మీనాక్షి దేవాలయంలో రాష్ట్రపతి ప్రార్థనలు

పూర్ణకుంభంతో రాధాకృష్ణన్‌కు సత్కారం

మధుర, సెప్టెంబరు 27: రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడు శ్రీ మీనాక్షి సుందరేశ్వరుల దేవాలయంలో ప్రార్థనలు చేశారు. అప్పుడు ఆయనతో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, ఆర్థికమంత్రి శ్రీ భక్తవత్సలం వున్నారు

రాష్ట్రపతి అష్టలక్ష్మి మంటపాన్ని చేరగానే (అమ్మవారి సన్నిధి) దేవాలయ ఉద్ధారక సంఘం అధ్యక్షుడు శ్రీ చిదంబర మొదలియార్ ఆయనను పూర్ణకుంభంతో సత్కరించి, అక్కడినుంచి ఆయన్ను గర్భగుడిలోనికి తీసుకుపోయారు.

గుడిలో పూజలు పూర్తి అయినతర్వాత, వారికి అర్చకులు ప్రసాదం ఇచ్చారు. ఆ తర్వాత దేవాలయ ప్రధాన ధర్మాధికారి రాష్ట్రపతిని "పరివట్టం"తో సత్కరించారు. ముఖ్యమంత్రిని గూడా అట్లాగే సత్కరించారు.

తర్వాత రాష్ట్రపతి ప్రభృతులు దేవాలయానికి జరిగిన ఉద్ధరణ కార్యక్రమాన్ని సాకల్యంగా తిలకించారు.

పోలీసు నిర్బంధానుంచి

హెడ్ కాన్‌స్టబుల్ పరారీ

హైదరాబాద్, సెప్టెంబరు 27: అనేక దొంగతనం కేసులో ఇరుక్కున్న హెడ్‌కాన్‌స్టబుల్ అబ్దుల్ అలీ పోలీసు నిర్బంధంనుండి పరారీ అవడము మహబూబ్ నగర్‌లో అలజడి కలిగించింది.

ఇటీవల మహబూబ్ నగర్‌లో వట్టవగలే సైకిళ్లదొంగలు ఎక్కువైనందున జనము సైకిళ్లను హోటళ్లదగ్గర, ఇతర కేంద్రాలలో వదిలి వెళ్లడానికి భయపడుతున్నారు.

అనుమానంపై పోలీసులు పనికి అరెస్టు చేశారుకాని అతను పోలీసులకు టోకరా ఇచ్చి తప్పించుకొని పోయాడు. పోలీసులు పరారీ అయినవాని కోసం వెదుకుతున్నారు.

గ్రీక్ పార్లమెంటు రద్దు: నవంబర్‌లో ఎన్నికలు

ఏథెన్స్, సెప్టెంబరు 26: గ్రీస్ రాజు శ్రీ పాల్ గ్రీక్ పార్లమెంటును, దాని వ్యవధి పూర్తి అకముందే రద్దుచేసి, కొత్త పార్లమెంటును నవంబర్ 3 న ఎన్నికలు జరుగుతాయని ప్రకటించారు.

తటస్థ రాజ్యాల అధినాయకసభ

భారత్ శ్రద్ధ: వివిధదేశాలతో ప్రయత్నాలు

వియన్నా, సెప్టెంబర్ 27: తటస్థ రాజ్యాల అధినాయక సమావేశాన్ని జరిపించడానికి గట్టి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలియవస్తున్నది.

ఇప్పుడు ఈ మహాసభ విషయమై అంబాసిడర్ మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నాయని, ఈసభ జరగడం ప్రపంచశాంతికి దోహదకారి కాగలదని అంతా భావిస్తున్నట్లుతోస్తున్నదని యుగోస్లావ్ రాజకీయవర్గాలవారు పేర్కొన్నారు.

భారతదేశం, అరబ్‌రిపబ్లిక్, ఇండోనీషియాలు ఈ సమావేశం విషయంలో ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నట్లుగూడా తెలుస్తున్నది.

అయితే ఇది ఎక్కడ జరుగుతుందో ఇంకా తేలలేదు.

గాంధీజీ పద్ధతులలో సాంఘిక విప్లవం

జయప్రకాశ్ సూచన

న్యూఢిల్లీ, సెప్టెం 26: గాంధీజీ నిర్వచించిన నిర్మాణ కార్యక్రమ ప్రతిపదికను అనుసరించడం ద్వారా సంఘటితకులు సాంఘిక విప్లవం తేవడానికి ప్రయత్నం చేయాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడు సూచించారు.

'అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో సాంఘిక సంక్షోభం' గురించినగోష్ఠి ముగింపు రోజున ప్రసంగిస్తూ శ్రీ జయప్రకాశ్ ప్రజలలో అంతర్గతంగావున్న శక్తులకు జీవంపోసి సమీకరించాలని విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలం బానిసత్వంలో క్రమ్మిన కారణాన ఈ శక్తి చాలా బలహీనపడిందని, విదేశీపాలన మూలంగా స్వయం సహాయం, సమిష్టి ప్రయత్నం, చొరవ దెబ్బతిన్నవని చెప్పారు. సంఘ సేవకులు ఈ శక్తినే తిరిగి పైకి తీసుకురావడానికి శాంతియుతంగా కృషి చేయాలని కోరారు.

ప్రకాశకా సంఘం ఈ గోష్ఠిని ఏర్పాటు చేసింది. ఐదురోజులుగా సాగుతున్నది. శ్రీ పి. డి. దేశముఖ్ తమ రచితవ్యాసం చదువుతూ వ్యక్తిగత వాడుకకు సమిష్టి వాడుకకు విరివిగా సరుపడం — సేవల సరఫరా చేయడంద్వారా మనకుగల పరిమిత సంపదలనుంచి వీలయినంత ఎక్కువ సంతృప్తి పొందవచ్చునని సూచించారు.

మహాత్మునిఅహింసా పోరాట సూత్రం

బౌల్స్ జోహార్లు: నీగ్రోల పోరాటంపై ప్రభావం

కలకత్తా, సెప్టెంబర్ 26 శాంతియుత పోరాటం గురించి మహాత్మాగాంధీ వెలిబుచ్చిన భావాలు ఉన్నతమైనవని అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ జోహారులర్పించారు. గత నూరుసేక రెండువందల ఏండ్ల లో అవతరించినవీ ఇతర మహాపురుషులుకూడా ఆయనచేసిన కృషినిమించి ఏమీ చేయలేదనే చెప్పారు.

జాదవ్‌పూరు విశ్వవిద్యాలయంవద్ద జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ బౌల్స్ నీగ్రోల స్వాతంత్ర్య పోరాటంపై మహాత్ముని ప్రభావం ప్రస్తావించారు ఇటీవల వాషింగ్టన్ ప్రదర్శనలో నీగ్రోలు-శ్వేత జాతివారు జతగా, తోడుగా నడిచారని ఇటువంటివి "మాదేశంలో కార్యరూపందాల్చే మీ భావాలకు జోహార్లు" అని వర్ణించారు. నేడు నీగ్రోలు మేల్కొన్నారని, ఆతడి ఆశ్యర్థనను అమెరికా పాటించగలదని చెప్పారు. విశ్వవిద్యాలయంలో నిరుడు నెలకొల్పబడిన అమెరికావిషయాల విభాగానికి సంబంధించిన వివిధ అంశాలపై 642 గ్రంథాలను శ్రీ బౌల్స్ బహూకరించారు.

"భారతీయులు అమెరికన్లు పరస్పరం నేర్చుకోవలసినది చాలా వున్నది. అమెరికా చరిత్ర చదివినవారికి స్వాతంత్ర్యం వారసత్వం ద్వారా సంక్రమించేదిగాదని ఒకవిషయం బోధపడుతుంది. ప్రతి తరం వారు స్వాతంత్ర్య మూర్తులను క్రమబద్ధం చేసుకోవడం నేర్చుకోవాలి. బాధ్యతలు, అవకాశాలు, గుర్తించాలి. చైనా సమస్యపై అసత్య వాగ్జాలాలతో ప్రారంభించబడింది అందుకనే దానివల్ల మోజు పోయింది. కాని మహాత్మాగాంధీ లక్ష్యంతో బాటు లక్ష్య సాధనలుకూడా ఉత్తమమైనవిగా వుండాలని సూచించారు. అందుకే భారత స్వాతంత్ర్య పోరాటం విజయవంతమైనది. లయితే దుర్మార్గమును త్రిప్పికొట్టగలిగే శక్తి కలిగివుండకపోతే స్వాతంత్ర్యం సిద్ధించి ప్రయోజనంలేదు" అని శ్రీ బౌల్స్ వివరించారు.

రైల్వేసీజను టిక్కెట్లకు డిపాజిట్ రద్దు

మద్రాస్, సెప్టెంబరు 26: అక్టోబరు 1 వతేదీ నుండి సీజను టిక్కెట్టుకు డిపాజిట్ మొత్తమును రద్దు చేయాలని రైల్వే అధికారులు నిశ్చయించారు. ఆ తేదీ నుండి సీజను టిక్కెట్లు (నెలసరి లేదా మూడునెలల టిక్కెట్లు) ను అసలు ఖరీదుకి కొనుక్కోవచ్చును. సీజను టిక్కెట్లను గడువు పూర్తి అయిన రోజున మామూలు టిక్కెట్ల వలెనే గేటు దగ్గర ఇచ్చివేయాలి: గడువుతీరిన తరువాత 'గ్రేస్ పిరియడు' వుండదు. గడువు దాటిన టిక్కెట్లలో ప్రయాణం చేసేవారు టిక్కెట్లులేని ప్రయాణీకులుగా పరిగణించబడతారు.

లోకోబరు 1 వ తేదీనాటి గడువు పూర్తి అయ్యే టిక్కెట్లకు డిపాజిట్ మొత్తమును వాపసు చేస్తారు లేదా కొత్త సీజను టిక్కెటు ఖరీదులో సర్దుబాటు చేస్తారు.

ఆగ్నేయ ఆసియా భద్రతకు భారత్ కోట

హైకమిషనర్ చాగ్లా వివరణ

లండన్, సెప్టెంబర్ 27: భారతదేశం పటిష్టంగా ఉంటేనే తైనీయుల దుర్మార్గమణగి నిరోధించగలుగుతుందని భారత హైకమిషనర్ శ్రీ ఎం. సి. చాగ్లా నేడు ఇక్కడ ప్రకటించారు.

భారతీయ పత్రికారచయితల సంఘం తమ గౌరవార్థం ఏర్పాటుచేసిన విందుకు విందు సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన ఈ సంగతి స్పష్టంచేశారు. (శ్రీ చాగ్లా త్వరలో ఢిల్లీకి తిరిగివెడుతున్నారు.)

భారతదేశం పటిష్టంకావటం యావత్ ఆగ్నేయ ఆసియా భద్రతకు అవసరమనీ, చైనా తన దుర్మార్గమణ విధానాలను అమలు చేయటంలో పాకిస్తాన్ అన్నా, మరొక దేశమన్నా ఎట్టి లేడా మూపదన్న సంగతి పాకిస్తాన్ గ్రహించగలదని శ్రీ చాగ్లా అన్నారు.

బెర్లిన్ సమస్యపై బ్రిటన్ ప్రవేశం పొందలేకపోవటం "ఇంగ్లాండుకూ కామన్వెల్త్‌కు, ప్రపంచానికీ కూడా మంచిదే"ని ఆయన అభివర్ణించారు.

ప్రవేశం పొందలేకపోయినందువల్ల ఇంగ్లాండ్‌కు స్వేచ్ఛగా వ్యవహరించే అవకాశం దక్కిందనీ, నాటోలో చేరిఉంటే ఈ స్వేచ్ఛ ఉండేది కాదనీ అన్నారు.

"ఈ వైఫల్యం అంత ప్రమాదకరమైనది కాదని బ్రిటిష్ పారిశ్రామిక నేతలు ఇప్పుడు అనుకుంటున్నారు. కామన్వెల్త్‌లో బ్రహ్మాండమైన మార్కెటింగ్ సదుపాయాలుఉన్నాయి." అని కూడా శ్రీ చాగ్లా తెల్పారు

విందుకు కామన్ బ్రిటిష్ ప్రభుత్వం తరపున కామన్వెల్త్ సంబంధాలశాఖ సహాయ మంత్రి డెన్ స్కెర్ ప్రభువు, లేబర్‌పార్టీ కామన్వెల్త్ వ్యవహారాల నిపుణుడు శ్రీ ఆర్థర్ బాటమ్‌లీ, తదితర ప్రముఖులుకూడా హాజరయ్యారు.

రైల్వేసీజను టిక్కెట్లకు డిపాజిట్ రద్దు

మద్రాస్, సెప్టెంబరు 26: అక్టోబరు 1 వతేదీ నుండి సీజను టిక్కెట్టుకు డిపాజిట్ మొత్తమును రద్దు చేయాలని రైల్వే అధికారులు నిశ్చయించారు. ఆ తేదీ నుండి సీజను టిక్కెట్లు (నెలసరి లేదా మూడునెలల టిక్కెట్లు) ను అసలు ఖరీదుకి కొనుక్కోవచ్చును. సీజను టిక్కెట్లను గడువు పూర్తి అయిన రోజున మామూలు టిక్కెట్ల వలెనే గేటు దగ్గర ఇచ్చివేయాలి: గడువుతీరిన తరువాత 'గ్రేస్ పిరియడు' వుండదు. గడువు దాటిన టిక్కెట్లలో ప్రయాణం చేసేవారు టిక్కెట్లులేని ప్రయాణీకులుగా పరిగణించబడతారు.

లోకోబరు 1 వ తేదీనాటి గడువు పూర్తి అయ్యే టిక్కెట్లకు డిపాజిట్ మొత్తమును వాపసు చేస్తారు లేదా కొత్త సీజను టిక్కెటు ఖరీదులో సర్దుబాటు చేస్తారు.

ద్రవిడ కజగం నాయకుని ఆస్తి

కామరాజ్‌కు వారసత్వం!

మద్రాసు, సెప్టెంబరు 27: ద్రవిడ కజగం నాయకుడు పెరియార్ శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ తన ఆస్తిని శ్రీ కామరాజనాడార్‌ను వారసుణ్ణిగా నిర్ణయించవచ్చునని తెలుస్తున్నది.

శ్రీ రామస్వామి నాయకర్‌కు ఎట్లా లేదన్నా 20 లక్షల రూపాయలదాకా ఆస్తి వుంది. ఈఆస్తి సంగతినిగూర్చి ఈ మధ్య తన అనుచరులతో మాట్లాడుతూ శ్రీ కామరాజ సంగతిని ఆయన ప్రస్తావించినట్లు తెలుస్తున్నది.

ఆగ్నేయ రైల్వే

1963 అక్టోబరు 1వ తేదీనుండి రైళ్ల రాకపోకల వేళలలో మార్పులు

1963 అక్టోబరు 1 వ తేదీనుండి యీ రైల్వేమీద అంతట రైళ్ళ రాకపోకల వేళలు మార్పులు చెందగలవు. 1963 అక్టోబరు1తేదినుండి అమలులోకివచ్చే టైమ్‌టేబిలు కాలమునందు ట్రంక్ మార్గములలో - ముఖ్యముగా తూర్పుకోస్తాలోని రైళ్ళ రాకపోకల వేళలో, చాలవరకు వేగము లగ్గింపబడును. స్టేషన్ యార్డులు రీమాడలింగు పనులు, కొన్నిస్టేషనుల అభివృద్ధిపనులు, గూడ్సు రాకపోకలు వృద్ధిఅయినందున యెక్కువనిడుపుగల రైళ్ళనిల్చుటకు నీలుగా లాస్‌రైనుల పొడిగింపునలు, అన్నింటికంటె ముఖ్యముగా ఖరగ్‌పూరు మరియు విజయనగరమధ్య సుమారు 436 మైళ్ళు రైలుమార్గము జంటమార్గము చేయుచున్నందుననూ, దుర్గ్ మరియు నాగపూర్‌మధ్య 165 మైళ్ళపొడుగు రైలుమార్గము జంటమార్గము చేయబడుచున్నందుననూ, మరియు హౌరా – ఖరగ్‌పూర్ మధ్యగల 72 మైళ్ళ రైలుమార్గము యెలెక్ట్రిఫికేషన్ అగుచున్నందుననూ, యీ పనులన్నీ నిర్ణీత కాలములో ముగించుటకై, ముమ్మరముగా సాగుచున్నందున నిధిగా యీ అభివృద్ధి పనులు సక్రమముగా నిర్వహింపబడుటకై రైళ్ళ రాకపోకల వేళలలోని విరామకాలము అధికము చేయవలసియున్నది.

మెయిల్ మరియు ఎక్స్‌ప్రెస్ రైళ్ళ రాకపోకల వేళలు తేది 1–10–63 నుండి క్రింది విధముగా నుండును:–

వేళల వివరములు

2 అప్	హావురా – బాంబే మెయిల్	హావురా	పోక	18.05
		నాగపూరు	రాక	17.25
1 డౌను	బాంబే – హావురా మెయిల్	నాగపూరు	పోక	12.15
		హావురా	రాక	11.25
3 అప్	హావురా – మద్రాస్ మెయిల్	హావురా	పోక	13.30
		వాల్తేరు	రాక	10.50
4 డౌను	మద్రాస్ – హావురా మెయిల్	వాల్తేరు	పోక	16.10
		హావురా	రాక	13.55
30 అప్	హావురా – బాంబే ఎక్స్‌ప్రెస్	హావురా	పోక	10.00
		నాగపూరు	రాక	11.50
29 డౌను	బాంబే – హావురా ఎక్స్‌ప్రెస్	నాగపూరు	పోక	14.25
		హావురా	రాక	16.28
37 అప్	హావురా – మద్రాస్ ఎక్స్‌ప్రెస్	హావురా	పోక	19.00
		వాల్తేరు	రాక	18.25
38 డౌను	మద్రాస్ – హావురా ఎక్స్‌ప్రెస్	వాల్తేరు	పోక	05.05
		హావురా	రాక	05.45
45 అప్	పూరి – హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్	పూరి	పోక	21.45
		వాల్తేరు	రాక	12.00
46 డౌను	హైదరాబాద్ – పూరి ఎక్స్‌ప్రెస్	వాల్తేరు	పోక	14.10
		పూరి	రాక	04.05
8 అప్	హావురా – పూరి ఎక్స్‌ప్రెస్	హావురా	పోక	20.45
		పూరి	రాక	10.00
7 డౌను	పూరి – హావురా ఎక్స్‌ప్రెస్	పూరి	పోక	18.00
		హావురా	రాక	07.45
83 అప్	హావురా – రాంచి ఎక్స్‌ప్రెస్	హావురా	పోక	20.25
		రాంచి	రాక	08.10
84 డౌను	రాంచి – హావురా ఎక్స్‌ప్రెస్	రాంచి	పోక	16.30
		హావురా	రాక	05.25
34 అప్	బిలాస్‌పూరు – ఇండోర్ ఎక్స్‌ప్రెస్	బిలాస్‌పూరు	పోక	09.50
		కాట్నీ	రాక	18.35
33 డౌను	ఇండోర్ – బిలాస్‌పూర్ ఎక్స్‌ప్రెస్	కాట్నీ	పోక	10.30
		బిలాస్‌పూరు	రాక	19.10
88 అప్	తాతానగర్ – పాట్నా ఎక్స్‌ప్రెస్	తాతానగర్	పోక	18.00
		గోమా	రాక	00.15
87 డౌను	పాట్నా – తాతానగర్ ఎక్స్‌ప్రెస్	గోమా	పోక	03.19
		తాతానగర్	రాక	09.30
88 A	రాంచి – పాట్నా ఎక్స్‌ప్రెస్	రాంచి	పోక	17.55
		మురి	రాక	20.35
87A	డౌను పాట్నా – రాంచి ఎక్స్‌ప్రెస్	మురి	పోక	07.00
		రాంచి	రాక	09.50

కొత్తగా ప్రవేశపెట్టిన రైళ్లు:

(ఎ) బిలాస్‌పూరు – కాట్నీ సెక్షన్‌నందు ప్రయాణీకులద్దీ తగ్గించేందుకు అదనముగా 407 అప్ మరియు 408 డౌను పసింజరు - కమ్ - పార్సిల్ రైళ్ళు రెండు ప్రవేశపెట్టబడును. 407 అప్ బిలాస్‌పూర్‌నుండి ఉదయం 08–00 గంటలకు బయలుదేరి, 20–05 గంటలకు కాట్నీకి చేరును. తిరుగా వచ్చేందుకు 408 డౌను, కాట్నీనుండి ఉదయము 07–10 గంటలకు బయలుదేరి, బిలాస్‌పూర్‌కు 19–40 గంటలకు చేరుకొనును.

(బి) రైపూరు మరియు నాగపూరుమధ్య అదన పసింజరు సర్వీసు ప్రవేశపెట్టుటకు సెక్షనల్ కపసిటీవసతి విడిగాలేనందున, రైపూరు మరియు నాగపూరుమధ్య 409 అప్ & 410 డౌను పార్సిల్ రైళ్ళలో అదన పసింజరు కోచీలు తగిలించి, ఆ ప్రాంతపు ప్రజలకు వసతి కలిగింపబడును. ఈ రైళ్ళ రాకపోకలు ఈ క్రిందప్రకారము వుండగలవు:

409 అప్			410 డౌన్		
రైపూర్	పోక	15–55	నాగపూర్	పోక	23–15
నాగపూర్	రాక	06–20	రైపూర్	రాక	12–09

ప్రస్తుత సర్వీసుల పొడిగింపు:

(ఎ) పురులియా మరియు ఆప్రాంతపు ప్రజల చిరకాలవాంఛతీర్చుటకై, 1 AA & 2 AA ఆద్రా—అసన్‌సోల్ లోకల్ రైలుబండ్లు, పురులియావరకు యిరువైపుల ప్రయాణం చేయుటకు వీలుగా పొడిగింపబడును. ప్రస్తుతం లోకల్‌బండ్లు పురులియా మరియు అసన్‌సోల్ మధ్య నడుచుచున్నందున, యీ రైళ్ళ పేరుల్లు 1PA & 2PA గా మార్చబడును ఈ రైళ్ళ రాకపోకవేళలు అసన్‌సోల్‌వద్ద మార్పుకుండా పోయినూ, 1PA పురులియా 04–05 గంటలకు వదలబడుట్లున్నూ, 2PA పురులియాకు 22–00 గంటలకు చేరుటట్లు షెడ్యూలు చేయబడును.

(బి) వాల్తేరు మరియు దుర్గ్‌లు స్టేషనులమధ్య ప్రయాణముచేసే ప్రయాణీకుల సౌకర్యంకొఱకు విశాఖపట్నం – రాయపూరు 417 అప్ & 418 డౌను పసింజరురైళ్ళు దుర్గ్‌వరకు యిరుమార్గముల పొడిగింపబడును. 418 డౌను పసింజరు దుర్గ్‌నకు ఉదయం 10–50 గంటల ప్రాంతమునకు వచ్చి చేరును మరియు 417 అప్ వదలు స్టేషన్‌ను 16-55 గంటల ప్రాంతములో స్టేషన్ వదలునట్లు షెడ్యూలు కాబడినది.

బిలాస్‌పూరు & కాట్నీమధ్య కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు:

(ఎ) అన్ని స్టేషనులలోను ఆగేట్లుగా 407 అప్ అండ్ 408 డౌను పార్సిల్–కమ్–పసింజరు రైళ్ళు ఆగుటట్లు ప్రవేశపెట్టబడినందున, బిలాస్‌పూరు మరియు కట్నీ మధ్య కొన్నిస్టేషనులందు హాల్టులు తొలగించుచూ 34 అప్ & 33 డౌను, బిలాస్‌పూరు–ఇండోర్ పసింజరు రైళ్ళను ఎక్స్‌ప్రెస్ రైళ్ళుగా మార్చుట అవసరముగా యేర్పడినది. ఇందునందన 34 అప్ మరియు 33 డౌన్ యీ క్రింది స్టేషనులలోమాత్రమే ఆగును:

ఖాంగ్‌సారా	అనుప్పూర్	బిర్సింగ్‌పూర్
ఖాద్రి	బర్హార్	నౌరోజాబాద్
పెండ్రారోడ్	సహడోల్	ఉమారియా

(బి) ప్రస్తుతము 34 అప్ & 33 డౌన్ తగిలింపబడే బిలాస్‌పూర్ – అలహాబాద్ త్రూ సర్కిట్‌కోచ్ యికమీదట బిలాస్‌పూరు అండ్ కట్నీమధ్య 36 అప్ అండ్ 35 డౌనుకు తగిలింపబడును. బిలాస్‌పూర్ మరియు అలహాబాద్‌మధ్య యీ కోచీల రాక పోకవేళలు యీ క్రిందివిధముగా నుండగలవు:

36 అప్ / 387 అప్		
బిలాస్‌పూరు	పోక	22.15
అలహాబాద్	రాక	19.05

388 డౌను / 35 డౌను		
అలహాబాద్	పోక	04.30
బిలాస్‌పూర్	రాక	05.45

అదనంగా యేర్పాటైన హాల్టులు:

ఈ క్రింద తెలిపిన రైళ్ళకు వాటికి యెదురుగా తెలిపిన స్టేషనులలో ఆగును:

రైలు నంబరు	హాల్టులు యేర్పరిచిన స్టేషను
357 అప్ హౌరా–మిర్జాపూర్ పసింజర్	మారిగ్రాం
414 డౌన్ హౌరా–రాజాపూర్ పసింజర్	గుంపోయా, మహిలిమారవ్
359 అప్ & 360 డౌన్, హౌరా–పూరిపసింజర్	బక్రాబాద్, వెక్కున్ని, లఖ్నాఖ్ రోడ్, రాజ్‌ఘాట్, బస్తా, హిల్సిపాదా, నీంగిరోడ్, బహరాయిచ్, సబీరా, రాణిటాల్, బాద్‌పూర్, కెరుద్పాడ, మంజుర్‌రోడ్, కొరై, ఝుంఝునూరు, గర్హ్వా మధుపూర్, బరికూడ, రెబుగ్.
88 అప్ & 87 డౌన్	ఇలూ
397 డౌన్	జాన్‌దెవ్‌పూర్, మచ్చేర్
417 అప్ & 418 డౌన్	మెహంది పి. హెచ్.

కొత్తగా ఏర్పఱచిన కనెక్షనులు:

స్టేషన్	కలుపబడిన బండ్లు
బిలాస్‌పూరునందు	321 అప్ & 407 అప్‌నకు
బిలాస్‌పూరు ,,	408 డౌన్ & 1 డౌన్ మెయిల్ ,,
రైపూర్ ,,	418 డౌన్ & 2JD పసింజరు ,,
గొండియ ,,	409 అప్ & 3GJ నకు
వాల్తేర్ ,,	(S Rly's) 71 అప్ & 326 డౌన్ ,,
ఖుర్దారోడ్ ,,	47 డౌన్ & 397 డౌన్ ,,

తొలగింపబడిన ప్రస్తుతపు కనెక్షనులు

ఖరగ్‌పూర్‌నందు 412 డౌను & 354 డౌను మధ్యగల సంధి తొలగింపబడును.

రద్దుచేయబడిన ప్రస్తుతపు హాల్టులు

రైలు బండు	హాల్టులు రద్దుచేయబడిన స్టేషనులు
34 అప్ & 33 డౌను	ముట్‌కు, కర్‌గిరోడ్, బెల్కానా, వెంకటేనగర్, జైతారి, అమ్‌లై, సింగ్‌పూర్, భదాబారా, గంఘూరి, కార్కిలి, లోర్నా, చెరియా రోడ్, విలయత్కలన్ రోడ్, రూపడ్, ఝూల్వారా.
3 అప్ & 4 డౌను మెయిల్స్	బలుగన్ & నౌపాడా.
37 అప్ & 38 డౌన్	దాంటన్, అమర్దారోడ్, రూప్సా, ఖంటపారా, సోరో, మార్కోన, జైతరణిరోడ్, జసపూర్, ధన్‌మండల్, కాలూపాఘాట్, రాంభ, దుసి, కొత్తవలస.

తొలగింపబడిన సర్వీసులు:

ఝుర్సుగూడ మరియు దుర్గ్ మధ్య 1JD & 2JD పసింజరు రైలుబండ్లు ప్రవేశపెట్టినందున, ఝుర్సుగూడ మరియు రైపూరు మధ్య 409 అప్ మరియు 410 డౌను, పార్సిల్ బండ్లలోని పసింజరు కోచీలు రద్దుచేయబడును. అదేవిధముగా 359 అప్ & 360 డౌన్ పసింజర్లు పూరీకి యిరువైపుల ప్రయాణము చేయుటట్లు పొడిగింపబడినందున, ఖరగ్‌పూర్ మరియు ఖుర్దారోడ్ మధ్య 405 అప్ & 406 డౌను పార్సిల్ రైళ్ళు రద్దుచేయబడును.

1963 సెప్టెంబరు 30 వ తేదీ అర్ధరాత్రినుండి రైళ్ళు కొత్త వేళలు అందుకొనును. బట్టు లేకున్న ఆటుపైన సాధ్యమైనంత త్వరలో అందుకొనును.

కావలసిన యితర వివరములు లయా రైల్వే స్టేషన్‌మాస్టర్లనుండి గాని లేక, రైల్వే ఎక్స్‌క్యూరీ మరియు రిజర్వేషన్ ఆఫీసులనుండి పొందవచ్చును. 1963 అక్టోబరు 1వ తేదీ నుండి అమలులోకి వచ్చే యీ రైల్వే టైమ్‌టేబుల్ పుస్తకము త్వరలోనే స్టేషన్ బుక్ స్టాల్సులందు, టికెట్ బుకింగ్ కౌంటరులందు, ఎక్స్‌క్యూరీ మరియు రిజర్వేషన్ ఆఫీసులందు ఖరీదుకు లభించును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

శృంగేరి జగద్గురు
శ్రీమదభినవ విద్యాతీర్థ స్వాములవారు.

ఇప్పటి పీఠాధిపతుల గురువుల
శ్రీ చంద్రశేఖర భారతీస్వాములవారు.

శృంగేరీ పీఠాధిపతులు

శ్రీ పి. వి. ఆర్. శర్మ

"ఈ బాహ్యాడంబరములను ఒక్క ముహూర్తమాత్రంలో వదిలిపెట్టి, మహారణ్యంలోకి వెళ్ళి, ఒక చెట్టుక్రింద ముక్కు మూసుకొని కూర్చొనలేమా? అది ఏ క్షణమైనా చెయ్యవచ్చు. వేదములకు వేద శాస్త్ర పండితులకు ప్రత్యక్షము వచ్చిన అవదను తప్పించి, జీవనాధారము కల్పించితల ఎత్తుకొని వారు తిరిగేట్లు చెయ్యడమే మా ప్రస్తుత కర్తవ్యము. గజ, తురగ, సువర్ణ పర్యంకము—ఇత్యాది వాహనములు, ఆడంబరములు భక్తుల హృదయాలలో ఆ శారదాపీఠముపైన, శ్రీ శారదా చంద్రమౌళుల పైన ఉత్తమ లక్ష్యమును కుదిర్చి వారి నుద్ధరించుటకే" అని జగద్గురు శ్రీ శృంగేరీ పీఠాధిపతులు శ్రీమదభినవ విద్యాతీర్థ స్వాములవారు ఒకసారి పచించారు. బంగారు కిరీటమును ధరించి బంగారు పలకీ ఎక్కి, భక్తులనుంచి పుష్కలముగ కాన్కలు పుచ్చుకొను సందర్భమున ఒక భక్తుడు వెల్లడించిన శంకకు సమాధానముగా శ్రీ స్వాముల వారీ మాటలు అన్నారు.

దక్షిణ భారతదేశ పర్యటనలో శ్రీ శృంగేరీ పీఠాధిపతులు తత్వామృతమును పంచిపెట్టుటకు చేసిన త్రైత్రయాత్రలో సర్వత్రా కనక వర్షము కురిసినది. వారి పాద పద్మముల వద్ద కురిసిన ఈ కనకవర్షములో వేద శాస్త్ర పండితులకు వారు కనకాభిషేకం చేసి, యోగ్యులు, అర్హులు అయినవారిని బిరుదములతోను, యోగ్యతాపత్రములతోను సన్మానించారు. జగద్గురువుల పీఠము పండితుల పాలిటి కల్పవృక్షము; కామ ధేనువు.

శ్రీమదభిన విద్యాతీర్థులు

జగద్గురు శ్రీ మదభినవ విద్యా తీర్థ స్వాములవారు శ్రీ చంద్రశేఖర భారతీ స్వాములవారికి అన్ని విధముల అర్హులైన వారసులు. శృంగేరీ స్వర్ణ సింహాసనమును అధిష్ఠించిన స్వాములవారలందరును ఆది శంకరుల మొదలు నేటివరకు తపోమూర్తులు. పుంభావ సరస్వతులు. ఆ స్థితప్రజ్ఞుల వదనముల దర్శించిన—ఎటువంటి భక్తుని కైనా హృదయము ఆర్ద్రమై, ఆ శాంకరీ, శంకరుల అనుగ్రహము ప్రాప్తించు తప్పదు.

శ్రీ చంద్రశేఖర భారతి

ప్రస్తుత పీఠాధిపతుల గురువులు శ్రీ చంద్రశేఖర భారతీ స్వాములవారు అంత ర్ముఖులు. పరమ యోగనిష్ఠా గరిష్ఠులు. నిత్యానుష్ఠాన దీక్షలోనే జల సమాధిలో పరమహంస పదవిని పొంది ఆ శారదామాతలో లీనమైనారు. వారి గురువులు శ్రీ నృసింహ భారతి శ్రీవారికి దీక్ష ఇవ్వకముందే సిద్ధిని పొందారు. అప్పుడు శృంగేరిలో ఉండిన తెనుగు దేశానికి చెందిన మలొక పరమహంస పరివ్రాజకులు శ్రీ చంద్రశేఖర భారతికి సన్యాసమును ఇచ్చారు. ఆ పరివ్రాజకులు అనంతరము గోపాదక్షేత్రమున శంకర మఠాన్ని స్థాపించి అక్కడ అర్చనాదికములకు హంగులన్నీ చేసి, ఆ స్థలము విడచి, ఐహిక వాసనలను త్యజించి, అంతర్ముఖులైనారు. శ్రీ శృంగేరిలో తొమ్మిదేళ్ళక్రితము శ్రీ చంద్రశేఖర భారతి స్వాములవారు సిద్ధిపొందినట్లే, వారికి సన్యాసమిచ్చిన స్వాములవారు గోపాద క్షేత్రమును వదలిన తర్వాత పశ్చిమ గోదావరిజిల్లా గుండుగొలను గ్రామమున సిద్ధిపొందారు. అట్టి పరమాచార్యుల సమాధిని ప్రస్తుతాచార్యులు ఆంధ్రదేశ పర్యటనలో దర్శించి తమ భక్తి ప్రపత్తులను వెల్లడించారు. పరమ గురువులు శ్రీ నృసింహ భారతి సమాధి వద్దనే తమ గురువులు శ్రీ చంద్రశేఖర భారతి ఆలయాన్ని గూడా నిర్మాణం చేయించారు. శారదా మందిరానికి గోపురాన్ని కట్టించి, ఈమధ్యనే కుంభాభిషేకము జరిపించారు. ఆ ఉత్సవానికి భారతదేశం నలుమూలలనుంచి విద్వత్సదస్సులు రప్పించాడు. సత్కరించారు.

ప్రస్తుత జగద్గురువుల-కృషి

కాశీ, కాంచీ, మున్నగు క్షేత్రాల్లో శంకర మఠాలను వేద పాఠశాలను శ్రీమదభినవ విద్యాతీర్థ స్వాములవారు పునరుద్ధరిస్తున్నారు. గోశాలలను చక్కని రీతిన శృంగేరి మున్నగు క్షేత్రాల్లో నిర్వహిస్తున్నారు. అనేక దేవాలయాల ఉద్ధరణకు కంకణం కట్టుకున్నారు. ఆర్షవిద్యలు చదువుకొనే బుద్ధిమంతులకు, ఆర్షవిద్యలు బోధించే గురువులకు ప్రబలమైన ప్రోత్సాహమిస్తున్నారు.

శ్రీ జగద్గురువుల వదనంపై అప్పుడప్పుడు చిందులాడే చిరునవ్వు మ్రోడుకైన భక్తుల హృదయాలను చిగురింప చేస్తుంది. తెల్లవారి లేచినది మొదలు రాత్రి కంటికై కునుకు తీసేవరకు వారు జరిపే తపస్సు పీఠమూర్తులకు జరిపే అభిషేకాది అర్చనలు, దూరదేశ పీఠస్థ ప్రాంతాలనుంచి వచ్చే యాత్రికుల యోగక్షేమాదు లారసి హితోపదేశం చెయ్యడము, పండితులతో చర్చలు జరపడము, వచ్చి పోవు యతీశ్వరుల వంచి చెడ్డల విచారణ, అనంతంగా భక్తులు వ్రాసే ఉత్తరాలకు శ్రద్ధగా సమాధానాలు వ్రాయించడం, భాష్య శ్రవణము, పారాయణ మున్నగు కార్యక్రమములలో నిమగ్నమై ఉన్న ఆ మానవమూర్తి గిరగిర తిరుగుతున్న యంత్రమా? లేక భక్తుల నుద్ధరించుటకు అవతరించిన పరబ్రహ్మమూర్తియా! అని పిస్తుంది.

ఒక క్షణంలో ఎంత అప్యాయత చూపిస్తారో, మరుక్షణంలో అంత నిస్సంగత్వము వ్యక్తపరుస్తారు. కర్మ, జ్ఞాన, భక్తి వైరాగ్య యోగ సూత్రములు గూర్చి భక్తులు తరించుటకు వారు చేసే బోధల కర్ణామృతంగా, వీనులవిందుగా ఉంటాయి. జగద్గురు సింహాసనాన్ని అధిష్ఠించిన ఆచార్యపురుషులలో వీరు 35 వ వారు. 1931లో 14 వ ఏటనే శ్రీ చంద్రశేఖర భారతి వీరికి యోగపట్టాభిషేకం చేసారు. వీరి మాతృభాష తెనుగు. పూర్వులు శ్రీ శైల మందలానికి చెందినవారు. తల్లి తండ్రులు మైసూరు మండలానికి చెందినవారు. తెనుగు, కన్నడం, తమిళం, హిందీ భాషల్లో అనర్గళంగా మాట్లాడగలరు.

దేవాలయోద్ధరణ

శ్రీశైలం, భద్రాద్రి అదిగాగల క్షేత్రాల యోక్తి లేదు.

ఉద్ధరణ కేవలం భవన నిర్మాణంతో, సత్రాల నిర్మాణంతో పూర్తిగారాదని, వేదోక్తంగా అర్చన, పూజాదివిధులు సక్రమంగా జరిగిన నాడే అది దేవాలయ ఉద్ధరణ అనిపించుకుంటుందనీ శ్రీ స్వాములవారు ఆంధ్ర దేశ పర్యటనలో నిష్కర్షగా ప్రకటించారు. ఇప్పుడు అవి సక్రమంగా లేవని తమ విచారాన్ని ప్రకటించారు. శ్రీశైలంలో శంకర మఠ నిర్మాణం వారి హృదయంలో మెలగుతోంది. శివాజీ గోపురానికి ఉత్తరాన అది సత్వరమే కార్యరూపం దాల్చబోతోంది.

శ్రీశైలంలో శ్రీ కృష్ణదేవరాయ గోపుర సింహద్వారం దగ్గిరకు వెళ్ళగానే ప్రక్కనున్నవారిని చూచి శ్రీ స్వాములవారు "కమిష నరుగారు—ఈ గోపురము, దేవాంయాల గోపురాలు ఇంత ఎత్తు ఎందుకు పెడ్తారో తెలుసా?" అని ప్రశ్నించారు. చిత్తం సెలవివ్వండి అన్నది, ప్రత్యుత్తరం. "ఉన్నతమైన ఈ గోపురాలముందు మన మెంత? అని మనం అంతర్వీక్షణ చేసుకొని అహంకారాన్ని చంపుకోవటానికే ఇంత ఎత్తు గోపురాలు ఆగమ శాస్త్రవేత్తలు, శిల్పులు నిర్మాణం చేస్తున్నారు అన్నది స్వామివారి కంకం. ఎంత చక్కని ఉపదేశ మిది.

వారు ఆంధ్రదేశమున సంచారము చేసినప్పుడు వయస్సు మీరిపోతూ, ఉపనయనములుగాక, కర్మబాహ్యులగుచున్న ఎందరో పిల్వలకు రాజధాని నగరంలోను, విజయవాడలోను ఉపనయనాలు చేయించి కర్మాధికారమును కలుగ చేయించారు.

తర్క, వేదాంత, వ్యాకరణ, మీమాంస, జ్యోతిష శాస్త్ర పండితులను, వీణా వేణు వినోద గాయకులను శ్రీ శారదా చంద్రమౌళీశ్వరుల సన్నిధిన విద్యను ప్రదర్శింపచేసి మనంగా సత్కరించారు. రాయలసీమలో అడుగుపెట్టి, కోనసీమకు వెళ్లేదాకా వేద పురుషుడు వారి పీఠంవెంట నడిచినట్లే అని పించినది.

గోదావరి జలం

తుంగాపానమునకు బాల్యాదినుండి అలవాటుపడిన ఆ నిర్వికారునకు గోదావరి జలముపై మమకారము కలిగి, అది వారికి ప్రియమైన జలమైనది. కృష్ణా, గోదావరి తీరములనున్న వేద పండితుల దివ్యఘోష వారి కాత్మానందము కల్గించినది.

ఊరేగింపులు

స్వర్ణ కిరీటము, శీర్షమున దాల్చి జరీ పట్టు కాషాయ వస్త్రములను మేనున ధరించి జగద్గురువులు బంగారు పలకీలో ఆసీనులు కాగా, శ్రీ శారదా చంద్రమౌళీశ్వరు. శ్రీ ఆది శంకరుల విగ్రహ మూర్తులు ఏనుగు అంబారీపై పురోభాగమున నడవగా, కాగడాలు, విద్యుద్దీపములు కరముల చేబట్టి బహుపరాకులు తెలుపు భక్తులు ప్రక్కల బారులు తీర్చి అడుగులవేయ స్వర్ణ కాంతులీనుచు ఢగద్ధగాయమాన మెరుపులతో వేద పండితుల వేదఘోష కర్ణపుటములకు కింపు గొలుప, కమ్మని సన్నాయి పాట ఆత్మకానందము ప్రసరింప ఆ పరమ యతీంద్రుని పూరేగింపు చూచిన పండిత పామరులకు స్వేతము 'అహం బ్రహ్మాస్మి' 'తత్వమసి', 'సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ' అను ఉపనిషద్వాక్యాల దివ్యానుభూతి కలిగి పరి పూర్ణానందవారధిలో తేలియాడుతారంటే యుత్ప్రేక్షించిత్తు అతిశయోక్తి లేదు.

విజ్ఞాన విశేషాలు

విషపూరితమైన మోటారు ఇంధన వాయువులవల్ల

గాలి కలుషితం కాకుండా దక్షిణ జర్మనీ పట్టణమైన మ్యూనిచ్‌లో చర్యలను తీసుకుంటున్నారు. అనతికాలంలో మ్యూనిచ్‌లోని 30 ఇంధన వాయు కేంద్రాలు ద్రవ రూప పేస్, బ్యూటేన్ల మిశ్రమాన్ని మోటారు ఇంధనంగా అమ్మనున్నాయి. గాసోలిన్, డీసెల్ ఆయిల్‌తో నడుపబడే మోటారు బళ్ళలో ఇంధనం పూర్తయినప్పుడు విష వాయువులు ఏర్పడుతున్నట్టు కనిపెట్టారు. కొత్త ఇంధనంతో విష వాయువులు కనీస పరిమాణంలో మాత్రమే ఏర్పడతాయి.

ఈ రకం పెట్రోల్ కొత్త పరిశోధనేమీకాదు. ద్వితీయ ప్రపంచ సంగ్రామ సమయంలో పెట్రోల్ కొరతవల్ల ఇటువంటి ఒక మిశ్రమాన్ని మోటారు బళ్ళకు ఉపయోగించారు. అయితే 20 ఏండ్లక్రితం ఆ మిశ్రమాన్ని ఉపయోగించటానికి వీలైన విధంగా మోటారు బళ్ళను పూర్తిగా పునర్నిర్మించవలసి వచ్చింది. మిశ్రమాన్ని పెద్ద ఉక్కు పరికరాలలో ఉంచవలసి వచ్చింది. ఇప్పుడు ద్రవ రూప వాయువును ఇతర ఇంధనాల మాదిరిగానే ఏ ఇంధన కేంద్రంలోనైనా నిల్వచేసి ఉంచవచ్చును. అయితే దీనికి ఒక ప్రత్యేకమైన ద్రవ రూప వాయు నిల్వాగారాన్ని ఏర్పాటు చేయాలి. ఇప్పుడిక కార్లు గాసోలిన్, డీసెల్ ఆయిల్‌కు స్వస్తిచెప్పి నిరపాయమైన ఈ వాయువులో ప్రయాణం చేయవచ్చును.

అయస్కాంతంతో శస్త్రచికిత్స

శరీరంలోఅయస్కాంతం ఆకర్షించే అన్యవస్తువు లేవైనా చేరుకుంటే అచట అయస్కాంతాన్ని ప్రవేశపెట్టకుండా వాటిని శరీరంనుండి తొలగించే సాధనాన్ని తయారు చేయాలని రష్యన్ భౌతిక శాస్త్రజ్ఞుడు డా. వ్లాడిమిర్ లెమన్ చాలా సంవత్సరాల పాటు కలలు కన్నారు. వారి కలలు నిజం కావటానికి రష్యా శాస్త్ర అకాడమీ తాలూకు ఖనిజాల భౌతిక శాస్త్ర సంస్థ శాస్త్రజ్ఞులు సాయపడ్డారు. ప్రొ. రడాల్ఫ్ యానస్ సారధ్యంలో డా. లెమన్ ఒక అయస్కాంత యంత్రాన్ని నిర్మించారు.

అర మీటరు దూరంలోనుంచి కూడా ఈ యంత్రం మానవ శరీరంలో దూరిన సూది ఉనికిని కనిపెట్టగలదు.

ఈ పరికరాన్ని ఉపయోగించి డా. లెమన్ 52 ఏళ్ళ వృద్ధురాలి శరీరంలో నుండి ఒక సూదిని తొలగించారు. 6 ఏళ్ళ వయస్సు బాలిక లోపలకు మ్రింగిన 2 సెం. మీ. పొడవు తాళం చెవిని కూడా బైటకు తీశారు.

మరో ఎనిమిదేళ్ళ బాలిక బటాణీ గింజ పరిమాణంలోని సుంద్రని వస్తువును లోనికి పీల్చింది. అది శ్వాస నాళంలోకి వెళ్ళింది. దానిని బైటికి తీయటానికి శస్త్ర వైద్యులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఈ అయస్కాంత యంత్రాన్ని ఉపయోగించి ఆ వస్తువు ఎక్కడకు కదిలి వెళ్ళి పడి కనుగొన్నారు. ఇటువంటి శస్త్ర చికిత్సకు శక్తివంతమైన విద్యుత్ ఆయస్కాంతం ఒక ప్రత్యేక సమానాలోని గొట్టం కావాలి.

ప్రొ. యానస్ వాటిని తయారు చేశారు. బాలిక వక్షాన్ని ఉంచి దానిని పట్టాలమీదుగాకదిలించారు. యానస్, వారి సహచరులు వస్తువుకు ఎదురుగా కొస ఉండేట్లు గొట్టాన్ని పెట్టారు. తర్వాత విద్యుచ్ఛక్తిని ప్రసారం చేశారు. గొట్టానికి కొంత దూరంలోఉన్న ఆ వస్తువు అయస్కాంతానికి ఆకర్షింపబడిచేరువకు రావటంతో దానిని తొలగించ గల్గారు.

కీళ్ళవాతానికి చికిత్స

కీళ్ళవాతాన్ని నిర్మూలించటానికి పీర్పాటైన ఐరోపా రాజ్యాల సమాఖ్య 5 వ వార్షిక సమావేశం ఆగస్టు 28 వ తేదీన స్టాక్‌హోమ్‌లో ముగిసింది. సమావేశం మూడు రోజుల పాటు జరిగింది. ఆ వ్యవధిలో సమావేశ ప్రతినిధులు 200 పై చిలుకు పత్రాలను చదివారు, వాటిని గురించి చర్చించారు. 28 రాజ్యాలకు చెందిన 600 మంది వైద్యులు ఈ సమావేశాల్లో పాల్గొన్నారు.

కీళ్ళవాతాన్ని నిర్మూలించే కొత్త మందు లేవీ సమావేశంలో బైటపడలేదు. కార్టిసోన్ బట్టు మందులను దీర్ఘకాలం వాడినందువల్ల వచ్చిన ఫలితాలను వైద్యులు నివేదించారు. ఈమందులలో యూరోప్ వైద్యు డా. విటోరియా 80 మంది రోగులను చికిత్స జరిపారు. వాటిని 5 ఏళ్ళనుండి 8 ఏళ్ళవరకు వాడినందువల్ల కలిగిన ఇతర పరిణామాలు ఈ మందులను వాడిం మొదటి కొద్ది నెలల్లో రోగిపై చూపించిన ప్రభావాన్నికన్నా తీవ్రమైనవి కావని వారు తెల్పారు. వీరిలో చాలా మంది తిరిగి తమ పుళ్ళులను చేపట్టగల్గారు.

ఈ బట్టు మందులతో కీళ్ళవాతం రోగులకు ప్రబలకు దుర్భరం కాకుండా చేయవచ్చునని, కాని ఈ మందుల వాడకంవల్ల వచ్చే చెడ్డ ఫలితాలను సాధ్యమైనంత ఎక్కువగా నివారించాలని వైద్యులు అభిప్రాయపడ్డారు.

చైనా దురాక్రమణ

(రచయిత: 'శ్రీ బూరెల'; ప్రచురుడు వందనా ప్రచురణలు, హైదరాబాద్, సికింద్రాబాద్, పరంగల్. పే: 25 న. పై.)

మాకియవెల్లి

—ఆయన రాజనీతి

(అనువాదము : శ్రీ రోణంకి అప్పలస్వామి. 'కేంద్రసాహిత్య అకాడమీ ప్రచురణ, వెల : రు 2—75.)

రాజకీయశాస్త్ర పరిజ్ఞానమున్నవారికి నికొలా మాకియవెల్లి చిరపరిచితుడు. ఈయన ఇటలీదేశంలో సంస్కృతీ సంపన్న మయిన ఫ్లారెన్సు నగరంలో క్రీ. శ. 1467 సంవత్సరంలో జన్మించాడు. ఉన్నత వంశ సంజాతుడైన మాకియవెల్లి గ్రీకు, లాటిన్ భాషల్లో అసమాన పాండిత్యాన్ని సంపాదించుకున్నాడు. చారిత్రిక గ్రంథ పరిశీలనలో, మానవ ప్రవృత్తి పరిశోధనలో అపరిమితమైన ఆసక్తి చూపాడు. రాజకీయ రంగంలో ప్రవేశించి ఫ్లారెన్సు నగర ప్రభుత్వంలో ఉన్నత పదవుల న

చలన చిత్ర వార్తలు

"దొంగనోట్లు"

ఉషాఫిలింస్ (హైదరాబాదు) సమర్పించు రమణీ పిక్చర్సువారి "దొంగనోట్లు" సాంఘిక చిత్రం అక్టోబరునెల ఆంధ్ర దేశమంతటా విడుదలయ్యేందుకు సర్వ సన్నాహాలతో సిద్ధమవుతోంది. ఎం. బి. రామచంద్రన్, బి. సరోజాదేవి, ఎం. వి. రాజమ్మ, నంబియార్, అశోకన్, జగేశ్ తదితర తారాగణం అంతా నటించిన ఈ చిత్రానికి, శ్రీ ఘంటసాల, పి. సుశీల పాడినపాటలు వీనులకు విందునిస్తాయి. పాటలు మాటలు: ఆరిసెట్టి, సంగీతం: పెండ్యాల శ్రీనివాస్, దర్శకత్వం, కె. శంకర్. నిర్వహణ: శ్రీమణి అయ్యర్, శ్రీ పాతూరి సుబ్బారావు.

"నరకాసుర్"

అశ్వరాజ్ ప్రొడక్షన్స్‌వారి మహత్తర పౌరాణిక చిత్రం "దీపావళి"ని మెస్సర్స్ యస్. కల్యాణ్ రావు అండ్‌కంపెనీ (రిజిస్టర్డు) తరపున శ్రీ యస్. దుర్గారావు అధ్వర్యములో తయారవుతూన్నది. పై చిత్రానికి, పి. పి. అండ్‌బీరర్ స్టేటు)కు అశ్వరాజ్ ప్రొడ్యూసర్ శ్రీ గోపాలరావు అధినేతలు. మెస్సర్స్ కల్యాణి పిక్చర్సు ప్రైవేట్ లిమిటెడ్; (అమరావతి, మధురమ్మ) వారు డిస్ట్రిబ్యూషన్‌కు తీసుకొన్నారు. ఇందులో శ్రీమతి సావిత్రి, శ్రీమతి యస్. వరలక్ష్మి, శ్రీయుతులు యన్. టి. రామారావు, యస్. వి. రంగారావు, గుమ్మడి, కాంతారావు; వగైరాలు నటించారు. ఈ చిత్రానికి యస్. రజనీకాంత్ డైరెక్టరు, హిందీచిత్ర నిర్మాత: శ్రీ యస్. దుర్గారావు.

పద్మశ్రీ చిత్రం

పద్మశ్రీ వారి చిత్రం ఔట్‌డోర్ షూటింగ్ 11నుంచి కలకత్తాలో కొద్దిరోజులు పాగింది. హవుర్బ్రిడ్జిపైకూడా షూటింగ్ జరిగింది. అక్కినేని, హరనాథ్ పాల్గొన్నారు. శ్రీ పి. పుల్లయ్య దర్శకత్వం వహించే ఈచిత్రం ఆగస్టు 1 నుంచే హైదరాబాదులో ప్రారంభించబడింది. కథ: కుమారి పి. రాధ, మాటలు: ఆత్రేయ, సంగీతం: వేణు. ఈ చిత్రంలో గీతాంజలి శారద, సూర్యకాంతం, రమణారెడ్డి: నటిస్తున్నారు.

"మిస్టర్ ఎక్స్"

విషం త్రాగి చనిపోదామని ఒక పైంటిస్టు టయారుచేసి ఇచ్చిన మందు త్రాగిన ఫలితంగా "మిస్టర్-ఎక్స్" అదృశ్యమై పోయాడు. ఆతనితో జతగా కుంకుం నృత్యం చేసుంది.

రూప్‌తారా స్టూడియోలో నిర్మాణమవుతున్న "మిస్టర్-ఎక్స్-ఇన్ బాంబే" చిత్రంలో ఇట్టి వింతలు లోలెదు. కిశోర్‌కుమార్ ఈ హీరో పాత్రమధరిస్తున్నాడు. దర్శకుడు శాంతిలాల్ సోని; కెమెరా: బాబూ భాయి ఉనేకి. ఇంకా ఈ చిత్రంలో రణధీర్, శీలామిశ్ర, మోహన్‌చోటి, నటిస్తున్నారు.

శ్రీ గోకుల్ ప్రొడక్షన్స్‌వారి "తిరుపతమ్మ కథ"లో ఎన్. టి. రామారావు, గుమ్మడి.

ఒక్కమాట నిన్ను నేను అడగనా...

అరుణాచల ప్రొడక్షన్సు సాంఘికచిత్రం తాలూకు మకిబ్బందం పాడినపాట 'ఒక్కమాట నిన్ను నేను అడగనా...' రికార్డయింది. చిత్రంలో దేవిక ఈ పాటను తన సఖియలతో పాలాల్లో కులాసాగా పాడుతుంది. ఈ చిత్రం నాలుగురీళ్ళు పూర్తయింది. రచన: పినిశెట్టి, సంగీతం: టి. చలపతిరావు, నృత్యం: రాజకుమార్, సహదర్శకుడు: గౌతమ్ నిర్మాత-దర్శకుడు: శ్రీ వి.న్. ఇందులో ఎన్. టి. రామారావు, దేవిక, రమణారెడ్డి, పద్మనాభం, వై. వి. రాజు ప్రభృతులు నటిస్తున్నారు.

దేశద్రోహులు

అమధ్య అగిపోయిన శ్రీరామా పిక్చర్సు వారి ఈ చిత్రం ఈ మధ్య మళ్ళీ మొదలెట్టారు. వాహినిలో రెండుపాటలు రికార్డు చేశారు...ఇవి శ్రీ మల్లాది రచించినవి.

'నర్తనశాల' లో సైరంధ్రిగా సావిత్రి.

అక్కినేనికి సన్మానం

కలకత్తా, సెప్టెంబరు 16 : సినిమా షూటింగు సందర్భంలో కలకత్తా విచ్చేసిన సుప్రసిద్ధ దర్శకులు శ్రీ పి. పుల్లయ్య, ప్రముఖ నటులు శ్రీయుతులు అక్కినేని నాగేశ్వరరావు, హరనాథ్ గార్లను గత సాయంత్రం రసిక రంజన సభాలులో కలకత్తా ఆంధ్రసంఘం ఘనంగా సన్మానించింది.

శ్రీమతి సుబ్బలక్ష్మి ప్రార్థన గీతానంతరం, సంఘ సభ్యులు సన్మానితులను స్వాగత గీతికతో వేదిక మీదకు ఆహ్వానించారు. ఆంధ్ర సంఘం అధ్యక్షులు శ్రీ జయంతి సత్యనారాయణగారు సన్మానితులను పరిచయం చేశారు.

తమకు జరిపిన సన్మానానికి కృతజ్ఞత చెబుతూ శ్రీ పుల్లయ్య కలకత్తా నగరంలో ఇన్ని వేల మంది ఆంధ్రులను ఒక చోట కబ్బుకోవడం తమకు ఆనందంగా ఉందన్నారు. ఆంధ్ర సంఘం భవన నిర్మాణంలో యావదాంధ్రుల సహాయ సానుభూతులు తప్పక లభించగలవన్నారు. యువనటుడు హరనాథ్ మాట్లాడుతూ కలకత్తాలోఉన్న ఈ నాడు తెలుగుగడ్డ నడిబొట్టున ఉన్నట్లే అనుభూతిని పొందుతున్నామన్నారు.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రసంగిస్తూ గత రెండు దశాబ్దాలుగా నటునిగా తన అనుభవాలను వివరించారు. ఆంధ్ర సంఘం అభివృద్ధితో తన జీవితాన్ని సరిపోలుస్తూ ఆత్మబలంతో, స్వశక్తిమీద ఆధారపడి, నిలిచి పనిచేసే ఏ వ్యక్తికైనా, ఏ సంస్థకైనా చక్కని భవిష్యత్తు ఉండగలదనే తన విశ్వాసమన్నారు.

ఒకనాడు సినిమా నటులపై ప్రజలకుండే ఏహ్యా భావం తొలగి, నేడు వారిని కళాకారులుగా ప్రజలు చూడడంవల్లనే సమాజంలో వారికి గౌరవాదరాలు పుష్కలంగా లభిస్తున్నాయన్నారు. నటుడుగా ఎప్పుడూ న నటనపై వచ్చే వసంసలూ, విమర్శలూ సహృదయంతో స్వీకరించి, తప్పులిద్దుకుంటూ, తద్వారా జీవితాన్ని దిద్దుకోవడం చేతనే, ఈ నాడు అసంఖ్యాక తెలుగు గుండెలలో చోటు చేసుకున్నానని, వారి అపార ఆదరాభిమానాలను చూరగొన్నానని అంటూ, ముందుకూడా వారి ఆప్యాయతను సంరక్షించుకోడానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఆంధ్ర సంఘం తమ స్వంత భవనాన్ని నిర్మించుకోడానికి స్థలాన్ని కొన్నారని తెల్పుకున్నందుకు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. చాలా ప్రాంతాల్లో పెక్కు ఆంధ్ర సంఘాలు సాధించలేని పనిని కలకత్తా ఆంధ్ర సంఘం సాధించడం, వారు గర్వ పడవల్సిన విషయమన్నారు. అనతి కాలంలో ఆంధ్ర సంఘం తమ స్వంత భవనాన్ని నిర్మించుకొని, తమ సంఘ కార్యకలాపాలను నిర్విఘ్నంగా నడుపుకోగలరని ఆశిస్తున్నామన్నారు. భవన నిర్మాణంలో సోదరాంధ్రులందరి అండదండలు తప్పక లభించగలవనే తమ విశ్వాసమన్నారు. ఆంధ్ర సంఘం తమకు జరిపిన సన్మానానికి కృతజ్ఞత చెబుతూ దీర్ఘకరతాళ ధ్వనుల మధ్య ప్రసంగాన్ని ముగించారు.

అంతకుముందు సంఘ సభ్యులు శ్రీ మోహన్‌రావు "శ్రీ అక్కినేని ప్రశస్తి" గీతాన్ని కానుకగా సమర్పించారు. ఆంధ్ర సంఘం తరపున శ్రీ గణేశ్వరరావు "మణిమాల"ను సన్మానితులకు ప్రదానం చేశారు.

శ్రీమతి సుబ్బలక్ష్మి శాస్త్రీయ సంగీతాన్ని ఆలాపించారు. కుమారి అరుణ భరతనాట్య ప్రదర్శన గావించి ప్రేక్షకులను తన్మయులను గావించింది. శ్రీ వై. రాఘవరావు వందన సమర్పణ, జాతీయ గీతాగానంతో సభ ముగిసింది.

మీనా మూవీస్‌వారి 'బహారాణి' హిందీ చిత్రం నిజయాలోపూర్తి కావచ్చింది. దర్శకుడు టి. ప్రకాశరావు, రచన: ఇందర్‌రాజ్ ఆనంద్.

తాళ్ళపూడిలో హాలు

తాళ్ళపూడి, సెప్టెంబరు 27 : శ్రీ ప్రసాద్‌పిక్చర్ ప్యాలెస్ సాయంత్రం 2వ, తేదీ ఉదయం నూతన హంగులతో తిరిగి ప్రారంభించ బడినది. రేపు వాస్తవ్యులు, శ్రీ తుమ్మలపల్లి రామలింగేశ్వరస్వామిగారు ప్రారంభోత్సవం జరిపినారు.

అతిథులకు ఈ సినిమా మేనేజింగ్ పార్టనర్, భీమవరం శ్రీ సత్యనారాయణ టాకీస్ ప్రొప్రయిటర్ శ్రీ సూరినీడి రంగారావు స్వాగతం ఇచ్చినారు. కొవ్వూరు పంచాయితీ సమితి ప్రసిడెంటు శ్రీ కైగాల సూర్యచంద్రరావు, ప్రముఖవైద్యులు శ్రీ కె. ఎస్. ఎస్. రాజు, పాలకొల్లు మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ కలిశెట్టి అప్పారావు, స్థానిక ప్రముఖులు పలువురు విచ్చేసినారు. శ్రీ సి హెచ్. వరప్రసాదమూర్తిరాజు మొదలగు ప్రముఖుల సందేశాలను శ్రీ శివరామకృష్ణ చదివినారు. శ్రీ అడబాల సత్యనారాయణ ప్రసంగించారు. శ్రీ కాపిచర్ల సాంభశివరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

సినిమాపాటల పోటీలు

విజయవాడ, సెప్టెంబరు 26 : శ్రీ. శ్రీ వెలిదండ్ల హనుమంతరావు జయంతి వారోత్సవములు అక్టోబర్ 20వ తేదీ నుండి 27వ తేదీ వరకు జరుపుటకు స్థానిక వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయ కార్య నిర్వాహక వర్గం నిశ్చయించింది.

లలిత సంగీతం (సినిమాపాటలు) జాతీయ గీతాలు పోటీలు నిర్వహించేందుకు పూనుకుంది. ఈ పోటీలలో నెగ్గిన విజేతలకు 1వ బహుమతి రజతకప్, 2వ బహుమతి రజత మెడల్ కమిటీ వారిచే బహూకరించబడును. వివరములకు కె. కుటుంబరావు, సహాయ కార్యదర్శి, శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయం, విజయవాడ—3కు, వ్రాసి తెలుసుకోవచ్చును.

క్రొత్త తెలుగుచిత్రాలు

దక్షిణ భారతఫిలిం వాణిజ్యమండలి రిజిస్టరులో నమోదు కాబడిన తాజా తెలుగుచిత్రాలు

విజయావారి 'బభ్రువాహన' ఇందులో ఎన్. టి. రామారావు, రాజసులోచన ప్రధాన పాత్రలు భరిస్తారు. మహేశ్వరి ప్రొడక్షన్సు 'ఇంగరు తిమ్మరాజు' వెంకటరమణ పిక్చర్సు వారి 'మోహినీ భస్మాసుర', సురేశ్ ప్రొడక్షన్సు వారి 'రాముడు-భీముడు' లక్ష్మీప్రొడక్షన్సు 'అడవి మనుష్యులు.'

tik-20 టిక్-20 నల్లులను చంపును

గయగి త్రయజినన్

ఒక టాటా-సైసన్ ఉత్పత్తి

TTV-1-TEL

వెండితెర వెలుగు తార వైజయంతిమాల చెప్పడం:

"క్రొత్త క్రొత్త రుచులు కల్పించింది న్యూట్రిన్"

"మేము తినడానికి, అతిథులకు ఇవ్వడానికి, మా యింట ఎప్పుడు న్యూట్రిన్ మిఠాయిలు ఉంటాయి. ఇతర మిఠాయిలకంటె న్యూట్రిన్ యెంతో శ్రేష్ఠమని నా దృఢ నమ్మకం"



Photo Courtesy — A.V.M. 'LADKI'

వినండి నాణ్యతనెఱిగి...
...న్యూట్రిన్ కొనండి

న్యూట్రిన్ కన్‌ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, చిత్తూరు - ఎ.పి.

NC-86

గుజరాత్ & మహారాష్ట్రకు (బొంబాయి మహానగరం మినహా) సోల్ డిస్ట్రిబ్యూటర్లు: ప్రైమ్ టాప్ ట్రేడింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, మర్చెంట్ చేంబర్స్, గ్రహాం రోడ్, జ్యాన్డ్ ఎస్టేటు, బొంబాయి-1.

సబ్ డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్స్ బొల్లం భూమయ్య & కంపెనీ, మంచిరియల్. * మెస్సర్స్ మదన్‌లాల్ సోహన్‌లాల్, కామారెడ్డి. * మెస్సర్స్ మూసా అబ్దుల్లా సుమర్, నైజామాబాద్. * మెస్సర్స్ నరేంద్రుల్ శంకరయ్య & సన్సు, కొత్తగూడెం. * మెస్సర్స్ శ్రీ విష్ణు కలర్ కంపెనీ, తిరంగల్లు.

ఏజెంట్లు: మెస్సర్స్ ఇ. ఎ. గఫార్ & సన్స్, సిద్ధియాంబర్ బజారు, హైదరాబాద్ (ఎ. పి.)

'బందిపోటు' చిత్రంలో ఇ. వి. సరోజ.

గోపీకృష్ణ ప్రళయనృత్యం

ప్రఖ్యాత నర్తకుడు గోపీకృష్ణ 'మహాతీర్థ కాళీఘాట్' అనే బెంగాలీ పౌరాణిక చిత్రంలో శివునిపాత్ర ధరిస్తున్నారు. గేవాకలర్‌లో రుద్ర ప్రళయనృత్యం చిత్రీకరించబడుతుంది.

* * *

'మూఢనమ్మకాలు' చిత్రం సెన్సారింగ్ అయింది. త్వరలో విడుదల కాబోతున్నది.

నర్తనశాల

మహాభారతంలోని విరాటపర్వ గాథను ఆధారంగా జేసుకొని నిర్మిస్తున్న రాజ్యం పిక్చర్స్‌వారి నర్తనశాల షూటింగ్ పూర్తయింది. ఆ నాడు విజయదశమికి పాండవుల అజ్ఞాతవాసం పూర్తయింది. కనుక విజయదశమి పండుగకు (అక్టోబరులో) ఈ చిత్రమును విడుదల చేయుటకు నిర్మాతలు సంకల్పించారు.

కమలాకర కామేశ్వరరావు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో యన్. టి. రామారావు, సావిత్రి, ఎస్. వి. రంగారావు, రేలంగి, శోభన్‌బాబు, మిక్కిలినేని, ముక్కామల, ప్రభాకరరెడ్డి, ధూళిపాళ, ఎల్. విజయలక్ష్మి, సంధ్య మొదలగు ప్రముఖ నటీనటులతోపాటు నూతన నటులు ఆంధ్ర వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్ అండ్ ఆంధ్ర హెర్క్యులస్ శ్రీ దండమూడి రాజగోపాల్, పేరుగాంచిన వస్తాదు పైల్వాన్ కాంతారావు, (నెల్లూరు) లొల్లా సూర్యనారాయణ, రామరాజు మున్నగువారు నటించారు.

బందరులో 'లవకుశ' రజతోత్సవము

బందరు, సెప్టెంబరు 19 : శ్రీ దుర్గా మహాల్‌లో లలితా శిరజోతివారి 'లవకుశ' చిత్రరజతోత్సవమునకుటి. ఏ. నారాయణరాజు గారు అధ్యక్షత వహించినా. శ్రీయుతులు వి.చంద్రశేఖరరావు, కె.వి. నారాయణ ఉపన్యసించిరి. థియేటరు యజమానుల తరపున శ్రీ యుల్.రామారావు వందన సమర్పణతో సభ ముగిసినది. రాత్రి ప్రేక్షకులకు మిఠాయి పంచిపెట్టబడినది.

* * *

విజయావారి జానపదకథ తమిళంలో జెమిని గణేశ్, సరోజాదేవి-లతో శ్రీ పుల్లయ్య దర్శకత్వాన తీస్తున్నారు.

'గురువును మించిన శిష్యుడు' లో కాంతారావు - కృష్ణకుమారి.

* సిటి సినిమాలు *

సాహినీస్-(మద్రాస్) ఫోన్ : 41310
రాజకుమారి థియేటర్
పాంటిబజార్, టి. నగర్, మద్రాసు-17.
ఆదివారము 29-9-63 మ॥ 12 గం॥లకు
రెండవసారి మరల ప్రదర్శింపబడు చిత్రం
మహాకవి కాళిదాసు
(తెలుగు)
ఎ. నాగేశ్వరరావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, రాజసులోచన, శ్రీరంజని

కృష్ణవేణి థియేటర్ (మద్రాసు)
(టి. నగర్ బస్ టర్మినస్ సమీపమున)
29-9-63 ఆదివారం మ॥ 10 గం॥లకు
శభాష్ రాజా (తెలుగు)
ఇప్పుడు ప్రదర్శింపబడు చిత్రం
'ఇరు సన్ బర్ గళ్'
(తమిళం)

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street Madras 1. Editor S. Sambhu Prasad. Phone Madras 22244 & 21747 Hyderabad 42705

అక్టోబర్ 4 విడుదల

తిరుపతి విదర్భనాలలోకెల్లా తిరుగులేని విదర్భనాలు

గోకుల్ పొడక్షన్స్‌వారి
శ్రీ తిరుపతమ్మ కథ
దర్శకత్వం: బి.యస్.నారాయణ నిర్మాత: దోనేపూడి కృష్ణమూర్తి
మాటలు: బొల్లిముంత శివరామకృష్ణ • పాటలు: నారాయణరెడ్డి·దాశరథి·బొల్లిముంత·చిరంజీవి
ఛాయ: యు.కె. రామచంద్ర • సంగీతం: పెమ్మరి·బి.శంకర్
ఎడిటింగ్: జి.డి.జోషి • కళ: కె.నాగేశ్వరరావు...
STUDIO Kalpana
REVATHI
డిస్ట్రిబ్యూటర్స్: ఆంధ్ర ప్రదేశ్ పిక్చర్స్ • కడప • నెల్లూరు • గుంటూరు • బెజవాడ • వైజాగ్